సంపుటి : 74 సంచిక : 17 పుటలు : 52

# జాగృతి

కలి 5123 - శ్రీ ప్లవ మాఘ బహుళ పంచమి

వెల : ₹15/-

21-27 ఫిబ్రవరి 2022



# అమృత సత్యాల ఆవాహన

ఫిబ్రవరి 2-14 మధ్య జరిగిన శ్రీ రామానుజ సహస్రాబ్ది సమారోహ మహోత్సవాలు చరిత్రలో నిలిచిపోతాయి

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక

ఆహ్వానం

# అధినాయక జయహే భారత భాగ్యవిధాతా!



సుప్రసిద్ధ రచయిత, చరిత్ర పరిశోధకులు

ఎం.వి.ఆర్. శాస్త్రి రచించిన

సుభాస్ చంద్ర బోస్ మహోజ్వల సంగ్రామ చరిత్ర

'జాగృతి' వారపత్రిక ధారావాహిక

# నేతాజీ

గ్రంథావిష్కరణ సభ



ముఖ్య అతిథి - ఆవిష్కర్త

**మాన్యశ్రీ దత్తాత్రేయ హొసబలె**

సర్ కార్యవాహ్ - ఆర్.ఎస్.ఎస్.



**శ్రీ ఎం.వి.ఆర్. శాస్త్రి**

గ్రంథ కర్త

విశిష్ట అతిథులు

**పూజ్య స్వామి శ్రీ సితికంఠానంద జీ**

రామకృష్ణ మఠం, హైదరాబాద్

**జస్టిస్ శ్రీ ఎల్. నరసింహా రెడ్డి**

పాట్నా హైకోర్ట్ విశ్రాంత ప్రధాన న్యాయమూర్తి

**శ్రీ తనికెళ్ళ భరణి**

విఖ్యాత రచయిత, ప్రసిద్ధ నటులు

తేది: 25-02-22

శుక్రవారం సాయంత్రం 4.00 గం:

వేదిక : రవీంద్ర భారతి ఆడిటోరియం

హైదరాబాద్

DHARMA SHAKTI

DURGA PUBLICATIONS

# నవయుగభారతి 'అక్షయపాత్ర' పథకానికి పోషకులుగా ముందుకురండి
# తెలుగుపాఠకులకు ఉత్తమ సాహిత్యాన్ని అందించటంలో భాగస్వాములు కండి

కొన్ని పుస్తకాలు చిన్నవి కావచ్చు. కాని చదివిన వారిలో మంచి ఆలోచనలను ప్రవేశపెట్టి వారి జీవితాలను సన్మార్గపథంలో నడిపించగలవు. అటువంటి పుస్తకములు ఎక్కువ సంఖ్యలో ముద్రితమై, తక్కువధరకు నిరంతరంగా లభిస్తూ ఉండాలి. ఇది జరగాలంటే మార్కెట్ ఆర్థికసూత్రాలకు అతీతంగా ఆ పుస్తకాల ముద్రణకు ప్రత్యేక పోషణ ఉండాలి. ఎంపిక చేయబడిన పుస్తకములకు దాదాపుగా 50% శాతం వ్యయాన్ని తిరిగితీసుకొనని పెట్టుబడిగా సమకూర్చాలని, తద్వారా పుస్తకం వెలను 30 శాతంవరకు తగ్గించాలని నవయుగభారతి ఆలోచిస్తున్నది.

కొన్ని పుస్తకాలు బృహత్తరమైనవి. తగినంత సంఖ్యలో అమ్ముడుపోగలవని నమ్మకం కలిగితే వాటిని అనువదింపజేయటమూ, ముద్రించి మార్కెట్లోకి తీసికొనిరావటమూ సాధ్యమవుతుంది. ఆ నమ్మకం లేకపోతే ఆ పుస్తకాలను తెలుగులో ప్రచురింపజేయటం దుష్కరమవుతుంది. కాబట్టి ఎంత బరువైన పుస్తకమైనా, కొనేందుకు తగినంత సంఖ్యలో సిద్ధంగా ఉన్నవారిని సమకూర్చుకోవాలనీ ఆలోచిస్తున్నది. ఈ రెండు ఆశయాల సమన్వయరూపం ఈ అక్షయపాత్ర పథకం.

**ప్రతి తెలుగు కుటుంబం నుండి కనీసం ఒక్కరైనా ముందుకు రావాలని మా విన్నపం. మీరు చేయవలసింది. 10,116 రూ.లు పోషకసభ్యత్వంగా చెక్కు ద్వారాగానీ, బ్యాంకు (ఆన్‌లైన్) ద్వారాగానీ చెల్లించటం. మీ ఫోటోను, చిరునామా, ఫోను నెంబరు మొదలైన వివరాలను తెలియజేయటం. దీనికి నవయుగభారతినుండి రశీదు పంపబడుతుంది. పది సంవత్సరములలోగా 15 వేల రూపాయల వెలగల్గిన క్రొత్తగా ప్రచురింపబడే పుస్తకాలు అనేక విడతలుగా 3 లేదా 4 నెలల వ్యవధితో రిజిష్టరుపోస్టులో మీకు పంపబడుతాయి.**

అదనంగా ప్రతులు కావాలని మీరు కోరుకుంటే 25% తగ్గింపుతో మీకు అందజేయబడతాయి (రవాణావ్యయం మీరే భరించవలసి ఉంటుంది). ఒకవేళ 15వేల రూపాయల వెలగల కొత్త పుస్తకాల ప్రచురణ పదిసంవత్సరాలకంటే ముందుగానే పూర్తయి, అవి మీకు అందజేయటం జరిగినపుడు మీ పోషక సభ్యత్వాన్ని నవీకరించుకోవలసిందిగా కోరగలము.

ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసంగా వేయిమందిని పోషక సభ్యులుగా చేర్చుకోగలమన్న విశ్వాసంతో ఈ విజ్ఞప్తి వెలువరిస్తున్నాం. మధ్యలో విరమించుకోవటం ఉండదని, మీకు ఏవిధమైన నష్టం కలగనిరీతిలో, మీ సంతృప్తిని చూరగొనేలా ఉత్తమగ్రంథాలను వెంటవెంటనే ప్రచురించి అందీయగలమని హామీ ఇస్తున్నాము.

**ఇప్పటివరకు పోషకసదస్యులుగా చేరనివారు ఇప్పుడైనా త్వరపడండి. ఎందుకంటే ఇది మీ విజ్ఞతకు గీటురాయి. మీరు సభ్యులు అయితేనే మరో పదిమందికి చెప్పగలరు.**

## రండి ! భారతిసేవలో కదలిరండి !!

| డా. వడ్డి విజయసారథి | బాలేంద్ర పొట్లూరి | నేతి క్షీరసాగర్ | ఓంప్రకాశ్ ఝుంవర్ |
|---|---|---|---|
| సమన్వయకర్త-సంపాదకుడు | అధ్యక్షుడు | కార్యదర్శి | కోశాధికారి |
| 9493173187 | 9885978090 | 9440543725 | 9247114011 |

చెక్కులు పంపడానికి, ఉత్తరప్రత్యుత్తరాలకు చిరునామా :
నవయుగభారతి, జాగృతి భవనం,
3-4-288/4/1, లింగంపల్లి, కాచీగూడ, హైదరాబాద్ - 27
nksagar@ymail.com

సేవింగ్స్ బ్యాంకు అకౌంట్ నెం : 0418408438
IFSC Code : IDIB000B052,
Indian Bank, Barakathpura, Hyderabad
చెక్కులు/నగదుబదిలీ 'నవయుగభారతి' పేరున పంపాలి.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

బి. నాగరాజు సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

## జాగృతి చందా - సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140 5325, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, జి. తుకారాం

ఇదంతా '2024 ఎన్నికలలో నరేంద్ర మోదీనీ, బీజేపీనీ ఓడించడానికి' సన్నాహం. ముందే తేలిపోయింది. ఓ మూడురోజుల పాటు గొంతు ఎండిపోయేటట్టు బీజేపీనీ, మోదీనీ దుమ్మెత్తి పోసిన కె. చంద్రశేఖరరావుకు మమతా బెనర్జీ నుంచి ఫోన్ వచ్చింది. అన్ని విషయాలు మాట్లాడదాం, నాకు మాత్రం దోశ తినిపించాలని దీదీ అన్నారని కేసీఆర్ చెప్పారు. ఇప్పుడు బీజేపీ మీద వేడితో ఓ సంగతి ఆయన గమనించలేదు కానీ, హైదరాబాద్ బిరియానీ అడగకుండా, దోశ అడగడమేమిటి? అని దీదీని నిలదీసేవారే కేసీఆర్. ఆకర్షణ, వికర్షణ, ఘర్షణ సమపాళ్లలో మేళవించిన ఈ విపక్ష నాయకత్వానికి ప్రభుత్వమంటే ఎన్నికలు, పదవుల వేట. కుటుంబ పాలన. కేంద్ర రాష్ట్ర సంబంధాల గురించి వీళ్ల నిర్వచనాలు వీళ్లవే. పోలింగ్‌లో ప్రదర్శించే బీభత్సాన్ని, ప్రతిపక్షాల మీద హత్యాకాండను అరికట్టడానికి కేంద్ర బలగాలు దింపితే, అది రాష్ట్రం మీద ఢిల్లీ పెత్తనం. రాష్ట్రంలో ఇష్టారాజ్య నియామకాలు, వ్యవహారాలు కుదరవని, ఇది మీ జాగీరు కాదని చెప్పబోతే ఫెడరల్ వ్యవస్థను బలహీనం చేయడం. ఇక, ఏమిటీ కుటుంబ పాలన అంటూ నిలదీయడం సాక్షాత్తు ప్రజాస్వామ్యానికి పాతర వేయడమే. ప్రతి బీజేపీయేతర ముఖ్యమంత్రి ధోరణి దాదాపు ఇదే. ప్రజాస్వామ్యం, ఫెడరల్ వ్యవస్థ, రాజ్యాంగం వంటి భారత మౌలిక వ్యవస్థలలో మార్పులు, సార్వభౌమాధికారానికి సంబంధించిన కీలక అంశాలు ఈ ముఖ్యమంత్రులకి కేవలం ఎన్నికల అంశాలు. 135 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తు ఒక్క ఎన్నిక గెలుపోటములకు ముడిపెట్టే హ్రస్వదృష్టి కూడా.

ఐదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల నేపథ్యంలో ఆ ముగ్గురు ముఖ్య మంత్రుల తాజా ముచ్చట పాత ముచ్చటనే తాజాగా ఆవిష్కరించింది. ఆ ఐదింటిలో ఉత్తరప్రదేశ్ ఉండడం, అక్కడ స్థానాల సంఖ్య తగ్గినా మళ్లీ బీజేపీయే అధికారంలోకి వస్తుందన్న వార్తే వీళ్లని ఆనందడోలికల్లో ముంచెత్తు తోంది. అంటే ఇంకో రెండేళ్లలో జరిగే లోక్‌సభ ఎన్నికల నాటికి ఆ రాష్ట్రంలో బీజేపీ ఇంకా నీరసిస్తుందని, ఈలోగా తాము కాస్త కాలూ చేయా

**శాలివాహన 1943 శ్రీ ప్లవ మాఘ బహుళ పంచమి**

### లోపలి పేజీలలో...




ముఖపత్ర కథనం
**అమృత సత్యాల ఆవాహన**
6లో



జాతీయం
**హిందూ వ్యతిరేకతకు స్టాలిన్ కొత్త పేరు..**
14లో



నేతాజీ - ధారావాహిక
**స్వాతంత్ర్యం కోసం సైనిక విప్లవం**
- ఎం.వి.ఆర్. శాస్త్రి
20లో

# జాగృతి

## సంపాదకీయం

## కుటుంబ కూహకం

కూడదీసుకుంటే మోదీని దింపవచ్చునని ఆ అల్పసంతోషుల దింపుడు కళ్లం ఆశ.

ఇంతేకాదు, మూడో ఫ్రంట్ అంశాన్ని తెర మీదకు తీసుకొస్తున్న ప్రతిసారి ప్రజల బుద్ధికి పదును పెడుతూ కొత్త ప్రశ్నలను కూడా దేశం ముందుంచుతున్నారు. దేశ సమాఖ్య స్వరూపాన్ని ఎట్టి పరిస్థితులలోను రక్షించుకుంటారట. సమాఖ్య గురించి మమత మాట్లాడడం ఎంత వికృతమో ఆమె రాష్ట్రానికి సంబంధించిన సీపీఎం, బీజేపీ, కాంగ్రెస్ వారిని అడిగినా తెలుస్తుంది. సమాఖ్య రక్షణోద్యమంలో తెలంగాణ, తమిళనాడు ముఖ్యమంత్రులతో కలసి ముందుకు వెళతారటామె. ఇంతకీ దీదీతో కలసి సాగే ముందు కేసీఆర్ ఒక విషయం స్పష్టం చేయడం తక్షణావసరం. మొన్న ప్రగతి భవన్ విలేకరుల సమావేశంలో అవసరమైతే కొత్త పార్టీ పెడతామని చెప్పారు. ఇప్పుడు ఆయన మమత, స్టాలిన్‌లతో కలసి మూడో ఫ్రంట్‌తో నడుస్తారా? లేక నాడు బెదిరించినట్టు కొత్త పార్టీ పెట్టాక, ‘ఢిల్లీ కోటలు బద్దలు కొట్టి, భారతీయ జనతా పార్టీని దేశం నుంచి తరిమి కొడతారా?’ తెలిస్తే మంచిది. ఇందులో ఆయన ఏం చేస్తారు? ఇదొక ప్రశ్న.

మహారాష్ట్రలో మహా వికాస్ అగాడి ముఖ్యమంత్రిని కూడా మా వెంట తీసుకుపోతామని కేసీఆర్ అంటున్నారు. అయితే ఇప్పుడు మమతా బెనర్జీ బీజేపీ వ్యతిరేక కూటమి, కేసీఆర్ బీజేపీ–మోదీ వ్యతిరేక కూటమి, బీజేపీ–హిందీ–హిందూ వ్యతిరేక స్టాలిన్ దుకాణం ఒక విషయంలో ఏకాభిప్రాయంతో ఉన్నాయి. అది వీళ్లెవరూ కాంగ్రెస్‌ను దరిచేరనివ్వరట. అలాంటిది, మహారాష్ట్రలో కాంగ్రెస్ ఊతకర్రతో నిలబడి ఉన్న ముఖ్యమంత్రి ఉద్ధవ్ ఠాక్రే, దానిని త్యాగం చేసి దభీమని కిందపడిపోవడానికి సిద్ధంగా ఉన్నారా? ఇదొక ప్రశ్న.

ఇంకొక ప్రశ్న. మోదీనీ, బీజేపీనీ గద్దె దించే పనిలో మాతో కలసి రావలసిన బాధ్యత సెక్యులరిస్టులమని చెప్పుకునే వాళ్లకి ఉంది. అది వాళ్ల కర్తవ్యం. అందుకే సీపీఎం, కాంగ్రెస్‌లను రమ్మని నేను కోరాను అని చెప్పారు మమత. ఇంతవరకు బాగానే ఉంది. తన మాట వినకపోతే వాళ్ల దారిన వాళ్లు పోవచ్చు. మా దారిన మేం పోతాం, అని తెగేసి చెప్పారు కూడా. ఆమె మాట తీరు తెలిసిన వారు దీనికి ఆశ్చర్యపోరు గాని, కాస్త విజ్ఞత ఉన్నవాళ్లు మాత్రం ఇది ఒక ప్రత్యామ్నాయ వేదికకు నాయకత్వం వహించేవారికి ఉండవలసిన లక్షణమేనా అని ప్రశ్నించుకోకుండా ఉండలేరు. ఇదో ప్రశ్న. ఈ ముగ్గురు కుటుంబ పాలన ఆరోపణలను ఎదుర్కొంటున్నవారే. గాంధీ–నెహ్రూ కుటుంబ పాలన తరువాత మళ్లీ రాష్ట్రాల నుంచి కేంద్రానికి కుటుంబ పాలన జాడ్యాన్ని పాకిస్తారా? ఇదంతా కుటుంబ పాలన కూహకమేనా? కావచ్చు. అప్పుడు అళగిరి, కనిమొళిని స్టాలిన్, కేటీఆర్, కవితలను కేసీఆర్, అభిషేక్‌ను మమత అసంతృప్తి నుంచి సులభంగా బయట పడేయవచ్చు. ఈ ప్రయత్నం ఆ ప్రయోజనం నెరవేర్చవచ్చు కూడా.

రాష్ట్ర సమస్య తలెత్తినప్పుడు, బీజేపీ బలపడుతుంటే, లేదంటే ప్రధాని పదవి మీద మోజుతో కొందరు ముఖ్యమంత్రులు మోదీకి వ్యతిరేకంగా మోళీ కట్టడం పరిపాటయింది. లావణ్య అనే బాలిక మృతి గొడవ నుంచి తమిళుల దృష్టి మరల్చాలన్నది స్టాలిన్ బాధ. తెలంగాణలో బీజేపీ విస్తరణ కేసీఆర్ బాధ. ప్రధాని పదవి దీదీ దుగ్ధ. ఈ ముగ్గురు ప్రస్తుతానికి ఒకటయ్యారు. కానీ బీజేపీకి ఎన్నికలే ముఖ్యం కాదు. అందులో గెలుపోటములు ప్రధానం కాదు. బీజేపీ వరకు భారతదేశమంటే మాతృభూమి. ఈ నేల రక్షణ వారి ప్రథమ కర్తవ్యం. అది టీఎంసీ, టీఆర్ఎస్, డీఎంకేలకు, వాటి నేతలకు అర్థం కావడం సులభం కాదు. అందుకే మమత దోశ కోరిక మాటేమో గాని, ఇదంతా మళ్లీ ఆశ దోశ అప్పడం వ్యవహారమే అవుతుందనిపిస్తుంది. ★

21 ఫిబ్రవరి 2022, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**సంఘర్షణలకు సమాధానం - హిందూ చింతన**

26లో

ప్రత్యేక వ్యాసం–1

**అమ్మభాష పరిరక్షణ శాశ్వత సత్యం**

36లో

కథ

**నాన్నకో ఉత్తరం**

– అత్తలూరి విజయలక్ష్మి



32లో

ధారావాహిక నవల

**పూలగండువనం**

– డా॥ చింతకింది శ్రీనివాసరావు




40లో


| | | | | | |
|---|---|---|---|---|---|
| ఎందుకింత అసహనం? (తెలంగాణ) | – 16 | | ఓడలు బళ్లు.. బళ్లు ఓడలు! (క్రీడ) | – 43 | |
| ఆధ్యాత్మికం | – 18 | | జేఎన్‌యూ తొలి మహిళా వీసీ (మహిళ) | – 44 | |
| ‘హిజాబ్’ రగడకు ఆజ్యం పోస్తున్న ‘రాజకీయాలు’(జాతీయం–1) | – 23 | | బాలజాగృతి | – 46 | |
| వార్తా విశేషాలు | – 29 | | వారఫలాలు | – 48 | |
| పుస్తక సమీక్ష | – 30 | | పదరసం | – 49 | |
| ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రమే దిక్కైంది! (ఆంధ్రప్రదేశ్) | – 38 | | క్రైస్తవ మతమౌఢ్యం ఈ ‘భామాకలాపం’ (సినిమా) | – 50 | |



‘కేవలం జ్ఞానార్జనతోనే సరిపోదు. ధర్మానుష్టానంతోనే జ్ఞానం సార్థకమవుతుంది. సామాజిక బాధ్యతలు గుర్తెరిగి న్యాయదృష్టితో కర్మాచరణ చేయడంతోనే జీవితం సార్థకమవుతుంది. సర్వమానవ సమానత్వంతోనే మానవత్వం పరిఢవిల్లుతుంది. తాను అందరివాడినని భగవానుడే చెప్పినప్పుడు మనుషుల మధ్య భేదాలు, తేడాలు ఎందుకు?’ అని నిగ్గదీసి మానవీయ విలువలపై అనంతర తరాలకు దిశానిర్దేశం చేసిన భగవద్రామానుజాచార్యుల భారీ విగ్రహం (సమతామూర్తి) భాగ్యనగరం శివారు ముచ్చింతల్ శ్రీరామనగరం దివ్యసాకేతంలో కొలువుదీరింది. దీక్షా వస్త్రాలు, తిరునామం ధరించిన ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విగ్రహాన్ని ఆవిష్కరించి ‘శ్రీమతే రామానుజాయ నమః’ అంటూ సందేశం ఇచ్చారు. ద్వాదశ దిన మహాక్రతువు (ఫిబ్రవరి 2-14) కన్నుల పండువుగా సాగి, మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# అమృత సత్యాల ఆవాహ

హైదరాబాద్ శివారు ముచ్చింతల్ శ్రీరామ నగర్‌లోని దివ్యసాకేతం ‘సమతా స్ఫూర్తి’ కేంద్రంలో విశిష్టాద్వైత సిద్ధాంత ప్రవక్త భగవద్రామానుజుల సహస్రాబ్ది సమారోహం ఒక సామాజిక సందేశంతో, భారతీయత చెప్పే సమత్వ సిద్ధాంతాన్ని స్మరణకు తెచ్చి వైభవంగా ముగిసింది. ఈ నెల (ఫిబ్రవరి) 2వ తేదీ నుంచి పన్నెండు రోజులు సాగిన ‘సమతా మూర్తి’ మహా విగ్రహావిష్కరణ వేడుక, యజ్ఞయాగాలు, ఆరాధన, సాంస్కృతిక కార్యక్రమాలతో అడుగడుగునా ఆధ్యాత్మిక శోభ వెల్లి విరిసింది. తెలంగాణ, దక్షిణ భారతాలకే కాక భారతదేశమంతా మేల్కొనేటట్టు చేసింది. వేద మంత్రోచ్చారణతో శ్రీరామ నగరం మార్మోగింది. ఆ ప్రాంతం ఆధ్యాత్మిక సాగరంగా మారింది. రోజురోజుకు భక్తులు పోటెత్తారు.



డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి
సీనియర్ జర్నలిస్ట్

దేశ ప్రథమ పౌరుడు రాంనాథ్ కోవింద్, ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు, ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్రమంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జి.కిషన్ రెడ్డి, అశ్వినీ కుమార్, ప్రహ్లాద్ జోషి, గవర్నర్లు బండారు దత్తాత్రేయ (హరియాణా) తమిళిసై సౌందర రాజన్, (తెలంగాణ), బిశ్వభూషణ్ హరిచందన్ (ఆంధ్రప్రదేశ్), ముఖ్యమంత్రులు కె.చంద్రశేఖరరావు (తెలంగాణ) వై.ఎస్. జగన్మోహన రెడ్డి (ఆంధ్రప్రదేశ్), శివరాజ్ సింగ్ చౌహాన్ (మధ్యప్రదేశ్), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సర్ సంఘచాలక్ మోహన్ భాగవత్, అయోధ్య ట్రస్ట్ కోశాధికారి గోవింద్‌సింగ్ మహరాజ్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు బండి సంజయ్, రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, వివిధ రంగాల ప్రముఖులు, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన పీఠాధిపతులు, మఠాధిపతులు ఈ ఉత్సవంలో పాలు పంచుకున్నారు. రామానుజుల మహావిగ్రహావిష్కరణ ఉత్సవం విజయవంతం కావాలని పేర్కొంటూ తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ సందేశం పంపారు. రామానుజుల సమానత్వ వాణిని దేశవ్యాప్తంగా వినిపించాలని ఆకాంక్షించారు.

రామానుజుల సహస్రాబ్ది వేడుకల సమయంలోనే అయోధ్య – కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్, బద్రీనాథ్ మందిరాల పునర్నిర్మాణం చోటుచేసుకోవడం ముదావహం. ఈ మహత్తర క్రతువు సనాతన ధర్మాన్ని పరిరక్షిస్తూ మరింత ముందుకు తీసుకు వెళుతుంది. సమతామూర్తి నిర్మాణ సమయంలోనే అయోధ్యలో భవ్య రామమందిర పునర్నిర్మాణం, 650 ఏళ్ల తరువాత కాశీ విశ్వనాథ్, కేదార్ థామ్, బదరీథామ్ పునర్నిర్మాణం లాంటివి విధి, విధాత ఇచ్చిన ఆశీర్వాదం.

### సహస్రాబ్ది సమారోహ విశేషాలు

సమతా స్ఫూర్తి కేంద్రానికి ‘9’ అంకెతో ముడిపడి ఉంది. భగవద్రామానుజుల ‘సమతామూర్తి’ విగ్రహం ఎత్తు కాగా, దివ్యదేశాల నిర్మాణం, భద్రవేదిక కింద అమర్చిన ఏనుగులు అంకె లాంటివి



# ాన

‘9’తోనే ముడిపడ్డాయి. మహాయజ్ఞానికి అగ్ని మథనానికి కూడా 9 నిమిషాలు పట్టిందని జీయర్ స్వామి ప్రకటించారు.

- మొదటి రోజు (ఫిబ్రవరి 2) శోభాయాత్రలో భాగంగా వేల సంఖ్యలో మహిళలు ఏకరూప దుస్తులు ధరించి బోనాలు ఎత్తుకుని పాల్గొన్నారు.
- తెలంగాణలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు తమ కళలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. గోదావరి ఖని నుంచి రామాయణం కళాకారులు, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి చిందు యక్షగానం కళాకారులు, జనగామ నుంచి ఒగ్గు కళాకారులు మత కళలను ప్రదర్శించారు. రాష్ట్ర భాషాసంఘం ఆధ్వర్యంలో మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు.
- రామానుజుల 120 కిలోల బంగారు విగ్రహం కొలువైన స్ఫూర్తి కేంద్రంలోని అంతస్తును ‘ప్రసన్న శరణాగతి మండపం’గా నామకరణం చేశారు.
- బంగారు విగ్రహానికి ఏడాదిలో పరిమితంగానే పంచామృతాభిషేకం నిర్వహిస్తారు. ఇతర సమయాలలో అభిషేకానికి కేవలం శుద్ధ జలాన్నే

# శ్రీమతే రామానుజాయ నమః

భారతీయ సంస్కృతి వైభవాన్నీ, ఆధ్యాత్మిక చింతన ఔన్నత్యాన్నీ, ఘన చరిత్రనీ, అదే సమయంలో ముచ్చింతల్‌లో వెలసిన తెలుగు నేల వైశిష్ట్యాన్నీ స్పృశిస్తూ ఫిబ్రవరి 5న ప్రధాని నరేంద్ర మోదీ శ్రీరామనగరంలో ఇచ్చిన ఉపన్యాసం మరపురానిది. తెలుగువారి కళావైభవం, భాష, చలనచిత్రాల ఘనత వరకు ఆయన ప్రస్తావించారు. శ్రీమతే రామానుజాయ నమః అంటూ ఉపన్యాసం ప్రారంభించిన మోదీ, సమతామూర్తి సందేశమే భారత రాజ్యాంగానికి స్ఫూర్తి అంటూ ఆ మహనీయుడి సమున్నత వ్యక్తిత్వాన్ని, అనన్య సామాన్య విశిష్టాద్వైత తాత్త్వికతను సభ ముందు తన మాటలలో ఆవిష్కరించారు. సమతామూర్తి క్షేత్రంలో అడుగు పెట్టిన క్షణం మొదలు తిరిగి వెళ్లే వరకు మోదీ అడుగడుగునా ఆధ్యాత్మిక స్ఫూర్తితో కనిపించారు. తిరునామంతో, బంగారు వర్ణం దుస్తులతో, ప్రశాంత వదనంతో ఆయన నాలుగు గంటలు శ్రీరామనగరంలో గడిపారు. విశిష్టాద్వైతమే మనకు ప్రేరణ అని గుర్తు చేశారు. సరస్వతీదేవిని అర్చించే పవిత్రమైన వసంత పంచమి సందర్భంగా రామానుజుల గురించి స్మరించుకోవడం అదృష్టమని అన్నారు. సరస్వతీ మాత అంటే జ్ఞానం. గురువు వల్లే జ్ఞానం వికసిస్తుందని, రామానుజుల విగ్రహం దేశ మానవ శక్తికి సరైన రూపం ఇస్తుందని చెప్పారు. లక్ష్యాలు, సంకల్పాలు నెరవేరేందుకు విష్వక్సేన యాగంలో పాల్గొన్నానని, ఆ యాగఫలం 130 కోట్ల భారతీయులకు అర్పిస్తున్నానని ప్రధాని చెప్పారు. దక్షిణాదిన జన్మించినప్పటికీ, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, వంటి ప్రాంతాలకు, భారతదేశంలోని ఎన్నో ప్రదేశాలకు రామానుజుల సందేశం వెళ్లిందని చెప్పారు. తెలుగు సంకీర్తనాచార్యుడు అన్నమయ్య, కన్నడ కవి కనకదాసు, ఉత్తర భారతాన కబీర్ రామానుజుల బోధలతో ఉత్తేజం పొందారని ప్రధాని చెప్పారు. జాతిని జాగృతం చేసిన జగద్గురువు భగద్రామానుజాచార్యుల బోధనలు నిత్యనూతనం,



యుగయుగాలకు మార్గదర్శకాలు. దేశ ఐక్యత, సమగ్రతలకు ఆయనే ప్రేరణ. భక్తి మార్గానికి పితామహుడైన ఆయన ప్రబోధించిన మార్గంలోనే గాంధీజీ నేతృత్వంలో సాగిన స్వరాజ్యపోరులో దేశం సంప్రదాయక విజయం సాధించింది. అంధ విశ్వాసాలు ముసురుకున్న దాదాపు వెయ్యేళ్లనాడే దళిత గిరిజన బహుజనులను చేరదీయడం ద్వారా సమసమాజ స్థాపనకు పాటుపడ్డారు. భక్తికి కులం, జాతితో పనిలేదని చాటి, సద్గుణాలు, ప్రతిభా సంపత్తులతోనే విశ్వకల్యాణం సాధ్యమని ప్రబోధించారు. శ్రీరామచంద్రుడే జటాయువుకు అంతిమ సంస్కారాలు నిర్వహించినప్పుడు మనకు కులమతాలతో పనేముందంటూ రామానుజులు దివ్య సందేశం ఇచ్చారు. భారత్ ఐక్యతా సూత్రాన్ని ఆయన బోధనల నుంచి నేర్చుకున్నాం. సమాజంలో అసమానతలను రూపుమాపేందుకు కృషి చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కూడా రామానుజుల మార్గంలో నడిచారు. ఈ మహావిగ్రహం ఆయన జ్ఞానం, ధ్యానం, వివేకం, వైరాగ్యం, ఆదర్శాలకు ప్రతీక అని తన ప్రసంగంలో ప్రధాని పేర్కొన్నారు.

సర్దార్ పటేల్ ధైర్యసాహసాలతో భాగ్యనగర్‌కు విముక్తి కలిగిందని మోదీ గుర్తు చేశారు. తెలుగు సంస్కృతి ఎంత గొప్పదో కూడా ఆయన గుర్తు చేశారు. శాతవాహనులు, కాకతీయులు, విజయనగర రాజులు తెలుగు సంస్కృతిని గుబాళింప చేశారని చెప్పారు. 13 శతాబ్దానికి చెందిన రామప్ప దేవాలయానికి ప్రపంచ వారసత్వ హోదా రావడం అభినందనీయమని అన్నారు. పోచంపల్లికి ప్రపంచ స్థాయిలో ఉత్తమ పర్యాటక స్థలంగా చోటు దక్కిందని చెప్పారు. ★

# మహనీయులను నడిపించిన మంత్రం



వివక్ష నుంచి విముక్తం చేసిన మహనీయుడు రామానుజాచార్యులవారని, భగవంతుని ఎదుట అంతా సమానమేనని చెప్పిన దార్శనికుడు రామానుజులని, విశ్వకుటుంబ భావనకు వేయేళ్ల క్రితమే అంకురార్పణ చేసిన మహనీయుడని ఫిబ్రవరి 5 నాటి సమతామూర్తి ఆవిష్కరణోత్సవంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నజీయర్ స్వామి అన్నారు. ఫిబ్రవరి 9న సాధుసంతుల సమ్మేళనం ముగింపు కార్యక్రమంలో చిన్నజీయర్ స్వామీజీ, రామానుజార్య సహస్రాబ్ది ఉత్సవాలను సందర్భం చేసుకుని భాగ్యనగర్‌లో శ్రీరామానుజాచార్య విగ్రహాన్ని నెలకొల్పడంలో గల ఉద్దేశాన్ని తెలియజేసారు. ఇప్పటికి 1000 సంవత్సరాల క్రితం దేశమంతా సమరసత సందేశాన్ని రామానుజులు వినిపించారని తెలిపారు. 'ఇప్పుడు ఈ సందేశం వ్యాపింపచేయడం సులువు కావచ్చు. కాని 1000 సంవత్సరాల క్రితం ఈ సందేశాన్ని వినిపిస్తే చెవులలో సీసం కరిగించి పోసేవారు. నాలుక కత్తిరించేవారు. వారిని దగ్గరకు కూడా రానిచ్చేవారు కాదు. ఆ సమయంలో రామానుజాచార్యులు ఆనాటి రాజులు, పండితులు, సాధు మహాత్ములను ఒప్పించి, వారి ద్వారా సందేశాన్ని వ్యాపింపజేశారు. 1927లో డా॥బి.ఆర్.అంబేడ్కర్ తన పత్రిక 'భారత్'లో... సమత గురించి ఎవరైనా చెప్పారంటే, అర్థం చేయించారంటే, ఆచరణలోకి తీసుకొచ్చారంటే వారు రామానుజులే అని రాశారు. ఈరోజు కులమతాల పేరుతో ఒకరినొకరు అణగదొక్కడానికి, ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారు. ఎంతో శ్రమకోర్చి ఈ రామానుజుల విగ్రహం ఏర్పాటు ద్వారా ప్రపంచానికి సమరసతా సందేశం అందించాలనేది ముఖ్య ఉద్దేశం' అని చిన్న జీయర్ స్వామి తెలియజేశారు. సమతామూర్తి ఆశయాలను అమలు చేద్దామని సామాజిక నేతల జాతీయ సమావేశంలో పూజ్య చిన్న జీయర్ అన్నారు. ప్రతి వ్యక్తిలోనూ కొన్ని సామర్థ్యాలు ఉంటాయి. లోపాలను చూసి పరిహసించడం కాదు, అతనిలోని గుణాలను సమాజ హితం కోసం ఉపయోగపడేటట్లు చేయాలి. ప్రతి వ్యక్తిలోని గుణ, గణాల వికాసం కోసం సంపూర్ణ సమాన అవకాశాలను అందరికీ కల్పించాలని ఆయన తన సందేశంలో పేర్కొన్నారు. 5వ తేదీ సభలో ప్రధాని మోదీ గురించి చెప్పిన మాటలు ఇలా ఉన్నాయి.

**నరేంద్ర మోదీ వ్రతబద్ధుడు. శ్రీరాముడిలా మోదీ సద్గుణ సంపన్నుడు. ఎల్లవేళలా రాజధర్మాన్ని ఆచరిస్తారు. ధర్మాన్ని పాటిస్తారు. ధరిత్రి ఆశించిన పరిపూర్ణ పాలకుడు. దసరా సమయంలో అమెరికా వెళ్లినా, నియమాలను పాటించారు. పదిరోజులు కేవలం జలప్రసాదంతో గడిపారు. భారతదేశ ఘనతను చాటడానికి ఏం చేయాలో అది చేస్తున్నారు. మోదీ ప్రధాని అయ్యాకే హిందువులమని హిందువులు గర్వంగా చెప్పుకోగలుగుతున్నారు. భరతమాత తలెత్తుకుని నవ్వులు చిందిస్తున్నది. కశ్మీర్ భారత చిత్రపటంపై కనిపిస్తున్నది. దేశాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కంకణబద్ధులై పనిచేస్తున్నారు.**

వినియోగిస్తారు.

స్వర్ణమూర్తిని ప్రతిష్ఠించిన వేదికను 'భద్రపాదం' అంటారు. విగ్రహంపై కళాత్మకంగా కాంతిపడేలా అయిదు రంగుల దీపాలను అమర్చారు.

ఈ క్షేత్రంలోని రామానుజ విగ్రహం ముందు గల శఠారిని ఆయన శిష్యులు ముదలియాండాన్ (దాశరథి) అనంతాళ్వార్ ప్రతిమలతో రూపొందించారు. సాధారణంగా ఆయన సన్నిధిలో శఠారిని 'ముదలియాండాన్' అని వ్యవహరిస్తారు. తిరుమలలోని భాష్యకరా సన్నిధిలో 'అనంతాళ్వాన్' అంటారు.

రామానుజ సమారోహం వేడుకల సందర్భంగా తపాలా శాఖ ముద్రించిన ప్రత్యేక కవర్‌ను త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చినజీయర్ విడుదల చేశారు.

సమతామూర్తి మహా విగ్రహం చుట్టూ 108 దివ్య క్షేత్రాల నమూనా ఆలయాలు దర్శనమిస్తాయి. వాటిని అనుసంధానిస్తూ మధ్యలో 468 స్తంభాలతో భారీ దివ్యదేశ మండపం నిర్మితమైంది. రామానుజుల జీవిత విశేషాలు తెలిపే మ్యూజియం కూడా ఏర్పాటైంది. విగ్రహం వద్ద భారీ గంట ఏర్పాటైంది.

ఈ ప్రాంగణంలో అష్టదళ పద్మాకృతిలో 45 అడుగుల ఎత్తు ఫౌంటెయిన్ మరో ప్రత్యేకత. పద్మపత్రాల మధ్య నుంచి నీరు రామానుజ విగ్రహాన్ని అభిషేకిస్తున్న అనుభూతి కలిగిస్తుంది. అదే సమయంలో రామానుజుల కీర్తనలు శ్రావ్యంగా వినిపిస్తాయి.



రామానుజ ప్రబోధిత సమానత్వ ఘట్టాలను సూర్యాస్తమయం తరువాత మ్యూజిక్‌తో త్రీడీ షోగా ప్రదర్శిస్తారు.

...దివ్యక్షేత్రంలో అనేక రకాల పుష్ప జాతులతో ఉద్యానవనాలు ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు 'స్వయం మార్గదర్శిక పరికరం' (సెల్ఫ్ గైడెడ్ టూల్) సాయంతో తమకు నచ్చిన భాషలో క్షేత్ర విశేషాలు, విశిష్టతలు తెలుసుకోవచ్చు.

**నాలుగు భాగాల యాగశాల**

మహనీయుడి సహస్రాబ్ది సంబరం మరో వెయ్యేళ్ల పాటు మానవులకు దిశానిర్దేశం చేసేలా కనులపండువగా సాగిందని ప్రముఖులంతా హర్షాతిరేఖాలతో వ్యాఖ్యానించారు. ఆధ్యాత్మిక పరులకు చూడ కన్నులు చాలవన్నంత మహాద్భుత ఘట్టం. దేశవిదేశాల నుంచి వచ్చిన సుమారు ఐదు వేల మంది రుత్విక్కులు పాల్గొని సహస్ర కుండాత్మక శ్రీలక్ష్మీనారాయణ మహాయజ్ఞం నిర్వహించారు. యాగశాలను నాలుగు భాగాలుగా విభజించారు. రామానుజులకు ప్రత్యేక అనుబంధం గల శ్రీరంగం దివ్య క్షేత్రానికి సూచికగా భోగమండపం, పుష్పమండపం (తిరుమల), త్యాగమండపం (కాంచీపురం), జ్ఞానమండపం (మేల్కోటె) అని పేర్లు పెట్టారు. యాగశాల ప్రాంతాన్ని ప్రత్యేక ఆలయంగా పరిగణించి పూజాదికాలు నిర్వహించారు.

రామానుజుల 216 అడుగుల మహా విగ్రహాన్ని ప్రధాని నరేంద్రమోదీ (5న) జాతికి అంకితం చేయగా, రామానుజుల 120 కిలోల సువర్ణ విగ్రహాన్ని రాష్ట్రపతి రాంనాథ్ కోవింద్ (13న) ఆవిష్కరించారు.

ఈ వేడుకలకు హాజరైన ప్రముఖులు రామానుజాచార్యుల విశిష్టతను, ఆయన చేపట్టిన ఆధ్యాత్మిక, సామాజిక సంస్కరణలు తదితర అంశాలపై సందేశాలు ఇచ్చారు.

# తిరునామం.. భక్తి పారవశ్యం

**రామానుజ స్ఫూర్తి యువతకు దీప్తి: ఉపరాష్ట్రపతి**

రామానుజాచార్యులు ఆధ్యాత్మికవేత్తే కాదు... సామాజిక సంస్కరణాభిలాషి. మానవాళి హితం కోసం అందించిన స్ఫూర్తిని అందరికి చేర్చడమే ఆయనకు సమర్పించే ఘనమైన నివాళి. తిరుమంత్రం ఉపదేశం పొందేందుకు ఆయన చూపిన చొరవ, స్ఫూర్తిని యువతరం ఆదర్శంగా తీసుకోవాలి. కులమతాల కన్నా గుణం మిన్న అని రామానుజాచార్యులు వెయ్యేళ్లకు ముందే చెప్పారు.



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన అనేక సంక్షేమ పథకాల వెనుక రామానుజుల ప్రేరణ ఉంది. ప్రభుత్వం ఆయన బాటలోనే వాటిని ప్రవేశపెట్టింది. రామానుజుల వారసులుగా ఆచార్యులు, పీఠాధిపతులు జ్ఞాన పరంపరను జనం దగ్గరకు తీసుకువెళ్లాలి. ఆయన బోధనలను విశ్వవ్యాపితం చేయడానికి నెలకొల్పిన ఈ 'సమతాస్ఫూర్తి' కేంద్రం ప్రపంచంలోనే ఎనిమిదవ అద్భుతం. ఈ కేంద్రం సందర్శనం భారతీయ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకు వెళ్లేందుకు ప్రేరణ ఇస్తుంది.

**రామానుజ జీవితమే సందేశం: అమిత్ షా**

సనాతన ధర్మం సంకటంలో పడినప్పుడు శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు లాంటి మహనీయులు ఎవరో ఒకరు ఉదయిస్తారు. సనాతన ధర్మాన్ని కాపాడడంతో పాటు అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడి, జాతుల మధ్య విద్వేషాలను తొలగించిన మహామనీషి రామానుజాచార్యులు. ఆయన జీవితమే ఒక సందేశం. వెయ్యేళ్ల క్రితమే సమతా ధర్మాన్ని ప్రబోధించి ఆచరించి చూపారు. ఆలయ ప్రవేశానికి అందరూ అర్హులేనని చెప్పడమే కాకుండా ఆచరించి చూపిన మహనీయుడు. ఆయన ప్రచారం చేసిన విశిష్టాద్వైత మార్గంతోనే దేశం నలుదిక్కులను ఏకతాటిపైకి తెచ్చారు. వేదసారాంశాన్ని ప్రపంచానికి చాటి చెప్పారు. కంచిలో ఒక బ్రాహ్మణేతరుడిని శిష్యుడిగా స్వీకరించి సమానత్వాన్ని బోధించి ఆదర్శమూర్తిగా నిలవడాన్ని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఒక సందర్భంలో ప్రస్తావించారు. భాగ్యనగర్‌లో నెలకొల్పిన 'సమతామూర్తి' విగ్రహం తరతరాలకు స్ఫూర్తిని పంచుతుంది. ధర్మం కోసం జీవితాలను త్యాగం చేసిన మహనీయుల విగ్రహాల దర్శనంతోనే ఉత్సాహం కలుగుతుంది. స్వదేశంతోపాటు ప్రపంచదేశాలకు సనాతన ధర్మ సందేశాన్ని అందించే కేంద్రంగా ఈ స్ఫూర్తి కేంద్రం విరాజిల్లుతుంది.



**అసమానతల నిర్మూలనలో యతీంద్రులు: రాజ్‌నాథ్**



ప్రతి విపత్కర సందర్భంలో మహనీయులు అవతరించి సామాజిక అసమానతలను తొలగించేందుకు బాటలు వేస్తున్నారు. శంకరాచార్యులు, రామానుజాచార్యులు, మధ్వాచార్యులు వంటి మహనీయులు ఆ కోవకు చెందిన వారే. సనాతన ధర్మ పరిరక్షణకు శంకరాచార్యులు తరువాత రామానుజాచార్యులు విశేష కృషి చేశారు. సామాజిక సంస్కరణల వాది రామానుజులు అసమానతల గోడలను కూల్చి, అణగారిన వర్గాలకు అండగా నిలిచారు. సమస్త మానవ సేవే మాధవసేవ అని చాటి చెప్పారు.

**ఆధ్యాత్మికతతో మానసికానందం: బండారు**



ఆధ్యాత్మికతతో మనిషి ఆత్మస్థైర్యం పెరుగుతుంది. మానసిక ఆనందానికి ఆధ్యాత్మికత పరమౌషధం. ప్రపంచాన్ని గడగడలాడించిన కొవిడ్ సమయంలో ఈ విషయం రుజువైంది. స్ఫూర్తికేంద్రం, సమతా మూర్తి విగ్రహ ఏర్పాటు ఆలోచనే అద్భుతం.

**వివక్ష అనుచితం: బిశ్వభూషణ్**



భగవంతుని ముందు అందరూ సమానమేనని రామానుజాచార్యులు చాటారు. పాలకులలో పక్షపాత ధోరణి, అహంకారం ఉండకూడదు. వారు అందరిని సమానంగా చూడాలి. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే ఎన్నటికీ సమానత్వాన్ని చూడలేం. త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ అంకితభావం, కృషి, పట్టుదలతో సమతాస్ఫూర్తి కేంద్రం కల సాకారమైంది.

**సహస్రాబ్ది వేడుక గర్వకారణం: కేసీఆర్**



'రామానుజ సహస్రాబ్ది ఉత్సవాలు దేశానికే గర్వకారణం. రామానుజులు ప్రబోధించిన సమతా సిద్ధాంతానికి జీయర్ స్వామి వారధిగా నిలిచి ముందుకు తీసుకువెళుతున్నారు. సమతా స్ఫూర్తి కేంద్రం తెలంగాణకు, ప్రత్యేకించి హైదరాబాద్‌కు వరం లాంటిది. ఇది ప్రపంచంలోనే గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా రాణిస్తుంది. రామానుజుల శాంతి సందేశం ఇక్కడి నుంచి యావత్ ప్రపంచానికి చేరువవుతుంది.

**సమానత వాదం సదా ఆచరణీయం: శివరాజ్ సింగ్**



కులాల మధ్య ఆధిపత్య పోరుతో విద్వేషాలు మరింత పెరిగే అవకాశం ఉంది. సమాజంలో నేటికీ అసమానతలు ఉండడం దురదృష్టకరం. మనుషులంతా ఒక్కటేనన్న రామానుజుల వాక్కును సదా గుర్తుంచుకోవాలి. హైదరాబాద్‌లోని 'సమతామూర్తి' (స్టాట్యూ ఆఫ్ ఈక్వాలిటీ) కేంద్రం స్ఫూర్తితో మధ్యప్రదేశ్‌లోని ఓంకారేశ్వర్‌లో 'స్టాట్యూ ఆఫ్ వన్ నెస్'పేరుతో శంకరాచార్యుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం.

# ముచ్చింతల్ ఒక పుణ్యక్షేత్రం



సమతామూర్తి ప్రతిమ వెలసిన ముచ్చింతల్ తనకు పుణ్యక్షేత్రమని భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ చెప్పారు. దైవ దర్శనానికీ, దైవ కృపకు ప్రతి మనిషి అర్హుడేనన్న మహోన్నత సిద్ధాంతం మానవాళికి అందించిన మహనీయుడు రామానుజాచార్యులవారని రాష్ట్రపతి చెప్పారు. మనసుని బట్టి భక్తి ఉంటుందే తప్ప కులాన్ని బట్టి కాదని ఏనాడో చాటిన మహనీయుడు రామానుజులవారని రాష్ట్రపతి చెప్పారు. పీడిత వర్గాల కోసం రామానుజులు వైష్ణవాలయాల ద్వారాలు తెరిపించారని గుర్తు చేశారు. ఫిబ్రవరి 13న ప్రథమ పౌరుడు రామానుజుల 120 కిలోల స్వర్ణ ప్రతిమను లోకార్పణం చేశారు. తొలి పూజ కూడా ఆయనే చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి తన భార్య సవిత, కుమార్తె స్వాతిలతో కలసి హాజరయ్యారు. రామానుజుల వారి స్ఫూర్తితోనే ఇంకా మిగిలి ఉన్న అసమానతలు తొలగించాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారు. కార్యక్రమం 12వ రోజున ఆయన పాల్గొన్నారు. రామానుజస్వామి ప్రవచించిన సమానత్వ సిద్ధాంతమే మన రాజ్యాంగానికి ఆలంబన అని రాష్ట్రపతి చెప్పారు. ఇంకా, 'రామానుజుల బాటలోనే మనం నిర్దేశించుకున్న ప్రాథమిక హక్కులు రాజ్యాంగాన్ని పరిపుష్టం చేస్తున్నాయి. మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సహా ఎందరో రామానుజుల వారి సమానత్వ సిద్ధాంతానికి ఉత్తేజితులయ్యారు. అంబేద్కర్ పుట్టిన గ్రామం, ఇప్పుడు ముచ్చింతల్ సమానత్వ సిద్ధాంతానికి జన్మనిచ్చిన పుణ్యక్షేత్రాలు. వేయేళ్ల క్రితం రామానుజులు ప్రవచించిన విశిష్టాద్వైతం కేవలం ఒక సిద్ధాంతం కాదు. నిత్య జీవితానికి మార్గదర్శనం చేయగలిగే భావన' అని రాష్ట్రపతి సందేశంలో పేర్కొన్నారు. తాను మహారాష్ట్రలోని అంబేద్కర్ స్వస్థలాన్ని సందర్శించానని, ఈరోజు ఇక్కడ (ముచ్చింతల్) పుణ్య కార్యక్రమానికి హాజరయ్యానని చెబుతూ, అంబేద్కర్ కుటుంబం కబీర్ మార్గాన్ని అవలబించిందని, ఆ విధంగా ముచ్చింతల్ అంబేద్కర్ స్వగ్రామంతో ముడిపడి ఉందని చెప్పారు. అంటే అంబేద్కర్ స్వగ్రామం అంబడవే వలెనే ముచ్చింతల్ కూడా కబీర్ పరంపరలోకి వచ్చిందని అన్నారు. కబీర్ కూడా రామానుజుల నుంచి ప్రేరణ పొందారు. అందుకే అంబేద్కర్ జన్మస్థలం, ముచ్చింతల్ తనకు పుణ్యక్షేత్రాలని ఆయన అన్నారు. రాష్ట్రపతి కూడా ప్రధాని మోదీ మాదిరిగానే శ్రీమతే రామానుజాయనమః అంటూ ఉపన్యాసం ప్రారంభించారు. ★



# ముగిసిన మహా క్రతువు



భారతదేశ చరిత్రలో నిలిచిపోయే విధంగా జరిగిన శ్రీరామానుజ సహస్రాబ్ది సమారోహ మహోత్సవాలు ఫిబ్రవరి 14న ముగిశాయి. ఇదొక మహత్తర క్రతువు. 1035 కుండాలతో లక్ష్మీనారాయణ మహా యజ్ఞం జరిపారు. 5000 మంది రుత్వికులు కార్యక్రమం నిర్వహించారు. భద్రవేదిలో ప్రతిష్ఠించిన స్వర్ణ రామానుజమూర్తికి సోమవారం ప్రాణప్రతిష్ఠ చేశారు. ఈ కార్యక్రమాన్ని తొమ్మిది మంది జీయర్ స్వాములు ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. చివరిరోజు కేంద్ర పర్యాటక మంత్రి జి. కిషన్‌రెడ్డి సతీసమేతంగా పాల్గొన్నారు. 108 దివ్యదేశాలలో జరగవలసిన శాంతి కల్యాణోత్సవాలను మాత్రం ఫిబ్రవరి 19కి వాయిదా వేశారు. ★



శ్రీరామానుజాచార్యుల ఆశీస్సుల వల్ల వేయేళ్ల క్రితమే ఈ భూమికి సమతా వాదం తెలిసిందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పరమ పూజనీయ సర్ సంఘ్చాలక్ డాక్టర్ మోహన్జీ భాగవత్ అన్నారు. హిందువులు ఆత్మవిస్మృతి, ఆత్మన్యూనత విడనాడాల్సిన సమయం ఆసన్నమైనదనీ, ప్రతి విషయానికి హిందువులు వృథాగా భయపడుతున్నారనీ ఆయన అన్నారు. ఈ దేశాన్ని పాలిస్తున్న వారు హిందువులేనని, చాలా రాజకీయపక్షాలకు నేతృత్వం వహిస్తున్నవారు, వాటిలో కొనసాగుతున్న వారు అత్యధికంగా హిందువులేనని చెప్పారు. హిందూశక్తి ముందు ఏ శక్తి నిలబడలేదనీ, కనుక ఆత్మవిస్మృతి, ఆత్మన్యూనతా భావనలను వీడి నడుం బిగించాలని డాక్టర్ భాగవత్ పిలుపునిచ్చారు. శ్రీ రామానుజ సహస్రాబ్ది ఉత్సవాల సందర్భంగా శ్రీరామ నగరం (ముచ్చింతల్)లో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డా. మోహన్జీ, శ్రీ భయ్యాజీ జోషీ తదితరులు పాల్గొన్నారు. 'సమతా మూర్తి' భగవద్రామానుజుల పంచలోహ విగ్రహాన్ని మోహన్ జీ దర్శించుకున్నారు. 108 దివ్యదేశాలనూ సందర్శించి, యాగశాలల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో, సాధుసంతుల సమ్మేళనంలో సర్ సంఘ్చాలక్ పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఇచ్చిన సందేశం:

# భయం వీడితేనే భవిష్యత్తు

"పూజనీయ సాధుపుంగవులారా! సభలో ఆసీనులైన సజ్జనులారా, మాతలారా, సోదరులారా! ఈ కార్యక్రమంలో పాల్గొని సమాజంలో శాంతి కోసం, విపత్కర పరిస్థితులలో అనుసరించాల్సిన పద్ధతుల గురించి మన సాధుసంతులు చేసిన మార్గ దర్శనం, సాగిన మేధోమథనంతో అన్ని విషయాలు స్పష్టమైనాయి. అయితే ఈ మాటలన్నీ మీ దాకా, మన దాకా చేరాయా లేదా? ఈ విషయాన్ని తెలుసుకోవాలని సాధుసంతులు పరీక్షించదలచి నట్టున్నారు. అది తెలుసుకునేందుకే నాకిక్కడ మాట్లాడేందుకు అవకాశమిచ్చారు. దాంతో ఇప్పుడిక్కడ నా వేషమే మారిపోయింది. వేషం మారినంతనే జ్ఞానం, వైరాగ్యం వస్తాయా? వాటికోసం తపస్సు చేయాలి.

ధర్మరక్షణ విషయానికొద్దాం. ధర్మాన్ని రక్షించాలంటే ఏం చేయాలి? నాకో కథ గుర్తుకొస్తోంది. అడవిలోని కుందేలు కథ. అది గడ్డి తినేసి ఒక చెట్టు కింద నిద్రపోతోంది. ప్రక్కనున్న తాడిచెట్టు నుండి అకస్మాత్తుగా మట్ట పడింది. కుందేలు భయపడి, పారిపోయి వేరేచోట దాక్కొంది. కాస్సేపయ్యాక తలెత్తి చూస్తే, పడింది తాటిమట్ట. నాకు భగవంతుడు అన్యాయం చేశాడు. నాక్కూడా ఏనుగు శరీరమిచ్చి ఉంటే తాటిమట్ట పడిన శబ్దానికే భయపడేదానినా అనుకుంది. అందరి మాటా వినే భగవంతుడు ఇదీ విన్నాడు, తథాస్తు అన్నాడు. దాంతో కుందేలు కుందేలు రూపంలోనే ఏనుగంత అయింది. అది చూసి మురిసిపోయింది. స్నానం చేద్దామని కుందేలు మడుగు వద్దకు వచ్చింది. గట్టున ఉన్న కప్పలు ఈ వింత ఆకారాన్ని చూసి నీళ్లలోకి దూకడం మొదలెట్టాయి. దాంతో కుందేలు– 'భయపడకండి, నేను రోజూ వచ్చే కుందేలునే. దేవుని దయ వల్ల ఈ ఆకారాన్ని పొందాను. ఇప్పుడిక ఎవరికీ భయపడను అన్నది. అందుకు కప్పలు – 'మహా చెప్పావ్! మడుగులో మొసలి ఉంది. నీళ్లలో అది మహా బలశాలి. దాని ఒళ్లంతా ముళ్లు. ఎంత పెద్ద ఏనుగయినా తోక ముడవాల్సిందే' అన్నాయి. కుందేలు భయపడిపోయింది. మళ్లీ మనసులో అనుకొంది, తనకి కూడా మొసలిలా ముళ్లుంటే బావుంటుందని. భగవంతుడు మళ్లీ తథాస్తు అన్నాడు. ఏనుగంత ఆకారానికి తోడు, దేహం మీద ముళ్లూ మొలిచాయి. ధీమాగా స్నానం చేసి బయటకొచ్చిన కుందేలుకి అడవిలోని జంతువులంతా పరుగులు తీస్తుండటం కనిపించింది. ఇది చూసిన కుందేలు కోతులని అడిగింది విషయమేమిటని? అడవిని కబళించేందుకు, జంతువులని పట్టుకునేందుకు ఒక గుంపు వస్తోంది, పోయి ప్రాణాలు కాపాడుకో అన్నాయి కోతులు. కుందేలు ఓ చోట దాగి మళ్లీ, 'భగవాన్! అడిగినదల్లా ఇస్తున్నావు, ఇంతలోనే భయాలన్నీ కల్పిస్తున్నావు ఏమిటిదంతా?' అని నిట్టూర్చింది. అప్పుడు భగవంతుడన్నాడు, 'భయ పడకుండా ఉండేందుకు ఏనుగంత ఆకారం, మొసలి ముళ్లు ఇమ్మని అడిగావే కానీ, నీ పిడికెడు గుండెకు ధైర్యాన్ని ఇవ్వమని అడిగావా? నిర్భయ హృదయాన్ని అడిగివుంటే, ఇచ్చి ఉండే వాడిని. భయం లేకుండా ఉండేదానివి' అని. చూడబోతే హిందువుల పరిస్థితి సరిగ్గా అలానే ఉంది.

మన హిందువులకి దేనికీ లోటులేదు. అయినా అనవసరంగా భయపడి పోతున్నారు. వేల సంవత్సరాలుగా విధర్మీయుల దురాక్రమణలను, అరాచకాలను సహించి కూడా హిందువులు నేటికీ 80 శాతం ఉన్నారు. ఈ దేశాన్ని పరిపాలిస్తున్నవారు హిందువులే. విభిన్న రాజకీయ పార్టీలలో ఉన్న వారిలో అత్యధికులు హిందువులే. అధికారులలో, ఉద్యోగు లలో అధిక శాతం హిందువులే! ఇది మన దేశం. నేటికీ దేశంలో మందిరాలున్నాయి, అవి

నిలబడుతున్నాయి. మన వారసత్వ పరంపర మనకు ఏమి నేర్పిందో అది శాశ్వతం.

సమానత్వం విషయానికి వస్తే సమస్త ప్రపంచం ఫ్రాన్స్ రాజకీయ విప్లవం గూర్చి ప్రస్తావిస్తుంది. తెల్లతోలు వాళ్లు చాలా పెద్ద పెద్ద మాటలే చెబుతారు నేటికీ. తాము ఉన్నతులమనే అహంకారం. ఇవాల్టికీ పలు దేశాల్లో వర్ణ వివక్షను కొనసాగిస్తున్నారు. కానీ వేలాది సంవత్సరాలనుంచి మనదేశంలో సమతావాదం కొనసాగుతున్నది. భగవద్రామానుజా చార్యులు సమతావాదాన్ని వేయి సంవత్సరాల నాడే ప్రబోధించారు. ఇక్కడ జరుగుతున్న రామానుజ సహస్రాబ్ది, రామానుజులవారి భవ్యమూర్తి ఇదే స్ఫూర్తిని ప్రబోధిస్తోంది. మనకు ఏం తక్కువయిందని మనల్ని మనం విస్మరించుకుంటున్నాం? ఆత్మ విస్మృతే మన బలహీనతకు, దౌర్బల్యానికి కారణం. ఆ సమస్య ఉంది, ఈ సమస్య ఉంది. ఇక్కడిలా,



అక్కడలా అంటూ సమస్యల గూర్చి పోరాటం చేస్తూనే ఆ సమస్యల పరిష్కారానికి ఆలోచించాల్సిన అవసరం ఉంది.

కేరళలో ఉదయన్ అనే రాజకుమారుడు ఉండేవాడు. పాలనలో శిక్షణ ఇప్పించటానికి, ప్రజలను రక్షించేందుకు శస్త్రవిద్యలో శిక్షణ ఇప్పించటానికి ఓ గురుకులంలో చేర్చాడు అతని తండ్రి. ద్రోణాచార్యుడి వంటి 21 మంది గురువులు ఆ గురుకులంలో ఉన్నారు. పన్నెండేళ్లు ఉదయన్ శిక్షణ పొందాడు. పరీక్షా సమయం ఆసన్నమయింది. పరీక్షించేందుకు ఇరవై మంది గురువులతో పాటు ప్రధానాచార్యుడు కూడా ఆసీనులయ్యారు. ఆచార్యులారా నేను మీ ముందు హాజరయ్యాను. నన్ను పరీక్షించుకోవచ్చు అని ఉదయన్ గురువుల నుద్దేశించి అన్నాడు. ఈ పన్నెండేళ్లలో నువ్వేం అభ్యసించావు? అని ప్రధానాచార్యుడు ప్రశ్నించారు. 'గురువర్యా, మీ కృప వలన అస్త్ర శస్త్ర విద్యలన్నిటిలోను ఆరితేరాను. వివిధ అస్త్ర శస్త్రాలతో పది వేలమంది నాపై తలపడినా వారందరినీ సునాయాసంగా ఓడించి విజయాన్ని సాధించగలను, అని రాజకుమారుడు జవాబిచ్చాడు. ఇతర విద్యార్థులంతా చప్పట్లు చరిచారు. గురువులూ చప్పట్లు చరిచి వుంటారేమో! 'అలాగా, అయితే మేము ఇప్పుడు నిన్ను పరీక్షించబోము, ఆరునెలల తర్వాత వస్తే నిన్ను పరీక్షిస్తాం' అని గురువులు అతగాడిని పరీక్షలో ఫెయిల్ చేసి సప్లిమెంటరీకి అనుమతించారు. ఇది ఉదయన్‌ని ఆలోచనలో పడేసింది. ఆర్నెల్ల తర్వాత మళ్లీ హాజరయ్యాడు. గురువులు రాజకుమారుడిని గతంలో అడిగిన ప్రశ్నే అడిగారు. అందుకు, గురువులారా, గతంలో నేను సరిగా యోచించకుండానే జవాబిచ్చాను. ఆలోచించగా, ఆ జవాబు సరి కాదనిపించింది. పదివేలమంది నాపై దాడి చేసినా నేను వారందరినీ చంపలేను, లోపలున్న వారితోనే పోరాడి గెలవగల నని రాజకుమారుడు చెప్పాడు. రాజకుమారుడి మాట అటుంచితే మన యుద్ధతంత్రాన్ని పరికిస్తే యోధుడిని 27 గురు మాత్రమే చుట్టుముట్టగలరు. ఆ 27 గురు మాత్రమే యోధుడిపై దాడి చేయగలరు. జవాబు విన్న ఆచార్యులు "నువ్వు ఆలోచించిన తీరు బాగానే వుంది, అదే దిశలో ఆలోచన కొనసాగించు. ఆరునెలల తర్వాత వస్తే నిన్ను పరీక్షిస్తాం" అని మళ్లీ పంపేశారు. రాజకుమారుడు కాసింత విచారానికి లోనయినా 'అదే దిశలో ఆలోచించు' అనే క్లూ దొరికినందుకు సంతోషించాడు. ఆర్నెల్ల తరువాత హాజరై, అడిగిన అదే ప్రశ్నకు జవాబిస్తూ "అహంకారంతో నేను సరయిన రీతిలో సమాధానం ఇవ్వలేదు. 27 మంది నన్ను చుట్టుముట్టినా ఆ 27మందితోనూ పోరాడలేను.. 27 గురు చుట్టూ ముట్టినా మొదటి వాణ్ని నిలువరించు, రెండోవాణ్ణి నెట్టేయ్, మూడోవాణ్ణి కొట్టేయ్.., మిగతావారిని వలయం నుండి బయటకు తరిమేయమని.. నీ ఎదురుగా ఒకడికన్నా ఎక్కువమందిని ఉండనీయ కుండా జాగ్రత్త పడమని చెబుతుంది శాస్త్రం. ఈ మేరకు చూస్తే యుద్ధరంగంలో నేను ఒక్కడితోనే పోరాడగలను' అని చెప్పాడు రాజకుమారుడు. దాదాపు దారిలోకి వచ్చావ్, ఆర్నెల్ల తర్వాత వస్తే పరీక్ష తీసుకుంటామని గురువులు చెప్పారు. ఐతే చివర్లో రాజకుమారుడు చెప్పాడిలా – ఆచార్యవరుల్లారా మీరు నాకు అద్భుతమైన రీతిలో అస్త్ర శస్త్ర విద్యలు నేర్పారు.. యుద్ధం చేయడానికో, ఘర్షణలు పడటానికో మీరు నాకు శస్త్రవిద్యలు నేర్ప లేదు కదా! కానీ నేను యుద్ధం ఎవరితో చేయాలి? శత్రువులెవరూ లేరు, ఎవరితోనూ నాకు వైరం లేదు. ఎలాగయితే మన హిందూ సమాజం భావిస్తుందో అలా అందరూ నా బంధువులే – మిత్రులే. వసుధైవ కుటుంబకం అని నేను భావిస్తాను. అయితే అందరూ నాకు మల్లె వుండరు కదా. అనవసరంగా గొడవలు, ఘర్షణలు సృష్టించి సజ్జనులను ఇక్కట్ల పాలు చేసే దుష్టులున్నారు. నేను యుద్ధమైతే చేయలేను అలాంటి దుర్జనులు, దుష్టుల బారి నుండి సమాజాన్ని తప్పకుండా రక్షించగలను" అని. ఆ జవాబు విన్న గురువులు–"నువ్వు చెప్పిన సమాధానం బాగుంది. ఈ కోణంలోనే మేము నేర్పిన విద్యలను ఉపయోగిస్తూ ప్రజలని రక్షించ"మని చెప్పారు.

అయితే ఒక్క విషయం. వసుధైవ కుటుంబక మన్న భావనతో హిందూ సమాజం చేతులు ముడుచుకొని కూర్చోవాల్సిన అవసరం లేదు. స్పష్టంగా చెప్పాల్సివస్తే మన మనముందు ఏ శక్తీ నిలబడ లేదు.కేవలం మనలో పేరుక పోయిన భయమే మనల్ని ముందడుగు వేయనీకుండా నిలువరిస్తోంది. వేల సంవత్సరాల క్రితం హిందూ సమాజం భయపడి ఉంటే, అప్పుడే హిందూ సమాజ అస్తిత్వం పరిసమాప్తమయ్యేది. మన మీద అరాచకాలకు పాల్పడిన వారంతా ఉనికి లేకుండా పోయారు. అయిదు వేల సంవత్సరాల క్రితం మన హిందూ సమాజం, మన సనాతన ధార్మిక జీవనం – సంస్కృతి ఎలా ఉన్నాయో ఇప్పుడు కూడా అలానే ఉన్నాయి. వివిధ ఆధ్యాత్మిక మార్గాల్లో మన దేశాన్ని సాధు సంతులు సుశోభితం చేశారు. ఇలాంటి సనాతన ధార్మిక జీవనం, సంస్కృతి, సాధుసంతులు భారతదేశంలో తప్ప మరెక్కడా చూడలేం. నేటికీ మహాత్ములు సాక్షాత్కరిస్తున్నారు. మహోన్నతమైనది మన జన్మభూమి. అపారమైన జన సమృద్ధి, అపారమైన ఖనిజ సంపద ఇక్కడుంది. ప్రపంచం లోనే తరుణ దేశం మనది. మనం భయపడాల్సిన అవసరమేమిటి? కేవలం మనల్ని మనం మరవటం వల్ల ఈ భయం నెలకొంది. దీంతో తనకు తానే విస్మృతికి లోనవుతున్నాడు. మన అస్తిత్వంలో ఎంత వైవిధ్యమున్నా ఆ అస్తిత్వం, ఏకత ఒక్కటే. ప్రస్తుత తరుణంలో మనం సమతా సమరసతలను ఆచరించాల్సిన, ప్రచారం చేయాల్సిన అవసర ముంది. ఎందుకంటే మనల్ని మనం మరచి పోయాం. ధర్మాచార్యులు, ఆధ్యాత్మికవేత్తలు ఈ

విషయంలో తమవంతు పాత్ర తాము పోషిస్తూ సమాజాన్ని సంఘటితం చేస్తున్నారు, కనుక మనం కూడా వారి మార్గదర్శనంలో హిందూ సమాజంలోని వారినంతా సమానంగా చూడాలి. మన దైనందిన జీవనంలో, వారిని తమ వారిగా, ఆత్మస్వరూపులుగా భావించాలి. మన ధర్మం, మన సంస్కృతి ఇదే చెబుతోంది. వైదికము, అవైదికము కూడా అందరినీ సమానంగా చూడమనే చెబుతుంది. హిందూ సమాజంలోని అన్ని కులాల వారిని, వర్గాల వారిని చేరదీసి మైత్రీపూర్వ వాతావరణాన్ని నెలకొల్పాల్సిన అవసరం ఉంది.

ఇవాళ రైలు ప్రయాణం, విమానయానం గూర్చి ఆలోచిస్తున్నాం. అదే యాభై ఏళ్లనాడు భాగ్యనగరం వెళ్లాలంటే పదండి సైకిల్‌పై అనే వాళ్లం. ఆ రోజుల్లో శక్తి ఉండేది. ఇవాళ పరిస్థితి మారింది. సైకిల్ తొక్కడమైతే వచ్చు గాని సైకిల్‌పై వెళ్లాలంటే ధైర్యం చాలదు. అందుకే రైళ్లు, విమానాల గురించి ఆలోచిస్తాం. కానీ లక్ష్యాన్ని చేరుకోవాలి. అదే విధంగా మార్గాలు ఏవయినా మన ధర్మమార్గంలో ఆచరించిన సంస్కృతీ సంప్రదా యాలు కుటుంబంలో ఆచరిస్తున్నామా లేదా అనే విషయాన్ని గూర్చి కూడా చర్చించాలి. ఇళ్లలో పెట్టిన వారి చిత్రాలతో ప్రేరణ పొందాలి.

మనం సంపాదించిన ఆదాయాన్ని ఏం చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మీ సంపాదన లోని ఆరోవంతు రాజ్యాన్ని పాలిస్తున్న రాజు కివ్వండి. మరో ఆరోవంతు మీ కుటుంబానికి, ఇంకో ఆరోవంతు మీ స్వంతానికి కేటాయించండి. ఒక ఆరో వంతు జమ చేసుకోండి. మరో ఆరోవంతు సమాజశ్రేయస్సు కోసం, ఇంకో ఆరోవంతు మందిరాల కోసం కేటాయించండి. సంపాదనని ఇలా కేటాయించినప్పుడు హిందూ సమాజం రెండడుగులు ముందుకేస్తుంది. మనమింకా శక్తివంతులమవుతాం. ఏ విషయంలోనయినా మొదటి ప్రాధాన్యం హిందువుల హితం, అంటే దేశం హితం. ఆ తర్వాతే నా హితం, నా కుటుంబ హితం, నా భాష, నా ప్రాంత హితం అనే భావన కలగాలి. స్వాభిమానంతో, ఆత్మగౌరవంతో హిందూ సమాజం

**మనం సంపాదించిన ఆదాయాన్ని ఏం చేయాలనే ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మీ సంపాదనలోని ఆరో వంతు రాజ్యాన్ని పాలిస్తున్న రాజుకివ్వండి. మరో ఆరో వంతు మీ కుటుంబానికి, ఇంకో ఆరోవంతు మీ స్వంతానికి కేటాయించండి. ఒక ఆరో వంతు జమ చేసుకోండి. మరో ఆరోవంతు సమాజశ్రేయస్సు కోసం, ఇంకో ఆరోవంతు మందిరాల కోసం కేటాయించండి. సంపాదనని ఇలా కేటాయించినప్పుడు హిందూ సమాజం రెండడుగులు ముందుకేస్తుంది. మనమింకా శక్తివంతులమవుతాం.**

మోక్ష లక్ష్యాన్ని చేరుకునేందుకు మన సంస్కృతి చెప్పిన ధర్మార్థకామ మోక్షాలను ఆచరించాలి. దేశంలో వివిధ ప్రాంతాల వారు, వివిధ భాషలు మాట్లాడే వారు, విభిన్న సంప్రదాయాల వారున్నారు. వీళ్లందరినీ మనవాళ్లే అంటాం. ఇది మనదేశంలో కొనసాగుతున్న భిన్నత్వంలో ఏకత్వ సౌందర్యం. అందరినీ సమానంగా చూడటం మొదలుపెట్టండి, అన్ని వర్గాలు, జాతుల వారితో స్నేహం చేయండి. కుటుంబ మిత్రులుగా మలచుకోండి. ఇక్కడ అఖిల భారతస్థాయిలో ధర్మాచార్యులు-సాధు సంతులు కలుసుకున్నట్లే నెలకోసారి మీ జిల్లాలలో, తాలూకాలు, బ్లాకులలో కలుసుకొని సమాజ హితం గూర్చి, ధర్మ రక్షణ గూర్చి చర్చించి మార్గదర్శనం చేస్తే బాగుంటుంది. అదే విధంగా మనం కూడా వారానికోసారి ఏదో ఒక సమయంలో మన కుటుంబ సభ్యులతో కూర్చొని భజనలు చేసి, ఆపై ఈ విషయాలన్నిటిని చర్చించండి. ఇక్కడ కొలువైన సమతామూర్తి శ్రీ రామానుజాచార్యుల ప్రతిమ నుండి మనమంతా స్ఫూర్తిని పొందాలి. ఒక విషయం - కుటుంబ సభ్యులతో కూడిన సమావేశాలలో మన వంశ పూర్వికుల గూర్చి చర్చించాలి. వారు జీవనం కొనసాగించాలి. రామానుజాచార్య మూర్తి ప్రతిష్ట సందర్భంగా ఇక్కడ జరిగిన ధర్మాచార్యుల సమ్మేళనంలో జరిగిన మేధో మథనంలో ఈ విషయా లన్నిటిపై చర్చ జరిగిందని, సరైన సమయంలో హిందూ సమాజాన్ని జాగృత పరచేందుకు సాధుసంతులంతా సంకల్పించారని భావిస్తున్నాను. ఈ అంశాలకు తొలి అడుగు గతంలోనే పడింది. రెండో అడుగు ఈ భాగ్యనగరంలో పడింది. భాగ్యనగరమనే పేరుకు సార్థకత చేకూరింది. ధర్మ రక్షణకు గృహస్థాశ్రమంలో ఉన్న వారు నిర్వహించా ల్సిన కర్తవ్యాలెన్నో ఉన్నాయి. ఆ గృహస్థాశ్రమానికి ధారణా పూర్వకమైన మార్గదర్శనం చేసేది సన్యాసాశ్రమం.

గృహస్థాశ్రమ ధర్మాన్ని పాటించే వారు తమ కర్తవ్య నిర్వహణని విస్మరించవద్దు. కుటుంబంలో సద్భావ, సదాచార పూరిత వాతావరణం నెలకొల్పాలి. తమ సంతానాన్ని తేజోసంపన్నులుగా తేజోమూర్తులుగా మలచాలి. అలాంటి వారితోనే హిందూ సమాజం అంటే దేశం వైభవోన్నత స్థితికి చేరుకుంటుంది, ధర్మ జగత్తు స్థాపన జరుగుతుంది.

**అను: విద్యారణ్య కామ్లేకర్**











కాంగ్రెస్ మరణశయ్య మీదకు చేరిన తరువాత ప్రాంతీయ పార్టీల ఆశలకు అంతే లేకుండా పోయింది. కాంగ్రెస్ ఓటు బ్యాంకు గల్లంతయి పోతోంది. ఇప్పుడు ఏ రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీజేపీ వర్సెస్ ప్రాంతీయ పార్టీ మధ్యే పోటీ. కాంగ్రెస్ ప్రాంతీయ పార్టీలకు తోకగా, సీట్ల కోసం దేబిరిస్తోంది. ఈ వాతావరణంలోనే కొందరు తృతీయ ప్రత్యామ్నాయం అంటూ రగడ చేస్తున్నారు. ప్రజలు మాత్రం గత అనుభవాలను బట్టి మూడో కూటమిని ప్రహసనప్రాయంగా చూస్తున్నారు.



**ఈ పరిణామం గురించి చర్చించేటప్పుడు మొదట వేసుకోవలసిన ప్రశ్న- గడచిన వందేళ్ల నుంచి ఈ దేశంలో మెజారిటీ ప్రజల జీవన విధానాన్ని, అంటే హిందుత్వను అదేపనిగా దూషించే పనిలో ఉన్న పార్టీ నాయకుడు దేశానికి నాయకత్వం వహించడం ఎంతవరకు సబబు? కొత్త కూటమి నేపథ్యంలో ఇదే కనిపిస్తున్నది. ఈసారి కూటమి నిర్మాణానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ ఉత్సాహపడుతున్నారు. అది బీజేపీకి ప్రత్యామ్నాయమట. దానికి ఆయన పెట్టిన పేరు సామాజిక న్యాయం కోసం కూటమి. డీఎంకె అనే హిందూ వ్యతిరేక, హిందీ వ్యతిరేక ద్రవిడవాద ప్రాంతీయ పార్టీ కొత్త అవతారంతో మొత్తం దేశాన్ని కలుషితం చేయాలని అనుకుంటున్నది. స్టాలిన్ భావజాలం, డీఎంకె చరిత్ర చూస్తే ఈసారి సామాజిక న్యాయం నినాదంతో హిందూ వ్యతిరేక అజెండాను జాతీయ స్థాయిలో అమలు చేయాలన్న దుర్బుద్ధితో పాచికలు వేస్తున్నదని అనిపిస్తుంది. ప్రస్తుతం హిందూ ధర్మం మీద జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కొందరు వినిపిస్తున్న అబద్ధాలు, హిందుత్వ మీద జరుగుతున్న వ్యతిరేక ప్రచారం, ఒక వర్గం మీడియా సృష్టించిన వాతావరణం తన రంగప్రవేశానికి సహకరించే విధంగా ఉన్న తరుణంలో స్టాలిన్ ప్రయత్నం ఆరంభించారు. మమత, కేజ్రీవాల్, అఖిలేశ్‌లకు పోటీగా ఇప్పుడు ప్రధాని పదవికి స్టాలిన్ కూడా బరిలో దిగారు.**

కానీ ఈసారి ఇలాంటి ప్రయత్నాల వెనుక ప్రమాదకర వ్యూహం ఉంది. ప్రస్తుతం తిరుగులేని రాజకీయ, సామాజిక శక్తిగా ఉన్న బీజేపీ ప్రత్యర్థి స్థానాన్ని హిందూ వ్యతిరేక శక్తులతో భర్తీ చేయాలన్న నీచమైన యుక్తి చాలామందికే ఉంది. ఇప్పుడు దీనికి కేంద్రబిందువు స్టాలిన్.

1989లో నేషనల్ ఫ్రంట్, 1996లో యునైటెడ్ ఫ్రంట్‌ల ప్రయోగాలు విఫలమయ్యాయి. కాంగ్రెస్ వ్యతిరేక ఓటుతో గెలిచిన పార్టీలు బీజేపీకి వ్యతిరేకంగా కూటములు ఏర్పాటు చేశాయి. ఇందుకు మళ్లీ కాంగ్రెస్ మద్దతు తీసుకోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. చివరికి బీజేపీ నేతృత్వం లోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ (ఎన్‌డీఏ), కాంగ్రెస్ నాయత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) మాత్రమే మిగిలాయి. యూపీఏ చతికిలపడటంతో ఎన్‌డీఏ యేతర పార్టీలు మళ్లీ తృతీయ కూటమి కోసం అర్రులు చాస్తున్నాయి. బీజేపీకి కాంగ్రెస్ ప్రత్యామ్నాయం కాలేనప్పుడు, ఆ స్థానాన్ని తామే ఎందుకు భర్తీ చేయకూడదనే దురాశ కూడా ప్రాంతీయ పార్టీల నాయకులలో ఉంది.

జాతీయ రాజకీయాల ఉబలాటం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి బలంగా ఉంది. గత లోక్‌సభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో కూటమిని మమత బాహాటంగానే వ్యతిరేకించారు. రాహుల్ నాయకత్వంపై నమ్మకం లేదని చెప్పకనే చెప్పేశారు. చేసే ప్రయత్నం చేశారు. తృణమూల్ కాంగ్రెస్ బెంగాల్ నాయకులు పార్టీని జాగ్రత్తగా చూసుకుంటామని హామీ ఇస్తే తాను రాష్ట్రం వెలుపల పనిపై దృష్టి సారిస్తానని, దేశవ్యాప్తంగా టీఎంసీని విస్తరిస్తానని చెబుతున్నారు మమత. పార్టీ అధ్యక్షురాలిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఇవన్నీ ఆమె మాట్లాడారు. ప్రాంతీయ పార్టీలన్నీ కలసి 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌దీ ఇదే మైండ్ గేమ్. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల సర్వేలు ‘ఆప్’లో ఉత్సాహాన్ని పెంచాయి. టీఎంసీ, ఆప్ పార్టీలు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న గోవా మీద దృష్టి పెట్టాయి. గత లోక్‌సభ ఎన్నికలకు ముందు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ జాతీయ స్థాయిలో తృతీయ కూటమి ఏర్పాటు చేస్తానంటూ కొన్ని రాష్ట్రాలు చుట్టి వచ్చారు. ఆ నాయకులంతా పైకి సానుకూలత వ్యక్తం చేసినా ఎన్నికల ముందు మొహం చాటేశారు. వీరిలో మమత ఒకరు. రాజకీయాల్లో చక్రం తిప్పాలని ఇంకా కలలు కంటూనే ఉన్న కేసీఆర్ మరోసారి బీజేపీ, కాంగ్రెసేతర కూటమి కోసం ప్రయత్నాలు చేస్తున్నారుట. ఇటీవల కేసీఆర్ తమిళనాడు వెళ్లినప్పుడు స్టాలిన్‌తో సమావేశమయ్యారు. వామపక్ష నేతలు హైదరాబాద్ వచ్చినప్పుడూ వారిని ఎడ్యుకేట్ కానీ ప్రతిపక్ష ఓట్లు చీలితే బీజేపీ లబ్ధి పొందుతుందని కాంగ్రెస్ హెచ్చరిస్తోంది.

ఈ నేపథ్యంలోనే తృతీయ ప్రత్యామ్నాయం ఆటలోకి కొత్త ఆటగాడు వచ్చాడు. గత ఏడాది ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టి పదవిలో ఇంకా కుదురుకోకముందే మమత, కేసీఆర్ తరహాల్లో స్టాలిన్ కూడా కేంద్రంతో గిల్లికజ్జాలు మొదలుపెట్టారు. హిందీ భాషను వ్యతిరేకించడం, దేశ వ్యాప్తంగా నిర్వహించే నీట్ (మెడిసిన్) ప్రవేశపరీక్షను వ్యతిరేకించడం ఇందులో భాగమే. బీజేపీ, కాంగ్రెస్‌లకు వ్యతిరేకంగా తృతీయ కూటమికి నాయకత్వం వహించాలన్నదే స్టాలిన్ ఆశ. దేశం మతోన్మాదుల గుప్పిట్లోకి వెళ్లే ప్రమాదంలో ఉందని, మతోన్మాదుల నుంచి దేశాన్ని కాపాడాల్సిన అవసరం ఉందంటూ దేశ వ్యాప్తంగా 37 పార్టీల అధినేతలకు రాసిన లేఖలో పేర్కొన్నారు.

సామాజిక న్యాయ భావజాలాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు తాను ఏర్పాటు చేస్తున్న ‘ఆల్ ఇండియా సోషల్ జస్టిస్’(అఖిల భారత సామాజిక న్యాయ సమాఖ్య)లో చేరాలంటున్నారు స్టాలిన్. ఈ గణతంత్ర దినోత్సవానికి ఈ సమాఖ్య ఏర్పాటును ప్రకటించారు.‘జాతీయ స్థాయిలో సమాఖ్య విధానం, సామాజిక న్యాయసూత్రాలను సాధించే దిశగా కృషి చేసేందుకు అన్ని పార్టీల నాయకులు, పౌర సమాజ

# హిందూ ద్వేషానికి స్టాలిన్ కొత్త పేరు
# సామాజిక న్యాయం



కేజ్రీవాల్ (ఆప్) అఖిలేశ్ (ఎస్పీ) మమతా (టీఎంసీ)

సభ్యులు, భావసారూప్యత కలిగిన వ్యక్తులు, సంస్థలు కలిసి ఉమ్మడి వేదికగా ఒక ఫెడరేషన్ తప్పనిసరిగా ఏర్పడింది. ప్రతి ఒక్కటి ప్రతి ఒక్కరిది అనే సామాజిక న్యాయ భావజాలాన్ని ప్రతి ఒక్కరూ ఆర్థిక, రాజకీయ, సామాజిక హక్కులు, అవకాశాలకు అర్హులని ఈ భావజాలం నమ్ముతుంది. ఈ సమాన అవకాశాలను అందజేసినప్పుడే మన రాజ్యాంగ నిర్మాతల దృష్టిలోని సమానత్వ సమాజాన్ని నిర్మించగలం. మండల్ కమిషన్‌ను ఏర్పాటు చేయడానికి ఏవిధంగా పోరాటం చేశామో.. అదే విశ్వాసం, ధ్యేయంతో ఏకం అవుదాం' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

ఇంతకీ స్టాలిన్ ఎవరెవరికి లేఖ రాశారు? సోనియాగాంధీ (కాంగ్రెస్), లాలూ ప్రసాద్ యాదవ్ (ఆర్‌జేడీ), అఖిలేశ్ యాదవ్ (ఎస్పీ), మాయావతి (బీఎస్పీ) ఫరూక్ అబ్దుల్లా (జేకేఎన్‌సీ), మహబూబా ముఫ్తీ (పీడీపీ), శరద్ యాదవ్ (ఎన్‌సీపీ), ఉద్ధవ్ ఠాక్రే (శివసేన), రాజ్ ఠాక్రే (ఎంఎన్ఎస్), మమతా బెనర్జీ (టీఎంసీ), దేవెగౌడ (జేడీఎస్). డి. రాజా (సీపీ), సీతారాం ఏచూరి (సీపీఎం), కె.చంద్రశేఖర రావు (టీఆర్ఎస్), జగన్మోహన్ రెడ్డి (వైసీపీ), చంద్రబాబు నాయుడు (టీడీపీ), పవన్ కల్యాణ్ (జనసేన), నవీన్ పట్నాయక్ (బీజేడీ), అరవింద్ కేజ్రీవాల్ (ఆప్), హేమంత్ సోరేన్ (జేఎంఎం), రంగస్వామి (ఎన్ఆర్ కాంగ్రెస్), లలన్ సింగ్ (జేడీయూ) వేలప్పన్ నాయర్ (ఏఐఎఫ్‌బీ), అసదుద్దీన్ ఓవైసీ (ఎంఐఎం), కేఎం ఖాదర్ మోహిద్దీన్ (ఐయూఎంఎల్), రేణూ జోగి (జనతా కాంగ్రెస్), అమరీందర్ సింగ్ (పంజాబ్ లోక్ కాంగ్రెస్) సుఖ్బీర్ సింగ్ బాదల్ (ఎస్ఏడీ), చిరాక్ పశ్వాన్ (లోక్‌జన శక్తి), ఓంప్రకాశ్ చౌతాలా (ఐఎన్ఎల్‌డీ).

తమిళనాడు ప్రతిపక్ష నేతలను కూడా ఆహ్వానించారు స్టాలిన్. అన్నాడీఎంకే కో–ఆర్డినేటర్ పన్నీర్‌సెల్వం, పీఎంకే అధినేత రాందాస్, వీసీకే నేత థోల్ తిరుమవలన్, వైగో, ఎంహెచ్ జవహరుల్లాలకు కూడా లేఖ రాశారు. కుహనా సెక్యులర్ వాదులు, హిందూ వ్యతిరేకుల చెవులతో వింటే ఇదంతా బాగానే ఉంది. అందుకే జాతీయ స్థాయి పతాక శీర్షికల్లో నిలుస్తున్నది. కానీ స్టాలిన్ లేఖ ఎవరిని కలపగలదు? ఉదాహరణకు మహారాష్ట్రకు చెందిన శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రే. ఆంధ్రప్రదేశ్‌లో జగన్, చంద్రబాబు, పవన్ కల్యాణ్. ఉత్తరప్రదేశ్‌లో అఖిలేశ్, మాయావతి. జమ్మూ కశ్మీర్‌లో ఫరూక్, మహబూబా. పంజాబ్‌లో అమరీందర్, సుఖ్బీర్! ఎవరిని కలుపుతుంది?

కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయంగా టీఎంసీని నిలపాలని మమత భావన. అంటే స్టాలిన్ ఊహకు సమాంతరంగా ఆమె మరో మార్గంలో వస్తున్నారు. కాబట్టి మమతతో ఎలా కలసి పని చేయగలరో స్టాలినే చెప్పాలి. బీజేపీ వ్యతిరేకత మాట దేముడెరుగు! తెలుగునాట జగన్, చంద్రబాబును స్టాలిన్ కలపగలరా? తమిళనాడుతో డీఎంకే ప్రధాన ప్రత్యర్థి అన్నాడీఎంకెకు స్టాలిన్‌తో కలిసి పని చేయాల్సిన అవసరం ఏమిటి? ఇక కేరళ మినహా ఎక్కడా ఉనికి లేని వామపక్షాలను నమ్ముకుంటే కుక్కతోక పట్టుకొని గోదారి ఈదినట్లే. ఒక తెలుగు దినపత్రిక అయితే ఈ కూటమి గురుంచి మరీ అత్యుత్సాహంగా రాసేసింది. కేసీఆర్, స్టాలిన్, మమతల ఫొటోలు పెట్టి 'ముగ్గురు ముఖ్యమంత్రుల సరికొత్త రాజకీయం.. ఢిల్లీయే లక్ష్యం' అంటూ సాగిందా కథనం.

తాజాగా తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నీట్ విషయంలో రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవి, సీఎం స్టాలిన్ మధ్య విభేదాలు తీవ్రమైనాయి. ఐదు నెలల క్రితం నీట్ పరీక్ష నుంచి రాష్ట్రానికి మినహాయింపును ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ బిల్లును గవర్నర్ తిప్పి పంపించడంతో వివాదం ముదిరింది. గవర్నర్ నీట్ బిల్లును 142 రోజుల పాటు తనవద్దే ఉంచుకొన్నారని, సరిగ్గా మెడికల్ అడ్మిషన్లు ప్రారంభమైన సమయంలోనే పంపించారని స్టాలిన్ ఆరోపించారు. ఈ బిల్లును తిరిగి గవర్నర్‌కు పంపాలని ఈ అంశం మీద నిర్వహించిన అఖిలపక్షం ఏకగ్రీవంగా తీర్మానించింది. డీఎంకే నాయకులు గవర్నర్ రవి నిర్ణయాన్ని ఖండిస్తూ, ట్విట్టర్‌లో 'గెట్ అవుట్ రవి' అనే హ్యాష్ ట్యాగ్‌తో నిరసన వ్యక్తం చేశారు. ఫెడరల్ వ్యవస్థకు ప్రతీక అయిన గవర్నర్‌తో ఘర్షణ పడడం ఇప్పుడు తీవ్రమవుతున్నది. బీజేపీతో వైరాన్ని కేసీఆర్, స్టాలిన్, మమత, పినరయ్ ఇదే రీతిలో వ్యక్తం చేస్తున్నారు.

ఇంతకీ సామాజిక న్యాయం నినాదం అందుకోవడానికి డీఎంకేకు ఉన్న నైతిక హక్కు ఏమిటి? దేశవ్యాప్త సామాజిక న్యాయం కోసం నినాదం అందుకున్న డీఎంకే కొన్ని కులాలనే లక్ష్యంగా చేసుకున్న మాట ఇప్పుడు అంతా గుర్తు చేసుకోవాలి. ద్రవిడవాదం ఎస్సీలను నిర్లక్ష్యం



వైఎస్ జగన్ (వైసీపీ) చంద్రబాబు (టీడీపీ) కేసీఆర్ (టీఆర్ఎస్)

చేసిందన్న చారిత్రక సత్యానికి ఇంతవరకు దిద్దుబాటు చర్యలూ లేవు. ద్రవిడ కజగం వ్యవస్థాపకుడు, నేటి డీఎంకే పార్టీ ఆవిర్భావానికి మూలకారకుడు పెరియార్ ఈవీ రామస్వామి నాయకర్ ప్రధానంగా హిందూ వ్యతిరేకి. మార్క్సిస్టులు, ఉదారవాద చరిత్రకారుల దృష్టిలో, పెరియార్ ఒక సామాజికవేత్త. బ్రాహ్మణత్వం, కుల ప్రాబల్యం, మహిళల అణచివేత వంటి దురాచారాల నుంచి దేశాన్ని రక్షించిన యోధుడు. నిజానికి కులవ్యవస్థ నిర్మూలన పేరుతో హిందూ వ్యతిరేకతను నూరిపోసిన జాత్యాహంకారి ఆయన. కేవలం బ్రాహ్మణుల నిర్మూలనకు, తద్వారా హిందూ సమాజ విచ్ఛిన్నం కోసమే పెరియార్ ఉద్యమాన్ని నడిపించాడంటే అతిశయోక్తి కాదు. 1953లో వినాయక విగ్రహాలను ధ్వంసం చేయడం కోసం ఆందోళనలు నిర్వహించాడు. రాముడిని దుర్భాషలాడాడు. రాముడు మహిళలను చంపి, ముక్కలు చేశాడని అబద్ధాలు ప్రచారం చేశాడు. ఒక సందర్భంలో నెహ్రూ, గాంధీ చిత్రపటాలతో పాటు భారత రాజ్యాంగాన్ని కూడా తగులబెట్టాలని పిలుపునిచ్చాడు. పెరియార్ స్త్రీ వ్యతిరేకి. ద్రవిడార్ కజగమ్ అధికారిక పత్రికలో అనేకసార్లు స్త్రీవాదానికి వ్యతిరేకంగా వ్యాసాలు రాశాడు. అంటే ఫెడరల్ వ్యవస్థకీ, భారతీయ సామాజిక వ్యవస్థకీ కూడా పెరియార్ వ్యతిరేకి. ఆ విష వాదాల కొనసాగింపే డీఎంకే. హిందూ వ్యతిరేకి ఈవీ రామస్వామి జయంతిని 'సోషల్ జస్టిస్‌డే'గా నిర్వహిస్తోంది స్టాలిన్ ప్రభుత్వం. జాతీయ రహదారుల్లో సైన్ పోస్టులు, మైలురాళ్లపై హిందీ ఉండటాన్ని తప్పుబట్టారు. తమిళ ప్రజలపై కేంద్రం దొడ్డిదారిన హిందీని రుద్దే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇదీ


ఓవైసీ (ఎంఐఎం)


ఉద్ధవ్ ఠాక్రే (శివసేన)


మాయావతి (బీఎస్పీ)

వేర్పాటువాదమే. దీనికి ప్రాంతీయ దురభిమానాన్ని ఆధారం చేసుకుంటున్నారు. భారత రాజ్యాంగంలోని సమాఖ్య విధానాన్ని సవాలు చేస్తోంది డీఎంకే.

నాస్తికవాదం ముసుగులో హిందూ వ్యతిరేకతను ప్రచారం చేసిన డీఎంకే గత ఏడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు పెద్ద నాటకమే ఆడింది. మూతపడ్డ ఆలయాలను తెరుస్తామని స్టాలిన్ హామీ ఇచ్చారు. తిరువణ్ణామలై (అరుణాచలం) నిర్వహించిన ప్రచారంలో "హిందుత్వానికి డీఎంకే వ్యతిరేకం కాదు. అందరి ఆచార వ్యవహారాలను మేం గౌరవిస్తాం" అని పేర్కొన్నారు. హిందూ ఆలయాలు, పవిత్ర ప్రదేశాల పునరుద్ధరణ కోసం రూ.వెయ్యి కోట్లు కేటాయిస్తామని డీఎంకే మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చింది. పూరీ, బద్రీనాథ్, కేదార్‌నాథ్ యాత్రలకు వెళ్లేవారికి ఒక్కొక్కరికి రూ.25 వేల చొప్పున రాయితీ అందజేస్తామంది. కానీ ఇప్పుడు రోజుకో హిందూ ఆలయం కూలుతోంది. ఎన్నికలలో హిందువులను మభ్య పెట్టడం, తరువాత వంచించడం ఇప్పుడు కాంగ్రెస్, డీఎంకే వంటి పార్టీలన్నింటికీ మామూలైపోయింది. ప్రస్తుతం చెలరేగిపోతున్న హిందూ వ్యతిరేకవాదం, ముస్లిం మతోన్మాదం అండగా తానూ ఒక అరిగిపోయిన నినాదంతో స్టాలిన్ ఢిల్లీ వైపు నడవాలని అనుకుంటున్నారు. తాము ఘోరంగా మోసపోయామని ఇప్పటికే తమిళనాడు ఓటర్లు భావిస్తున్నారు. అలాంటి దుస్థితి భారతీయులందరికీ పంచిపెట్టవద్దు.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**





**తెలంగాణలో మరోసారి రాజకీయ అగ్గి రాజుకుంది. టీఆర్ఎస్, బీజేపీ మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు నెలకొన్నాయి. రోజురోజుకూ కేంద్రంపై ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న విమర్శల తీవ్రత పెరుగుతూనే ఉంది. ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ లక్ష్యంగా ఆయన చేస్తున్న వ్యాఖ్యలు కలకలం సృష్టిస్తున్నాయి. అంతేకాదు, ఏకంగా సర్జికల్ స్ట్రైక్స్ అంశంపైనే అనుమానాలు వ్యక్తం చేస్తూ వాగ్బాణాలు సంధిస్తున్నారు. అయితే, ఇన్నాళ్లుగా కేసీఆర్ చేసిన విమర్శలకు, ప్రస్తుతం చేస్తున్న విమర్శలకు మధ్య తేడా కనిపిస్తోంది. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీని సమర్థిస్తూ, రాహుల్‌కు అనుకూలంగా వ్యవహరిస్తూ బీజేపీపై, కేంద్ర ప్రభుత్వంపై మాటల దాడి కొనసాగిస్తున్నారు.**

ఈ పరిణామాల నేపథ్యంలో కేసీఆర్‌లో రోజురోజుకి అసహనం పెరిగిపోతోందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాదు, గులాబీ బాస్‌కు భయం పట్టుకున్నట్లు కనిపిస్తోందంటున్నారు. అందుకే చీటికి మాటికి కేంద్రంపై గతంలో ఎన్నడూలేని విధంగా దాడికి దిగుతున్నారని సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లు విమర్శలకు మాత్రమే పరిమితమైన కేసీఆర్.. ఇప్పుడు ఏకంగా తన జోలికి రావొద్దంటూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. అంతేకాదు, మరో అడుగు ముందుకేసి బీజేపీని దేశం నుంచి తరిమేస్తామని, దేశంలో పాలనకు ప్రత్యామ్నాయం తీసుకొస్తామని తీవ్రస్థాయిలో వ్యాఖ్యలు చేస్తున్నారు.

సుజాత గోపగోని, 6302164068



# ఎందుకింత అసహనం?

కేసీఆర్ అవినీతి చిట్టా కేంద్రం వద్ద ఉందని, త్వరలోనే జైలుకు వెళ్లడం ఖాయమని ఇటీవల బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తరచూ ఈ అంశాన్ని బీజేపీ నేతలు ప్రస్తావిస్తుండటంతోనే కేసీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకొని విమర్శలు చేస్తున్నారన్న వాదనలు వినిపిస్తున్నాయి.

అంతేకాదు, రాష్ట్రంలో ప్రభుత్వంపై వెల్లువెత్తుతున్న ఆరోపణలపై సమాధానం చెప్పలేకనే కేసీఆర్ కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని అంటున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజల్లో ప్రభుత్వం పట్ల వ్యతిరేకత క్రమంగా పెరుగుతోందన్న నివేదికలు.. అది ఎన్నికల నాటికి మరింత తీవ్రమయ్యే అవకాశాలున్నాయన్న సంకేతాల నేపథ్యంలో కేసీఆర్ తన వ్యూహాన్ని ఇలా రూపొందించుకున్నట్లు పరిశీలకులు అంచనా వేస్తున్నారు. అటు.. కేంద్రం కూడా తనదైన ఆలోచనతో కేసీఆర్ వ్యవహారాలను ఆరా తీస్తున్నట్లు తెలుస్తోంది. ఈ అంశం లీకవడంతోనే ఆయనలో అసహనం కనిపిస్తోందని, ఎడాపెడా కేంద్రంపై తిట్ల దండకం, ప్రజల్లో, ముఖ్యంగా రైతుల్లో బీజేపీ పట్ల దూరం పెంచేందుకు ఈ విమర్శలు చేస్తున్నారని అంటున్నారు.

రెండు నెలల క్రితం వరిధాన్యం కొనుగోళ్ల విషయంలో బీజేపీని టార్గెట్ చేసిన కేసీఆర్.. స్వయంగా నిరసనల్లో పాల్గొన్నారు. కానీ, అప్పుడా ఉద్యమం బూమరాంగ్ అయింది. కేంద్రం రైతులకు వ్యతిరేకమన్న అంశాన్ని జనంలోకి తీసుకెళ్లడంలో విఫలమయ్యారు. దీంతో, కొద్దిరోజులు మిన్నకుండి పోయారు. మళ్లీ ఇప్పుడు రైతులకు బీజేపీని దూరంచేయడమే తన లక్ష్యంగా తాజా వ్యూహంలో కనిపిస్తోందంటున్నారు. అందుకే నూతన విద్యుత్ సంస్కరణల విషయంలో కేంద్రాన్ని విమర్శిస్తున్నారు. కేంద్రం రైతులను ఇబ్బంది పెట్టేలా కొత్త విద్యుత్ సంస్కరణల్లో కీలక మార్పులు చేసిందని ఆరోపిస్తున్నారు. రైతుల వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాల్సిందేనని కేంద్రం చెబుతోందని.. తాము మాత్రం ఒప్పుకోబోమని తెగేసి చెప్పారు.

రోజురోజుకి రాష్ట్రంలో బలపడుతున్న బీజేపీని రైతులకు దూరం చేసేందుకు కేసీఆర్ ఈ రకమైన ఆరోపణలు గుప్పిస్తున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రైతులు బీజేపీకి దూరంగా ఉంటే.. రాష్ట్రంలో మళ్లీ టీఆర్ఎస్‌కు తిరుగుండదనే నమ్మకంతో కేసీఆర్ ఉన్నారని.. అందుకే టీఆర్ఎస్ ప్రభుత్వం కారణంగానే రాష్ట్రంలో వ్యవసాయ, వ్యవసాయేతర భూముల ధరలు పెరిగాయనే వాదనను కూడా ఆయన బలంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నారని కొందరు చర్చించుకుంటున్నారు.

అంతేకాదు, రాహుల్‌గాంధీ విషయంలో బీజేపీ నేతల విమర్శలను కేసీఆర్ ఖండించారు. రాహుల్‌గాంధీని ఎలా అవమానిస్తారని, అసోం సీఎంను బర్తరఫ్ చేయాలన్న డిమాండ్‌ను తెరపైకి తెచ్చారు. సర్జికల్ స్ట్రయిక్స్‌పై రాహుల్‌గాంధీ చేసిన విమర్శలు, లేవనెత్తిన అనుమానాలు తనకూ ఉన్నాయని, కేంద్రం ఈ విషయంలో సమాధానం చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. దీనిపై దేశ వ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తాయి. భద్రతా బలగాల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా కేసీఆర్ వ్యాఖ్యలు చేశారని తీవ్రస్థాయిలో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి.

కేసీఆర్ విమర్శలపై రాష్ట్ర బీజేపీ కూడా గట్టిగానే స్పందిస్తోంది. బీజేపీ నాయకులను నశం పెట్టి నలిపేస్తామని కేసీఆర్ చేసిన హెచ్చరికకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కౌంటరిచ్చారు. మీరు నశంపెడితే, మేం జండూబామ్ రాస్తామని వెటకారంగా బదులిచ్చారు. బీజేపీతో పెట్టుకుంటే మాడి మసైపోతారంటూ హెచ్చరించారు. కేసీఆర్‌లో భయం పెరిగిపోయిందని, అందుకే ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు.

మరోవైపు టీఆర్ఎస్, బీజేపీ రెండూ ఒకటేనని, పైకి శత్రువుగా కనిపించినా ఒకరికొకరు మొదటినుంచి దోస్తులేనని రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపణలు చేస్తున్నారు. అయితే, కేసీఆర్ చేస్తున్న వ్యాఖ్యలు, బీజేపీ లక్ష్యంగా మాట్లాడుతున్న మాటలు, రాహుల్ గాంధీని సమర్థించడం, రేవంత్‌రెడ్డి ఎన్ని విమర్శలు చేసినా దానిపై స్పందించకపోవడంపై జనం చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్‌ను పల్లెత్తు మాట అనకుండా, బీజేపీని, కేంద్ర ప్రభుత్వాన్నే విమర్శించడం, పైగా కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేత రాహుల్‌గాంధీని సమర్థిస్తూ మాట్లాడటం చూస్తుంటే కేసీఆర్ వ్యూహం వెనుక ఏదో తెలియని నిగూఢార్థం ఉందన్న చర్చ సాగుతోంది. మొత్తానికి బీజేపీ వర్సెస్ టీఆర్ఎస్ పోరులో కేసీఆర్ కథ ఎక్కడికి వెళుతుందో తెలియడం లేదు!

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**



● 'మొక్క'బడి ●



# ఉసిరి

ఉసిరిచెట్టు సాక్షాత్తు విష్ణుమూర్తి స్వరూపం. దీనిని ఆమ్లా అని కూడా పిలుస్తారు. ఉసిరి ఆకులతో విష్ణుమూర్తిని అర్చిస్తే కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఆధ్యాత్మిక గురువులు చెబుతారు. ఉసిరి ఉన్న చోట శ్రీమహాలక్ష్మీ దేవి నివాసం ఉంటుందని శాస్త్రవచనం. ప్రతి మాసంలో వచ్చే ఏకాదశి రోజున నీటిలో ఉసిరి కాయలను వేసి అరగంట తర్వాత ఆ నీటితో స్నానం చేయాలి. ఏకాదశి మరుసటి రోజు ద్వాదశితిథిలో ఉసిరిని తినడం ద్వారా ఆరోగ్యానికి ఎంతో మేలు చేకూరుతుంది.

ఉసిరికాయలను నానబెట్టిన నీటిలో స్నానమాచరించడం గంగానదిలో మునిగిన పుణ్యఫలితాన్ని ఇస్తుందట. ఇది ఆయుర్దాయాన్ని పెంచుతుంది. అంతేకాదు, జుట్టును మెత్తగా, పట్టులా చేస్తుంది. ఆదివారం, శుక్రవారం, అమావాస్య, షష్టి, సప్తమి, నవమి తిథుల్లో ఉసిరికాయను ఉపయోగించకూడదు.

ఉసిరిచెట్టు ఇంట్లో ఉంటే మన చుట్టూ సానుకూల ప్రభావాన్ని ఏర్పరుస్తుంది. ప్రతికూల అంశాలు చుట్టూ తిరిగినా.. దీని ప్రభావంతో మన ఆలోచనా దృక్పథంలో మార్పు రాదు. ఉసిరి చెట్టు మహావిష్ణువు అరచేతిలో నివసిస్తుంది. అలాంటి పుణ్యప్రదమైన ఉసిరిని ఇంట్లో పెంచడం, పూజించడం ద్వారా అష్టైశ్వర్యాలు చేకూరుతాయి.

కార్తిక మాసం శుక్ల పక్షంలో వచ్చే నవమి రోజు ఉసిరి చెట్టును పూజించడం ఉత్తమ ఫలితాలను ఇస్తుంది. వాస్తు ప్రకారం ఇంట్లో ఉసిరికాయ చెట్టు ఉన్నట్లైతే ఈతి బాధలు ఉండవు.

ఇంటి తూర్పు దిశలో ఉసిరిని నాటడం ద్వారా సానుకూల శక్తి లభిస్తుంది. ఇంట్లో మొక్క నాటలేకపోతే.. ఆలయాలలో ఉండే ఉసిరి ఆకులను ఇంటికి తీసుకురావడం ద్వారా సంపద, జ్ఞానం, కీర్తి పెరుగుతుంది. ఉసిరిచెట్టు దిగువ భాగంలో బ్రహ్మ, మధ్యలో విష్ణువు, కాండంలో శివుడు ఉంటారని విశ్వాసం.

## ఆధ్యాత్మికం

● కథాబోధ ●



# నిత్యజీవితంలో

'తిరువళ్లువార్' మహాభక్తుడు, జ్ఞాని. నేత నేసి తన సంసారాన్ని అల్లుకొచ్చేవాడు. వారంలో ఒకరోజును పూర్తిగా భగవంతుని సేవకు వినియోగించేవాడు. ఆయన భార్య వాసుకి. కాపురానికి వచ్చినప్పటినుంచి అన్నం వడ్డించేటప్పుడు భర్త ఆదేశానుసారం విస్తరి దగ్గర ఒక దొన్నెనిండా నీరు, ఒక సూది ఉంచుతూ ఉండేది. అయితే భర్త ఆ దొన్నె నీటినిగాని, సూదినిగాని ఎన్నడూ ఉప యోగించలేదు. వాసుకికి అంత్యకాలం సమీపించింది. ఆ సమయంలో వాసుకి 'నాకొక సందేహం ఉంది తీరు స్తారా?' అనడిగింది భర్తను. సరేనన్నాడు తిరువళ్లువార్.

## దోర్బల పూర్ణిమాస్వాతి

భార్యా భర్తలు తరచూ గొడవ పడుతుంటే ఉసిరి చెట్టుకు ఏడుసార్లు నూలు పోగులు చెట్టు చుట్టూ తిరుగుతూ కట్టాలి. ఆ తర్వాత నేతితో దీపం వెలిగించి, కర్పూరంతో ఉసిరిచెట్టుకు దీపారాధన చేయాలి. ఇలా చేయడం ద్వారా భార్యాభర్తల అనుబంధం పెంపొందుతుంది.

ఉసిరిలో ఎన్నో ఔషధ గుణాలున్నాయి. అందుకే ఆయుర్వేదంలో దీనికి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ పొడిని త్రిఫలా చూర్ణంలో కలుపుతారు. తరచూ ఉసిరి తినే వారికి విటమిన్లు పుష్టిగా లభించి శరీరం కాంతిమంతంగా తయారై అందాన్ని పెంచుతుంది. ఇది కంటికి చలువ.

కొంతమంది ఉసిరికాయలను నిల్వపచ్చడి చేసుకుని రోజూ తింటారు.

కొందరు సీజన్‌లో దొరికే ఉసిరికాయల్ని తేనెలో నానబెట్టి అవి మాగిన తర్వాత రోజు ఉదయం పరిగడుపున తింటారు. ప్రతిరోజు ఉసిరికాయ తినడం వలన మలబద్ధకం తగ్గుతుంది. 2 చెంచాల ఉసిరికాయ పొడిని 2 చెంచాల తేనెలో కలుపుకొని రోజుకి మూడు లేక నాలుగు సార్లు తాగితే జలుబు తగ్గుతుంది.

ఉసిరి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది. అధిక బరువునూ తగ్గిస్తుంది. ★

## భక్తి సాధన

"మీరు భోజనం చేసేటప్పుడు విస్తరి పక్కన దొన్నెలో నీరు, సూది ఉంచమనేవారు. కాని మీరెప్పుడూ దొన్నెలో నీరుగాని, సూదిగాని ఉపయోగించటం నేను చూడలేదు. వాటిని మీ విస్తరి పక్కన పెట్టమనటంలో మీ ఉద్దేశం ఏమిటన్నదే నా సందేహం. దీనినే తీర్చవలసింది" అని అడిగింది.

తిరువళ్లువార్ చిరునవ్వుతో ఇలా చెప్పాడు. "అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్నాన్ని కింద పడేయరాదు. వ్యర్థం చేయరాదు. నీవు వడ్డించేటప్పుడు పొరపాటున మెతుకు కిందపడితే దానిని సూదితో తీసి, నీటిలో శుద్ధి చేసి ఆకులో వేసుకోవాలని నా ఉద్దేశం. నీవు ఏనాడూ పొరపాటున కూడా ఒక్క మెతుకైనా కిందపడేయలేదు, అందుకే సూదిని, నీటిని ఉపయోగించే అవసరం రాలేదు" అన్నాడు. వాసుకి సందేహం తీరి, భర్త ఒడిలో ప్రాణం వదిలింది. తిరువళ్లువార్ అన్నాన్ని బ్రహ్మగా భావించాడు. అతని భార్య అన్నాన్ని బ్రహ్మభావంతో, కిందపడకుండా జాగ్రత్తగా వడ్డించింది. ఒకనాడు కాదు, జీవితాంతం చేసింది. ఈ యోగం ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో చేస్తే ఇంతకంటే భక్తి సాధన వేరొకటి లేదు. ★



# అహమే ఇహం అయితే..

తన ప్రఖ్యాతి గురించి నలుగురి ముందూ సంభాషించకూడదు. తన పేరును తానే మోగించుకోవటం గానీ, తన శక్తులను తానే కొనియాడుకోవటం గానీ తగదు. అహంకారం వలన రావణ, కంసాదుల గతి ఏమయిందో అందరికీ తెలిసినదే. మనలో అహంకారం నశించినప్పుడు భగవంతుడు మనవాడవుతాడు. ఈ విషయాన్ని ఉదహరించే కథే ఇది.

ఒక వ్యక్తి స్వగ్రామం నుంచి కాలిబాటలో మరో గ్రామానికి వెళ్తున్నాడు. తిరుగు ప్రయాణంలో చీకటి పడిన కారణంగా దారి తప్పి దురదృష్టవశాత్తు ఒక పాడుపడిన బావిలో పడ్డాడు. ఆయన చేతికి ఒక చెట్టుకొమ్మ దొరికింది. ఆ కొమ్మను పట్టుకుని తెల్లవార్లూ వేళాడుతూ పైకి రావడానికి విశ్వప్రయత్నం చేశాడు. సాధ్యపడక, సహాయం కోసం ఎంత అరిచినా ఎవరూ రాలేదు. అరిచి అరిచి సొమ్మసిల్లి భగవంతుణ్ణి పిలవడం మొదలుపెట్టాడు.

కొద్దిసేపటికి ఒక వ్యక్తి బావి వద్దకు వచ్చి "నన్ను ఎందుకు పిలిచావు?" అని అడిగాడు.

"నిన్ను ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదు. నువ్వు ఎవరూ?" అని బావిలోని వ్యక్తి అడిగాడు. "అదేమిటి? నేనే భగవంతుణ్ణి. నీవు పిలిచావు కాబట్టే వచ్చాను" అన్నాడు ఆ వ్యక్తి.

"అవును! నిజంగా నువ్వు భగవంతుడివే. ఆలస్యం చేయక నన్ను పైకి లాగి కాపాడు" అని బావిలోని వ్యక్తి వేడుకున్నాడు.

'నిన్ను కాపాడడానికే వచ్చాను. అయితే దానికి ముందు నేను వేసే కొన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పవలసి ఉంటుంది" అన్నాడు. అడగవలసిందేమిటో త్వరగా అడుగు అన్నాడు బావి లోపలి వ్యక్తి.

"నన్ను నిజంగా భగవంతుణ్ణి అని నువ్వు విశ్వసిస్తున్నావా?" అని అడిగాడు.

అందుకు "విశ్వసిస్తున్నా" నన్న సమాధానం వచ్చింది.

"అయితే నీవు నేను చెప్పినట్లు చేయాలి".

"చేస్తా.. చేస్తా" అన్నాడు బావిలోని వ్యక్తి.

"అయితే నీవు పట్టుకున్న చెట్టు కొమ్మ వదిలేయి. నేను నిన్ను కాపాడుతా" అని అన్నాడు భగవంతుడు. "ఇది చాలా కఠినమైన షరతు. ఆ షరతు తప్ప మరేదైనా చెప్పు చేస్తా" అన్నాడు ఆ వ్యక్తి. "నువ్వు ఏమీ చెయ్యక్కర్లేదు. ఆ కొమ్మను వదిలేయి చాలు" అన్నాడు భగవంతుడు.

సరిగ్గా ఇదే రీతిగా మనం అహంకారమనే కొమ్మను పట్టుకొని వేలాడుతున్నాము.

ఎప్పుడైతే మన అహంకారాన్ని వదులుకుంటామో అప్పుడు భగవంతుడు మనవాడవుతాడు.

ధర్మరాజు చేసిన రాజసూయ యాగంలో శ్రీకృష్ణుడు వచ్చిన అతిథుల కాళ్లు కడిగే పని పెట్టుకున్నాడు కదా. ఇక మనమెంత? ★

ధారావాహిక



# నేతాజీ 33

**సాయుధ సంగ్రామం ద్వారా భారతదేశ స్వాతంత్ర్యాన్ని సాధించటానికి ప్రవాస భారతీయ గదర్ విప్లవకారులు సమాయత్తమైన కాలాన- కోల్‌కతా హార్బరు చేరిన జపాన్ నౌక కొమగతమారులోని సుమారు 300 మంది అమాయక ప్రయాణికులను బ్రిటిషు ప్రభుత్వం జలియన్ వాలాబాగ్ స్థాయిలో రాక్షసంగా ఊచకోత కోసిన 36 ఏళ్లకు- భారత దేశ విముక్తికి సముద్రజలాల్లో ఇంకో చరిత్రాత్మక సాయుధ విప్లవం! అది చరిత్రకెక్కని సాయుధ విప్లవం కూడా! రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ సైనికులు (వారికి 'రేటింగ్స్' అని పేరు) 1946 ఫిబ్రవరి 18న బ్రిటిషు సామ్రాజ్యంమీద బాహాటంగా తిరగబడ్డారు. ఆరోజు ముంబయి డాక్స్‌లో నౌకాదళానికి చెందిన HMIS Talvaar ఓడలో తిరుగుబాటును మొదలుపెట్టిన వాడు బాలచంద్ర దత్. అతడు ఆ నౌకలో వైర్లెస్ టెలిగ్రాఫిక్ ఆఫీసరు. అతడికి స్ఫూర్తి నేతాజీ సుభాస్ చంద్రబోస్.**

## స్వాతంత్ర్యం కోసం సై

యుద్ధకాలంలో బర్మాలో ఉన్నప్పుడు బి.సి. దత్ మొదటిసారి ఐఎన్ఏ గురించి విన్నాడు, రంగూన్‌లో ఉండగా ఐఎన్ఏ సైనికులను చూశాడు. ఐఎన్ఏ వారే రంగూన్‌ను బ్రిటిషు దళాలకు స్వాధీనపరిచారు. కానీ దత్ వెళ్ళిన కొన్ని గంటలకే వారిని బంధించి తీసుకుపోవటంతో కలిసి మాట్లాడటానికి అవకాశం లేకపోయింది. యుద్ధం ముగిశాక మలయా నుంచి తిరిగివచ్చిన సలీల్ శ్యామ్ అనే స్నేహితుడు ఆ విప్లవ సైన్యం గురించి, దానిని నడిపించే నేతాజీ గురించి దత్తుకు ఒళ్ళు పులకరించే కథలు చెప్పాడు. మలయాను ఆక్రమించిన బ్రిటిషు సేనలో ఉండటం వల్ల ఆ స్నేహితుడికి ఐఎన్ఏ వారితో నేరుగా పరిచయం కలిగి నేతాజీకి వీరాభిమాని అయ్యాడు. ఐఎన్ఏకు సంబంధించిన సాహిత్యం, కొన్ని ఫోటోలు, జవహర్లాల్ నెహ్రూకూ, నేతాజీ అన్న శరత్ చంద్రబోస్‌కూ ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రభుత్వంలో ముఖ్యులు రాసిన లేఖలు పట్టుకుని అతడు ముంబాయి వచ్చాడు. ఆ ఉత్తరాలను చిరునామాదారులకు ఎలా అందజేయాలో అతడికి తోచలేదు. ఆ ఉత్తరాలతో పట్టుబడితే రాజద్రోహం కింద మరణశిక్ష తప్పదు. కాబట్టి వాటిని చూడగానే దత్తుకు భయంవేసింది. అదే సమయంలో అతడిలో దేశభక్తి ఉప్పొంగి, నేతాజీ దివ్య స్ఫూర్తి ఆవహించింది.

"అప్పుడు నా వయసు 22. నాజీల దాష్టీకాన్ని అంతమొందించటానికి జరిగిన యుద్ధంలో నేనూ పాల్గొన్నాను. బ్రిటిషు ప్రజలు వారి దేశాన్ని రక్షించుకోవటానికి పడిన తపనను నేను నా కళ్ళారా చూశాను. బ్రిటన్ నుంచి, ఇతర మిత్ర దేశాల నుంచి వచ్చిన నావికులతో కలిసి నేను అనేక రంగాల్లో పనిచేశాను. తాము దేనికొరకు పోరాడుతున్నదీ వారికి తెలుసు. మరి నేను ఏ దేశం కోసం ఉన్నాను? ఎవరి యుద్ధం నేను చేస్తున్నాను? నా విధేయత నా దేశానికా? దానిని అణచివేస్తున్న విదేశీ దొర తనానికా? ఈ ప్రశ్నలు నన్ను ఎప్పుడూ కలచి వేస్తుండేవి. నేవీలో సుభాస్ చంద్రబోస్ పేరు, ఆజాద్ హింద్ ఫౌజ్ పేరు ఎక్కడా వినపడనిచ్చేవారు కాదు. శ్యామ్ చెప్పిన తరవాత నాకు నేతాజీ గురించి బాగా తెలిసింది. ఆయన వేసిన బాటలో దేశం కోసం అన్నిటికీ తెగించి ముందుకు దూకాలని నేను నిశ్చయించుకున్నాను."

అని తరవాత కాలంలో గుర్తు చేసుకున్నాడు బాలచంద్ర దత్. అతడు తోటివాళ్లను కూడగట్టాడు. అప్పటికే నేతాజీ నెత్తురు మండే యువతకు హీరో! రోల్ మోడల్!! దేశ స్వాతంత్ర్యంకోసం నేతాజీ సాగించిన అద్భుత సైనిక సంగ్రామం వివరాలు పత్రికల ద్వారా తెలిసేకొద్దీ యావద్భారతంలో లాగే నౌకాదళంలోనూ దేశభక్తి, పోరాటతత్వం ఉప్పొంగాయి. కదిలించినదే తడవుగా దత్తుకు ప్రతి ఒక్కరూ కనెక్ట్ అయ్యారు. నేతాజీ ప్రేరణతో పోరాటానికి కమిట్ అయ్యారు.

అంతా కలిసి 1945 డిసెంబరు నేవీ డే నాడు ముంబయిలో తమ తడాఖా చూపించాలనుకున్నారు. 'క్విట్ ఇండియా', 'స్వాతంత్ర్యం కోసం మీ నెత్తురు చిందించండి', 'ఇప్పుడే తిరగబడండి' 'బ్రిటిష్ సర్కార్ రోజులు మూడాయి', 'మ్యూటినీ కాదు యూనిటీ', 'సామ్రాజ్యవాదం నశించాలి' లాంటి నినాదాలు ముంబయి రేవు దాపున నిలిచిన HMIS Talvaar నౌక గోడలనిండా రాత్రికి రాత్రి రాశారు.

నౌకాదళ చరిత్రలో కనీవినీ ఎరుగని ఆ తిరుగు బాటుకు తెల్లవాళ్లు అదిరిపడ్డారు. కలనైనా ఊహించని ఆ కుట్రకు కారకులెవరో కనుక్కోవటానికి విశ్వప్రయత్నం చేశారు. రహస్యాన్ని ఛేదించటం వారి తరం కాలేదు. దాంతో దత్తు బృందానికి మరింత తెగింపు వచ్చింది.

1946 ఫిబ్రవరి 2 నౌకాదళ కమాండర్ ఇన్ చీఫ్ అడ్మిరల్ జాన్ హెన్రీ గాడ్ ఫ్రే (ఇయాన్ ఫ్లెమింగ్ రాసిన జేమ్స్ బాండ్ నవలల్లోని 'ఎం' పాత్రకు అతడూ ఒక ప్రేరణ) ముంబయి విజిట్ చేశాడు. అతడికీ, బ్రిటిష్ సర్కారుకూ వ్యతిరేకంగా మళ్ళీ గోడల మీద నినాదాలు వెలిశాయి. తిరుగుబాటును ప్రేరేపించే కరపత్రాలూ, పోస్టర్లూ విస్తృతంగా వ్యాప్తి అయ్యాయి. అది సీమదొరలకు రెండో షాక్.

మరునాడు నేవీ అధికారులు దత్తును అరెస్టు చేశారు. అతడి లాకరులో విద్రోహకరమైన పత్రాలు దొరికాయని అభియోగం మోపారు. దర్యాప్తు చేసి దత్తును డిమోట్ చేసి సర్వీసు నుంచి తొలగించారు. సాటి రేటింగులు అతడికి వీరోచితంగా ఘన



స్వాగతం ఇచ్చారు.

స్వరాజ్యం సాధించేంతవరకూ సమ్మె కట్టాలని అనుకుని నౌకాదళంలో సమ్మె నిర్వహణకు ఒక కేంద్ర కమిటీని ఏర్పరచారు. ఎం.ఎస్.ఖాన్ అనే ముస్లిం నావికుడిని అధ్యక్షుడుగా, మదన్ సింగ్ అనే సిక్కు నావికుడిని ఉపాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు. ముస్లిం లీగు ఒక పక్కన మత ఘర్షణల చిచ్చును దేశమంతటా అంటిస్తున్న సమయాన అన్ని మతాలకు చెందిన రేటింగులూ స్వాతంత్ర్యం కోసం ఏకమయ్యారు. రాయల్ ఇండియన్ నేవీని వశం చేసుకుని భారత రాజకీయ నాయకత్వానికి అప్పగించటం వారి ధ్యేయం.

HMIS Talwaar సిగ్నల్ స్కూలు రేటింగ్స్ తమ కమాండర్ దాష్టీకానికి నిరసనగా హంగర్ స్ట్రైక్‌కు దిగటంతో 1946 ఫిబ్రవరి 18న చరిత్రకెక్కిన నావల్ మ్యూటినీ మొదలైంది. మరునాడు తల్వార్ ఓడలోని రేటింగ్సు ఇతరత్రా ఉన్న తమ సహచరుల మద్దతు కూడగట్టటానికి కాజిల్ బారక్స్, ఫోర్ట్ బారక్స్‌కు కట్టగట్టుకుని వెళ్ళారు. అన్ని ఎస్టాబ్లిష్‌మెంట్లకూ

# నిక విప్లవం

చెందిన 2వేల మంది రేటింగులు కలిసి ఆ ఉదయం గడ్డపలుగులు, సుత్తులు, హాకీ స్టిక్కులు పట్టుకుని మువ్వన్నెల పతాకాలూ, సుభాస్ చంద్రబోస్ పోస్టర్లూ ప్రదర్శిస్తూ మిలిటరీ ట్రక్కుల్లో, లారీల్లో సిటీ అంతటా తిరిగారు. మెయిల్ తీసుకువెళ్ళే వాహనాలను ఆపి మెయిల్ బాగ్స్ తగలబెట్టారు. కార్లు, గుర్రపు బగ్గీలలో వెళుతున్న విదేశీయులను అడ్డగించి కిందికి దింపి



బలవంతంగా 'జై హింద్' నినాదం చేయించారు. దాంతో దేశమంతటా తెల్ల తోలు వారిలో గగ్గోలు పుట్టింది.

యూరోపియన్ల మీద దాడితో పరిస్థితి తీవ్రత గ్రహించి బాంబే గవర్నరు Sir J. Kolville పోలీసు కమిషనరు, ఆర్మీ, నేవీ ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం జరిపాడు. సమ్మెదారులు హింసకు దిగలేదు, కాని పైవాళ్లను లెక్కచేసే స్థితిలో లేరు; కొంతమంది ఆఫీసర్లు, పెట్టీ ఆఫీసర్లు కూడా వారితో కలిశారు; పెద్ద మ్యూటినీయే లేచేటట్టు ఉన్నది; ఈ పరిస్థితిని తట్టుకునేందుకు నాకున్న వనరులు సరిపోవు; ఆ సంగతి పై వాళ్లకు రిపోర్టు చేశాను అని చెప్పి చేతులెత్తేశాడు అడ్మిరల్ రాత్రే.



సిటీలో ఉన్న నావల్ ఎస్టాబ్లిష్‌మెంట్లకు తోడు హార్బరులోని 22 షిప్పులకూ, బాంబే వెలుపల షోర్ ఎస్టాబ్లిష్‌మెంట్లకూ తిరుగుబాటు పాకిందని సమీక్షా సమావేశంలో తేలింది. మిలిటరీని, ఆర్మ్డ్ పోలీసులనూ దింపితే గానీ పరిస్థితి అదుపు చేయలేమని అర్థమయింది. స్థానిక ఏరియా కమాండర్ చేతిలో అందుబాటులో ఉన్నవి ఒకటిన్నర బెటాలియన్లు మాత్రమే. ఫోర్టు, కాజిల్ బారక్స్‌లోని ఆయుధగారాల నుంచి మ్యూటినీర్లు ఆయుధాలు గుంజుకుంటే ప్రమాదం. కాబట్టి వాటిని ముందు సురక్షితం కావించాలని నిర్ణయమయింది.

ఆ రాత్రి కాజిల్ బారక్స్‌లో కీలకమైన కమ్యూనికేషన్ రూమ్ మీద మ్యూటినీర్లు దాడి చేశారు. అధికారులు అతికష్టం మీద వారిని వెనక్కి పంపించారు. మర్నాడు మ్యూటినీర్లను ఎక్కడికక్కడ అదుపులోకి తీసుకుని బారక్స్‌లో బంధించమని జనరల్ బెయిర్డ్‌కు ఆదేశాలు వచ్చాయి. మధ్యాహ్నం మూడున్నరకల్లా రేటింగ్స్ అందరూ బారక్స్‌లోకి



ఎం.వి.ఆర్. శాస్త్రి

వెళ్ళాలని, బయట కనిపిస్తే అరెస్టు చేస్తామని లౌడ్ స్పీకర్లలో నగరమంతటా చాటించారు. చాలామంది బారక్స్‌కు తిరిగివెళ్లారు. వందమంది రేటింగ్సును మరాఠా బెటాలియన్, సాయుధ పోలీసులు వీధుల్లో అరెస్టు చేశారు.

ఫిబ్రవరి 21న మ్యూటినీ పతాక స్థాయికి చేరింది. ఆ రోజు ఉదయం బారక్స్ నుంచి బలవంతంగా బయట పడ్డ సమ్మెదారుల మీద బ్రిటిష్ ట్రూప్సు కాల్పులు జరిపాయి. రేటింగులు ఆయుధగారాన్ని బద్దలు కొట్టి ఆయుధాలు, అమ్యూనిషను గుంజుకుని మరాఠా లైట్ ఇన్ఫెంట్రీప్లాటూన్ మీద ఎదురుకాల్పులు జరిపారు. కాజిల్ బారక్స్‌లో ఆ రోజు సాయుధ యుద్ధమే జరిగింది. రైఫిళ్లకు తోడు లైట్ మెషిన్ గన్లు, గ్రెనేడ్లు కూడా రేటింగులు ఉపయోగించారు.

తిరగబడ్డ రేటింగ్స్‌కు మద్దతుగా జనం కదిలారు. కమ్యూనిస్టు, సోషలిస్టు పార్టీల వారు పోరాటంలో చేరారు. దేశభక్తి ఉన్న సామాన్య కాంగ్రెస్ కార్యకర్తలూ వారితో కలిశారు. మూడు రోజుల పాటు అల్లర్లతో ముంబయి అతలాకుతలమయింది. ప్రభుత్వ ధాన్యం దుకాణాలు, బ్రిటిషు వారికి చెందిన బ్యాంకులు, స్టోర్లు దగ్ధమయ్యాయి.

ఇండియన్ నేషనల్ ఆర్మీ మాదిరిగా తమది ఇండియన్ నేషనల్ నేవీ అని మ్యూటినీర్లు పేరు పెట్టుకున్నారు. ముంబయి హార్బర్‌లో 20 షిప్పులను, నావల్ డాక్ యార్డును వశపరచుకుని ఎల్లెడలా 'క్విట్ ఇండియా' అని రాసి, దిక్కులు దద్దరిల్లేలా నినాదాలు చేశారు. యూనియన్ జాక్ పతాకం పీకేసి, కాంగ్రెస్, ముస్లిం లీగ్ జెండాలు ఎగరేశారు. సాయంత్రం మ్యూటినీర్లు ఇండియన్లను లోపలికి అడుగుపెట్టనివ్వని బాంబే యాట్ క్లబ్ మీద తమ ఆర్టిలరీని ఎక్కుపెట్టారు. ఆరుగంటల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. ఇరువైపులా ప్రాణనష్టం బాగా అయింది.

కాజిల్ బారక్స్ అంతటా మ్యూటినీ ఉధృతమవటంతో గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర వాటర్ ఫ్రంట్, డాక్స్ దారుల రక్షణకు లీసెస్టర్ షైర్ రెజిమెంట్, రాయల్ మెరైన్ల బ్రిటిషు బలగాలను మోహరించారు.

బ్రిటిషు సర్కారు తీవ్ర స్థాయి తిరుగుబాటు పరిస్థితిని ప్రకటించింది. నగరంలో రాత్రివేళ

తిరుగుతూ ఎవరు కనిపించినా కాల్చివేయమని సాయుధ బలగాలకు ఉత్తర్వులిచ్చింది.

నావల్ మ్యూటినీకి సంఘీభావంగా నావల్ ఎక్కౌంట్స్ విభాగంలోని సివిలియన్ సిబ్బంది సమ్మె కట్టారు. 1200 మంది రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగులూ ఊరేగింపు తీసి సంఘీభావం ప్రకటించారు. వైమానిక దళంలోని ఇండియన్ పైలట్లు షిప్పుల మీద బాంబులు వేసే విమానాలను నడపటానికి నిరాకరించారు. నావల్ రేటింగ్సు మీద పోరుకు వెళ్ళే బ్రిటిషు ట్రూప్సును తీసుకువెళ్ళేది లేదని ట్రాన్స్‌పోర్టు యూనిట్లు మొండికేశాయి. ఇండియన్ స్క్వాడ్రన్లను నమ్ముకునే పరిస్థితి లేకపోవటంతో ఆగ్నేయాసియా నుంచి మిత్రరాజ్యాల విమానాల కోసం బ్రిటిషు అధికారులు కబురుపెట్టారు. బహిరంగ తిరుగుబాటు దృష్ట్యా ముంబయి హార్బరు

స్తంభించింది. 14 లక్షల జనాభా గల మహానగరాన్ని మిలిటరీకి అప్పగించారు. మూకలకు, పోలీసులకు నడుమ ఘర్షణల్లో 150 మంది మరణించారు. 1500 మంది తీవ్రంగా గాయపడ్డారు.

బారక్స్ నించి మిలిటరీ గార్డులను తక్షణం ఉపసంహరించకపోతే కాల్పులు తప్పవు అంటూ 21వ తేదీ సాయంత్రం హార్బరులో నిలిచిన యుద్ధ నౌకలనుంచి అల్టిమేటం అందింది. భారీ శతఘ్నులతో కాల్పులు జరపటానికి నిజంగానే ఆ షిప్పులలోని మ్యూటినీర్లు సర్వసన్నద్ధమయ్యారు. బెదిరింపులకు జడిసి గార్డులను ఉపసంహరించేది లేదని సర్కారు ప్రకటించింది. అదనపు శతఘ్నులు, బాంబర్ విమానాల కోసం హుటాహుటిన ఏర్పాట్లు జరిగాయి.



లోని 24 యుద్ధనౌకలను వదిలి వెళ్ళమని బ్రిటిషు ఆఫీసర్లకు ఆదేశాలు వెళ్ళాయి. ఇండియా నుంచి అర్జెంటు అభ్యర్థనపై రాయల్ నేవీ క్రూయిజర్ సహా అనేక యుద్ధనౌకలను ముంబయికి హుటాహుటిన పంపించినట్టు లండన్‌లో ప్రధాని క్లెమెంట్ అట్లీ కామన్స్ సభలో ప్రకటించాడు.

నావల్ మ్యూటినీకి మద్దతుగా 20వేల మంది మిల్లు కార్మికులు సమ్మె చేయటంతో ముంబయిలో ఎన్నో బట్టలమిల్లులు మూతపడ్డాయి. జనాలకు, పోలీసులకూ మధ్య లెక్కలేనన్ని వీధి పోరాటాలు జరిగాయి. బస్సులు, ట్రాములు, కార్లు ధ్వంసం కావటంతో నగర ప్రజారవాణా వ్యవస్థ అధ్వాన మయింది. రెచ్చిపోయిన మూకలు ఆఫీసులు, మిల్లులు, ప్రభుత్వ ధాన్యం దుకాణాలను దగ్ధం చేశారు. ఎన్నో చోట్ల యూనియన్ జాక్ జెండా తగులబెట్టారు. మొత్తం పౌర పరిపాలన

బ్రిటిష్ సర్కారు అలజడిని అణచివేయటానికి సర్వ శక్తులూ ఒడ్డింది. ఇండియన్ ట్రూప్సను కల్లోలిత ప్రాంతాల్లో విధులనుంచి తప్పించారు. నౌకాదళ కమాండర్ ఇన్ చీఫ్ అడ్మిరల్ గాడ్ ఫ్రే దిల్లీ నుంచి పరుగున వచ్చి ముంబయిలో పరిస్థితిని స్వయంగా డీల్ చేశాడు. 'submit or perish' (లొంగండి లేదా చావండి) అని రేడియో ద్వారా రేటింగ్సుకు అల్టిమేటం ఇచ్చాడు. బలప్రదర్శన కోసం 19 ఎయిర్ ఫోర్స్ విమానాలు ముంబయి సిటీ, హార్బర్ల మీద చక్కర్లు కొట్టాయి. పన్నెండు పౌడర్ గన్లతో ఆర్టిలరీ రెజిమెంటు, ఎన్నో ఆర్మడ్ శకటాలు నగరానికి చేరుకున్నాయి. రాయల్ ఎయిర్ ఫోర్స్ బాంబర్ విమానాలు సీమ నుంచి శాంతాక్రుజ్ ఎయిర్ పోర్టుకు వచ్చాయి. మ్యూటినీర్లు ఒక ఆర్మడ్ డిస్ట్రాయర్‌ను సముద్రంలో నిలిపి దాని గన్లను గేట్ వే ఆఫ్ ఇండియా వైపు గురిపెట్టారు. వాళ్ళు ఫైర్ చేస్తే షిప్పును ముంచెయ్యమని సర్కారు ఆదేశించింది.

నావల్ రేటింగ్స్ తిరుగుబాటు వార్తలు పత్రికలూ, ఆలిండియా రేడియో ద్వారా దేశమంతటా విస్తృతంగా వ్యాప్తి అయ్యాయి. ముంబయిలో మొదలైన విప్లవం క్రమంగా ఇతర నౌకాస్థావరాలకూ పాకింది. కోల్‌కతాలో షోర్ ఎస్టాబ్లిష్‌మెంట్ HMIS Hooghlyలోని రేటింగ్సు ఫిబ్రవరి 22న మెరుపు సమ్మె మొదలెట్టారు. మద్రాసులో HMIS Adayar, విశాఖపట్నంలో HMIS Sonavati రేటింగ్సు సమ్మెలో కలిసి, త్రివర్ణపతాకం చేతపట్టి, ఇంక్విలాబ్ జిందాబాద్ నినాదం చేస్తూ వీధుల్లో ఊరేగారు. ఫిబ్రవరి 25న రేటింగ్సు మ్యూటినీకి సంఘీభావంగా మద్రాస్ నగరం అంతటా బంద్ జరిగింది.

మొత్తం 11 షోర్ ఎస్టాబ్లిష్‌మెంట్లలోనూ కలిపి 20వేల నేవీ రేటింగ్స్ సమ్మెలో చేరారు. అన్ని భవనాల నుంచి, నౌకల నుంచి యూనియన్ జాక్ జెండాలు లాగేశారు. 20వ తేదీ రాత్రికల్లా నేవీ యావత్తూ బాహాటంగా తిరగబడింది. ముంబయి, కరాచీ, మద్రాస్, విశాఖపట్నం, కోల్‌కతా, కొచ్చిన్, అండమాన్స్ రేవుల్లో 78 షిప్పులు, బ్రిటిష్ జెండాను పీకి త్రివర్ణపతాకం ఎగరేశాయి. పది షిప్పులు, రెండు షోర్ ఎస్టాబ్లిష్మెంట్లు మాత్రమే బ్రిటిషు వారి చేతుల్లో మిగిలాయి. సాయుధ బలగాలకు చెందిన ఇతర యూనిట్లకూ తిరుగుబాటు చప్పున వ్యాపించింది. ఫిబ్రవరి 25 కల్లా ముంబయి, మద్రాసులలో రాయల్ ఇండియన్ ఎయిర్ ఫోర్స్ సమ్మెలో చేరింది. కొన్ని రోజులపాటు ఎక్కడ చూసినా అల్లకల్లోలం.

"ఈ మొత్తం పరిణామాల్లో ఆందోళనకరమైన అంశం ఏమిటంటే అలా జరుగుతుందని మనకు ముందస్తుగా ఎలాంటి వార్నింగు లేకపోవటం! కాస్తలో తప్పిపోయింది గాని రేటింగ్సు కరాచీలోనూ స్వైరవిహారం చేసి బాంబేలో చేసినన్ని అఘాయిత్యాలు ఇక్కడా చేయగలిగేవారే. మన బలగాలను మనమే నమ్మలేని పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలన్నది కమాండర్ ఇన్ చీఫ్‌తో మీరు మాట్లాడాలి" అంటూ కరాచీ గవర్నర్ Sir E. Mudie 1946 ఫిబ్రవరి 26న వైస్‌రాయికి రహస్య లేఖ రాశాడు. అత్యంత విశ్వాసపాత్రులని పేరుపడ్డ ఆర్మీ వెటరన్లు కూడా తీవ్రవాద నేషనలిస్టు గ్రూపుల రహస్య సమావేశాలకు హాజరవుతున్నట్టు ప్రభుత్వానికి వేగులందాయి.

నేతాజీ సుభాస్ చంద్రబోస్ రగిలించిన జాతీయ స్ఫూర్తి నౌకా, వైమానిక దళాల నుంచి ఆంగ్ల సామ్రాజ్య ప్రాభవానికి వెన్నెముక అయిన ఆర్మీకీ అంటుకుంది. ఫిబ్రవరి 26న జబల్పూర్‌లోని సిగ్నల్ ట్రెయినింగ్ సెంటర్‌లో పనిచేసే రెండువేల మంది సిగ్నల్ కోర్ సైనికులు ముంబాయి నావల్ రేటింగ్సుపై కాల్పులకు నిరసనగా ఆకస్మిక సమ్మె

చేశారు. యూనిట్ నోటీసు బోర్డుల మీద జైహింద్ నినాదాలు రాశారు. మరునాడు సమ్మెదారులు ఆర్మీ యూనిఫాంలు ధరించి బ్రిటిష్ అధికారులు ఎంతగా వారించినా వినకుండా 'జైహింద్', 'ఇంక్విలాబ్ జిందాబాద్' అని నినదిస్తూ నగరవీధుల్లో కాంగ్రెస్, ముస్లిం లీగ్ జెండాలతో బ్రిటిష్ వ్యతిరేక ప్రదర్శన జరిపారు. ఇండియన్ సిగ్నల్స్ డిపో కమాండర్ అయిన లెఫ్టినెంట్ కల్నల్ ఆండర్సన్ అనే ఆంగ్లేయుడు ముందుకు కదిలితే కాల్చేస్తానని రైఫిల్ ఎక్కుపెడితే, సైనికులు ధైర్యంగా ఛాతి చూపించి కాల్చమన్నారు. విదేశీయుడు వెనకడుగు వేశాడు.

నగరవీధుల్లో పెరేడ్ చేశాక సైనికులు జబల్పూర్‌లోని తిలక్ భూమిలో పెద్ద బహిరంగ సభ పెట్టారు. నేతాజీ బోస్ చిత్రపటానికి మిలిటరీ సెల్యూట్ చేశారు. 'అందరం పుట్టింది బానిసలుగానే! అయినా మేము బానిసలుగా చావదలచలేదు. దేశ స్వాతంత్ర్యం కోసం మా చివరి రక్తపు బొట్టును చిందించటానికి సిద్ధంగా ఉన్నాం' అని ఒక సైనికుడు చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సైనికుల సమ్మెకు మద్దతుగా స్కూళ్ళు, కాలేజీలు, మార్కెట్లు స్వచ్ఛందంగా మూసేశారు.

ఇతర దేశాల్లో ఉన్న బ్రిటిష్ సైనిక బలగాల్లో ఇండియన్లదే పెద్ద సంఖ్య. ముంబయి నేవీలో పుట్టిన మ్యూటినీ వైరసు ప్రపంచంలో ప్రధానమైన ట్రబుల్ స్పాట్లయిన బర్మా, హాంగ్‌కాంగ్, మలయా, ఈజిప్టు, ఇరాక్, ఇండోనీసియా,



సిరియాలకు కూడా పాకి అక్కడి ఇండియన్ ట్రూప్సు కూడా తిరగబడితే బ్రిటిష సామ్రాజ్యం పరువు ఏమి కాను? అని తెల్లదొరలు తలలు పట్టుకున్నారు. ఢిల్లీ సహా ఏడు నగరాలను తిరగబడ్డ సైనికులు వశపరచుకోగలిగిన 1857 విప్లవం గుర్తుకొచ్చి తమ ముందు గతి ఏమిటా? అని బ్రిటిష్ సామ్రాజ్యం గాబరాపడింది,

"Events of the past few days show that the days of the British rule in India are numbered. When the organised forces in India have defied orders, the British Raj must realise that in addition to the civilian population, the very armed forces on which it had relied in the past were no longer reliable." (ఇండియాలో బ్రిటిష్ పరిపాలనకు రోజులు దగ్గరపడ్డాయని ఇటీవలి ఘటనలను బట్టి అర్థమవుతుంది. సంఘటిత సైనిక దళాలే ఆజ్ఞలను ధిక్కరించాయంటే ఇంతకాలమూ తాము ఆధారపడిన సాయుధ బలగాల మీద ఇంకేమాత్రం ఆధారపడటానికి వీల్లేదని బ్రిటిష్ రాజ్ గ్రహించాలి)

– అని ఇండిపెండెంట్ లేబర్ పార్టీ పొలిటికల్ సెక్రెటరీ ఫెన్నర్ బ్రాక్వే ప్రతిపక్షంలో ఉన్నాడు కాబట్టి లండన్‌లో పైకి అనేశాడు.

బ్రిటిష్ సర్కారు మనసులో గుబులూ అదే! కళ్ళు మూసినా తెరిచినా వారికి 1857 పీడకలే!!

మిగతా వచ్చేవారం




# 'హిజాబ్' రగడకు ఆజ్యం పోస్తున్న 'రాజకీయాలు'

మతాన్ని ప్రాథమిక హక్కుగా, 'విశ్వాసం'గా భారత రాజ్యాంగం గుర్తించింది. అందుచేతనే రాజ్యాంగంలోని 25–28 అధికరణల్లో మత హక్కును కల్పించింది. విచిత్రమేమంటే మన రాజ్యాంగం 'మతాన్ని' లేదా 'మతానికి సంబంధించి అంశాలను' నిర్వచించ లేదు. ఈ పదాలకు న్యాయపరమైన అర్థాలను వివరించే బాధ్యతను సుప్రీంకోర్టుకే వదిలేసింది. మతం అంటే జర్మనీకి చెందిన తత్త్వవేత్త ఇమాన్యుయెల్ కాంట్ నిర్వచనం ప్రకారం, 'మనం నిర్వర్తించాల్సి విధులను దివ్య ఆదేశాలుగా గుర్తించడం'. అమెరికా సామాజికవేత్త మిల్టన్ యింగర్ ఇచ్చిన నిర్వచనం, 'నిత్యజీవితంలో ఒక సమూహానికి చెందిన మానవులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను అధిగమించేందుకు అనుసరించే విశ్వాసాల వ్యవస్థ'. మనదేశంలో మతాలకు అనుగుణంగా చట్టాలున్నాయి! కానీ మతాలకతీతంగా ఉమ్మడి సివిల్ కోడ్ లేదు! అది అమల్లో ఉంటేనే కొన్ని సున్నిత సమస్యలకు పరిష్కారం సాధ్యం. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అమల్లోకి తీసుకొని రావాలని చూస్తున్న 'యూనిఫామ్ సివిల్ కోడ్' గోవా రాష్ట్రంలో మాత్రమే 'గోవా సివిల్ కోడ్' పేరుతో ప్రస్తుతం అమల్లో ఉంది. అది పోర్చుగీసువారి సివిల్ కోడ్. 1961లో గోవా మనదేశంలో విలీనమైన దగ్గరినుంచి అదే సివిల్ కోడ్ అక్కడ అమలవుతోంది.

దేశంలో 'యూనిఫామ్ సివిల్ కోడ్' లేక పోవడం వల్ల ఎటువంటి సమస్యలు ఉత్పన్న మవుతాయో చెప్పడానికి కర్ణాటకలో ప్రస్తుతం కొనసాగుతున్న 'హిజాబ్' వివాదం గొప్ప ఉదాహరణ. గతంలో మనదేశంలో ఇటువంటి వివాదాలు ఏర్పడలేదని కాదు. ఒక వివాదాన్ని ప్రారంభంలోనే పరిష్కరించకపోవడం వల్ల ఎప్పటికప్పుడు కొత్తరూపంలో ఇవి సాక్షాత్కరి స్తుంటాయి. విచిత్రమేమంటే కులాతీత, మతాతీత రాజ్యాంగం కలిగిన దేశమని మనం ఎంతగా గొప్పలు చెప్పుకున్నప్పటికీ, ఈ రెండు అంశాలే మనదేశాన్ని ఎప్పటికప్పుడు ఇబ్బందుల్లోకి నెడుతుండటం విషాదం. మతాలు, కులాల మధ్య సామరస్యం లేనప్పుడు చిన్న కారణం చాలు, పెద్ద ఎత్తున చిచ్చురేగడానికి! ఈ విధంగా రావణకాష్టం రగిలించడానికి దుర్మార్గపు శక్తులు ఎప్పుడూ కాచుకు కూర్చునే ఉంటాయి. ఇప్పుడు 'హిజాబ్' అనే ఒక చిన్న సమస్య కర్ణాటక రాష్ట్రాన్ని కుదిపేస్తోంది.




**వివాదం ప్రారంభం**

ఇప్పటి వివాదం డిసెంబర్ 31న ఉడిపిలోని ప్రభుత్వం పి.యు. బాలికల కళాశాలలో ఆరుగురు విద్యార్థినులు హిజాబ్‌లు ధరించి తరగతులకు హాజరవుతామని డిమాండ్ చేయడంతో మొదలైంది. ప్రవేశాల సమయంలో కళాశాల నియమ నిబంధనల గురించి చెప్పినప్పుడు అంగీకరించి, తీరా ఇప్పుడు ఈవిధంగా డిమాండ్ చేయడ మేంటంటూ, కళాశాల యాజమాన్యం జనవరి 1వ తేదీన సమావేశం ఏర్పాటుచేసి, హిజాబ్ ధరించి వచ్చే వారిని కళాశాలలోకి అనుమతించకూడదని నిర్ణయించింది. కానీ సమస్య అంతటితో సమసి పోలేదు. జనవరి 13న ఉడిపి పి.యు. బాలికల కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు తమను హిజాబ్ ధరించడానికి అనుమతిస్తేనే తరగతులకు హాజరవుతామని స్పష్టం చేశారు. పరిస్థితిని గమనించి హిజాబ్ సమస్యకు కళాశాల యాజమాన్యం జనవరి 19న ఒక పరిష్కారాన్ని సూచించింది. దీని ప్రకారం విద్యార్థులు హిజాబ్ ధరించి కళాశాలకు రావచ్చు. కాకపోతే తరగతి గదిలోకి టీచర్ ప్రవేశించగానే వాటిని తీసివేయాలి. ఇది అంగీకారయోగ్యం కాకపోతే ప్రభుత్వ ఆదేశాలు వచ్చేవరకు వేచి ఉండాలి. ఇదిలావుండగా జనవరి 25న కర్ణాటక ప్రభుత్వం 'యూనిఫామ్', 'డ్రెస్‌కోడ్'పై ఒక నిపుణుల కమిటీని నియమించింది. ప్యానల్ తుది నిర్ణయం తీసుకునేవరకు 'యథాతథ స్థితి'ని కొనసాగించాలని ఉడిపి కళాశాలను ఆదేశించింది. జనవరి 28న ఉడిపి పి.యు. కళాశాల బెటర్‌మెంట్ కమిటీ హిజాబ్ సమస్యకు పరిష్కారం కనుగొనాలన్న ఉద్దేశంతో ముస్లిం నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులతో చర్చలు ప్రారంభించారు. కానీ 'క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (సోషల్ డెమొక్రటిక్ పార్టీ అనుబంధ విద్యార్థి సంస్థ) మాత్రం విద్యార్థినులకే మద్దతు ఇస్తామని తేల్చి చెప్పటడంతో సమస్య పీటముడిపడింది.

ఇదిలావుండగా జనవరి 31న ప్రభుత్వ పి.యు. కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు హైకోర్టును ఆశ్రయించారు. కళాశాల క్యాంపస్‌లో హిజాబ్ ధరించడంతో సహా తప్పనిసరి మత విశ్వాసాలను అనుసరించే ప్రాథమిక హక్కు తమకు ఉన్నదంటూ ప్రకటించాలన్నది ఈ పిటిషన్ సారాంశం. దీంతో మరునాడు అంటే ఫిబ్రవరి 1న ఈ విద్యార్థినులు తరగతులకు హాజరు కావడానికి అనుమతి లభించలేదు. ఈ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ ఎస్. దీక్షిత్, కేసు విచారణను మరో విస్తృత ధర్మాసనానికి అప్పగించాలని ఫిబ్రవరి 9న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సిఫారసు చేశారు.

**కర్ణాటక ప్రభుత్వ వాదన**

హిజాబ్ ధరించడం ఇస్లాం మతాచారం ప్రకారం తప్పనిసరి కాదని, కర్ణాటక ప్రభుత్వం వాదిస్తోంది. అంతేకాదు ప్రాథమిక హక్కులపై అవసర మనుకున్నప్పుడు పరిమితులు విధిస్తూ ఆదేశాలు జారీచేసే అవకాశం తనకు ఉన్నదని కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కర్ణాటక విద్యాచట్టం సెక్షన్ 133(2)-1983 ప్రకారం యూనిఫామ్ ధరించడంపై ఆదేశాలు జారీచేసే అధికారం ఉన్నదని కూడా పేర్కొంటున్నది. గతంలో ఇటువంటి కేసుల్లోనే కోర్టులు ఇచ్చిన తీర్పులు పరిశీలించవచ్చు. స్టూడెంట్ పోలీస్ కేడెట్ (ఎస్‌పిసి) ప్రాజెక్టుకు సంబంధించి విద్యార్థినులు తప్పనిసరిగా నిర్దేశించిన యూనిఫామ్‌నే ధరించాలని కేరళ ప్రభుత్వం గతంలో ఆదేశించింది. దీన్ని సవాలు చేస్తూ కుట్టియాడిలోని ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న రిజా నహాన్ అనే విద్యార్థిని రాజ్యాంగం లోని 25(1) అధికరణం తమకు హిజాబ్ ధరించే హక్కును కల్పిస్తున్నదంటూ ఆ రాష్ట్ర హైకోర్టును ఆశ్రయిం చినప్పుడు కోర్టు... ప్రభుత్వానికే మతపరమైన తన సమస్యను నివేదించమని కోరింది. ఆమె తిరిగి ప్రభుత్వాన్ని ఆశ్రయించగా సెక్యులరిజం పాటించడానికి యూనిఫామ్ ధరించాల్సిందేనని ఆదేశించింది. యువత అభివృద్ధికి, భవిష్యత్తులో చట్టాన్ని గౌరవించడం, క్రమశిక్షణతో మెలగడం, నిస్సహాయులకు చేయూతనందించడం వంటి అంశాల్లో పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు తగిన శిక్షణ ఇచ్చే కార్యక్రమం ఇది. అదేవిధంగా కేరళకు చెందిన క్రీస్తు నగర్ సీనియర్ సెకండరీ పాఠశాల ఒక సి.ఎం.ఐ. విద్యాసంస్థ. ఈ పాఠశాలకు యూనిఫామ్ ఉంది. అయితే అక్కడే చదువుతున్న ముస్లిం విద్యార్థినులు దీనికి వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించారు. ఇదే ఫాతిమా తస్నీమ్ వర్సెస్ కేరళ స్టేట్ కేసు (2018)గా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ కేరళ హైకోర్టు 'ఒక ప్రైవేటు ఎయిడెడ్ విద్యాసంస్థలో నిర్దేశిత డ్రెస్‌కోడ్ (యూనిఫామ్) అమల్లో ఉన్నప్పుడు హిజాబ్ ధరించడాన్ని తిరస్కరించవచ్చునని, ఒకవేళ సంస్థకు అటువంటి స్వేచ్ఛ లేనట్లయితే సంస్థ నిర్వహణ కష్టమవుతుందని' స్పష్టం చేసింది. అంటే ఇక్కడ డ్రెస్‌కోడ్ గురించి వ్యక్తిగతమైన విశ్వాసాలు, నమ్మకాలు ఉండటంలో స్వేచ్ఛ ఉన్నవిధంగానే ఒక సంస్థకు నిర్వహణ విషయం కూడా ఒక ప్రాథమిక హక్కుగా పేర్కొనడం గమనార్హం.

**వేరే ప్రాంతాలకు వ్యాప్తి**

కాగా జనవరి 6న 'పాంపి కాలేజ్ ఆఫ్ అయికల' వారు కళాశాలలోకి కేవలం యూనిఫాం ధరించిన వారిని మాత్రమే అనుమతించాలని నిర్ణయించారు. ఫిబ్రవరి 2న భద్రావతిలోని సర్ సి.వి. ప్రభుత్వ కళాశాలలో హిజాబ్ ధరించిన

జనవరి 31న ప్రభుత్వ పి.యు. కళాశాలకు చెందిన ఆరుగురు విద్యార్థినులు హైకోర్టును ఆశ్రయించారు. కళాశాల క్యాంపస్‌లో హిజాబ్ ధరించడంతో సహా తప్పనిసరి మత విశ్వాసాలను అనుసరించే ప్రాథమిక హక్కు తమకు ఉన్నదంటూ ప్రకటించాలన్నది ఈ పిటిషన్ సారాంశం. దీంతో మరునాడు అంటే ఫిబ్రవరి 1న ఈ విద్యార్థినులు తరగతులకు హాజరు కావడానికి అనుమతి లభించలేదు. ఈ కేసును విచారించిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కృష్ణ ఎస్. దీక్షిత్, కేసు విచారణను మరో విస్తృత ధర్మాసనానికి అప్పగించాలని ఫిబ్రవరి 9న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తికి సిఫారసు చేశారు.




విద్యార్థినులకు వ్యతిరేకంగా కొందరు విద్యార్థులు నిరసనలు తెలిపారు. ఫిబ్రవరి 3న కుందాపూర్ జూనియర్ కళాశాలలో 28 మంది ముస్లిం విద్యార్థులు హిజాబ్ ధరించారన్న కారణంగా తరగతులకు అనుమతించకపోవడంతో వివాదం ఒక్కసారి రాజుకుంది. ఇది భండార్కర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ తర్వాత ప్రభుత్వ పి.యు. కళాశాలకు పాకింది. ఇదిలావుండగా హిజాబ్‌ను సమర్థిస్తున్న వారికి పోటీగా ఫిబ్రవరి 8న ఉడిపిలోని మహాత్మా గాంధీ మెమోరియల్ కళాశాలకు చెందిన కొందరు విద్యార్థులు కాషాయ కండువాలు ధరించి రావడంతో సమస్య కొత్త మలుపు తీసుకుంది. విద్యా సంస్థలను ఫిబ్రవరి 9వ తేదీనుంచి మూడు రోజులపాటు మూసివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసే వరకు పరిస్థితులు వెళ్లాయి.

**రాజకీయాల క్రీనీడ**

ఈ గొడవలన్నింటికీ వెనుక సోషల్ డెమోక్రటిక్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం 'క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా' (సి.ఎఫ్.ఐ) ప్రధాన కారణంగా చెబుతున్నారు. ఎంతో కాలంగా కర్ణాటకలోని మలనాడు ప్రాంతంలో ఏ.బి.వి.పి. బలీయంగా ఉంది. సి.ఎఫ్.ఐ. క్రమంగా తన పలుకుబడిని విద్యాసంస్థల్లో పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో ఈ గొడవలు విస్తృతమవుతున్నాయని చెబుతున్నారు. సి.ఎఫ్.ఐ. బలం పెరిగితే సోషల్ డెమోక్రటిక్ పార్టీ సహజంగానే ఆధిపత్యం వహించవచ్చు. ఈ పోరాటంలో ప్రస్తుతం విద్యార్థులు బలవుతున్నారు. విద్యార్థుల్ని ఏదో విధంగా రెచ్చగొడితే విద్యాసంస్థల్లో ప్రాబల్యాన్ని బాగా విస్తరించుకోవచ్చునన్నది కొన్ని రాజకీయ పార్టీల్లో నెలకొన్న 'సంప్రదాయిక' అభిప్రాయం. ఒక తరం, ఒకానొక సమస్యతో ఇబ్బంది పడినప్పుడు, దానికి తనతోనే ముగింపు పలకాలి, అంతేకాని కింది తరానికి బదలాయించరాదు. అట్లా చేస్తే సమస్య రావణకాష్ట మవుతుంది. ప్రస్తుత హిజాబ్ సమస్య ఆ కోవకు చెందిందే. అమాయకులైన విద్యార్థుల్లో విషబీజాలు నాటడానికి కారణమవుతోంది. ఆఖరికి మలాలా యూసుఫ్ జాయ్ కూడా హిజాబ్‌కు అనుకూలంగా ప్రకటించే స్థాయికి ఇది చేరుకుంది.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

**పాక్ నాయకుల దిగజారుడుతనం**

పొరుగుదేశం పాకిస్తాన్ రాజకీయనేతలు సరేసరి. పాక్ మంత్రులు షా మహమ్మద్ ఖురేషి, చౌదరీ ఫవాద్ హుస్సేన్‌లు కూడా హిజాబ్ వివాదం గురించి మాట్లాడటం విచిత్రం! తమ దేశ దుస్థితి ఎంతమాత్రం పట్టని వీరు మనదేశంలోని ఒక రాష్ట్రంలో నెలకొన్న చిన్న వివాదంపై గొంతెత్తడానికి వెనుకాడకపోవడం వీరి దుర్నీతికి నిదర్శనం. వీటన్నింటిపై కేంద్ర మైనారిటీ వ్యవహారాల మంత్రి ముక్తార్ అబ్బాస్ నక్వీ మాట్లాడుతూ ఏదోవిధంగా ఈ చిన్న సమస్యకు 'మతం' రంగు పులమడమే లక్ష్యంగా కొన్ని శక్తులు పనిచే స్తున్నాయని చెప్పడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదు. మైనారిటీల విషయంలో 'నేరాలకు పాల్పడే అటవిక' దేశం, మత సామరస్యాన్ని పాటించే భారత్‌పై అభాండాలు వేయడం తగదని హెచ్చరించారు. ప్రపంచంలో ప్రతి పదిమంది ముస్లింలలో ఒకరు మనదేశంలోనే నివసిస్తున్నారు. దేశంలో ప్రస్తుతం 50వేల మదరసాలు మరో 50వేల మైనారిటీ విద్యాసంస్థలు పనిచేస్తున్నాయి. మరి అదే పాకిస్తాన్‌లో మొదట 1288 దేవాలయాలుండగా మరి ఇప్పుడు కేవలం 31కి పరిమితమయ్యాయి. మైనారిటీలపైన పాక్ అనుసరిస్తున్న వైఖరికి దీనికంటే పెద్ద ఉదాహరణ అక్కరలేదు. దేశ విభజన సమయంలో 23శాతం ఉన్న హిందువుల జనాభా, ఇప్పుడు మూడు శాతాని కంటే తక్కువకు పడిపోయింది. ఇటువంటి నిజాలు పాక్ 'గురివింద'లకు తెలియవు. విచిత్రమేమంటే, మైనారిటీల చేతుల్లో మెజారిటీలు ఇబ్బందులు పడుతున్న దేశం బహుశా ప్రపంచంలో భారత్ మాత్రమే నేమో! ఏవిధమైన ఇబ్బందులు లేకుండా సంతోషంగా ఆనందంగా మైనారిటీలు జీవిస్తున్న దేశం కూడా భారత్ మాత్రమే! ఈ సత్యాన్ని మనదేశంలోని కుహనా సెక్యులరిస్టులు గుర్తించాలి. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరగనున్న తరుణంలో కర్ణాటక పరిణామాలు దేశీయంగా ఇటువంటి సెక్యులర్ 'మేతావులకు' ఎక్కడలేని ఉత్సాహం కలిగించడం సహజం.

**గ్రేట్ గ్రాండ్ ఓల్డ్ పార్టీ ఎంట్రీ**

నిండా మునిగిన "గ్రాండ్ ఓల్డ్ పార్టీ" అగ్రనేత రాహుల్ గాంధీ ఒక్కసారి ఒళ్లు విదిల్చుకొని సహాయకులు రాసిన విమర్శలు చేసి తన మామూలు ధోరణిలోకి వెళ్లిపోతారు. ఇక ఆ పార్టీ జనరల్ సెక్రటరీ రణదీప్ సింగ్ సుర్జేవాలా రాష్ట్ర విద్యార్థి నేతల పేరుతో విడుదల చేసిన లేఖలో 'భాజపా ప్రభుత్వ' స్వార్థ పూరిత వైఖరే విద్యార్థుల్లో ఐక్యతను దెబ్బతినడానికి కారణమంటూ ప్రస్తుత గందర గోళంలో తన పార్టీ తరపున 'ఆజ్యం' పోయడానికి యత్నించారు. సమస్య మూలం క్యాంపస్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంస్థలో ఉన్నప్పటికీ 'ఆత్మసాక్షి'ని తొక్కిపట్టి 'బుజ్జగింపు', 'రెచ్చగొట్టే' ధోరణులు అవలంబించడం ఆ పార్టీకే చెల్లింది. విద్యాసంస్థల్లో కుల, మత అసమానతలు లేకుండా ఉండేందుకు ఉద్దేశించిన 'యూనిఫామ్' విషయం మరుగునపడి, హిజాబ్ ధరించాలా వద్దా? వంటి అంశాలపై అనవసర చర్చలు లేవనెత్తి, 'మతం రంగు' పులిమే రాజకీయాలకు స్వస్తి పలకకపోతే దేశ పురోభివృద్ధి ఎలా సాధ్యం? ఏ చిన్న సాకు దొరికినా 'హింస'ను రెచ్చగొట్టే రాజకీయ పార్టీల వైఖరి మారనంతవరకు దేశం సామాజిక, ఆర్థికాభివృద్ధి సాధించడం కష్టం. ★

హిందూ పంచాంగాన్ని అనుసరించి 'విజయ ఏకాదశి' రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ద్వితీయ సర్ సంఘచాలక్ పరమ పూజనీయ శ్రీ గురూజీ (మాధవరావ్ సదాశివ గోల్వాల్కర్) జన్మదినం (ఇంగ్లీష్ క్యాలెండర్ ప్రకారం ఫిబ్రవరి 19, 1906). హైందవ సంప్రదాయంలో ఈ 'విజయ ఏకాదశి'కి అత్యంత ప్రాముఖ్యం ఉంది. పౌరాణిక కథల ప్రకారం రావణుడిపై విజయం సాధించటానికి శ్రీరాముడు విజయ ఏకాదశి వ్రతం చేశాడు. ఇంతటి పవిత్రమైన విజయ ఏకాదశినాడే గురూజీ జన్మించారు. తొలుదొల్త ఆ మహా పురుషునికి వినమ్రంగా నమస్కరిస్తున్నాను.

గురూజీ ఒక యతి. యతి సంప్రదాయాన్ని అనుసరిస్తూ తన వ్యక్తిగత జీవితంలో ఎలాం కీర్తి ప్రతిష్టలకోసం ఆయన పాకులాడలేదు. యతులు స్వయంగా తమకు తామే శ్రాద్ధం పెట్టుకుంటారు. గురూజీ అదేవిధంగా చేశారు. విజయాన్ని సాధించటానికే ఆయన జన్మించారు. కనుక ఎవరిమీద ఎవరు విజయం సాధించారనే విషయమై విశ్లేషించాలి. హిందూ సంస్కృతి, హిందూ తత్త్వశాస్త్రం, హిందూ జీవనశైలి కోసం విజయాన్ని సాధించి పెట్టేందుకే గురూజీ జన్మించారు. సర్ సంఘచాలక్‌గా 33 సంవత్సరాల పాటు ఆయన సంపూర్ణ దేశ పర్యటన చేశారు. స్వయంసేవకులను, సమాజాన్ని జాగృత పరుస్తూ వందలాది ప్రసంగాలు చేశారు.

# సంఘర్షణలకు సమాధా

'మనమంతా హిందువులం, హిందూ అంటే ఏమిటి?', 'మన వారసత్వపు ఆలోచనా ధోరణి ఏమిటి?', 'మన జీవనశైలి ఎలా ఉంది?' దీన్ని ఎందుకు ఆచరించాలి? లాంటి అంశాల గూర్చి సూటిగా, స్పష్టంగా, సరళమైన తార్కిక భాషలో విడమర్చి, ఉదాహరణలిస్తూ తన ప్రసంగాల ద్వారా ఆయన సమాజాన్ని జాగృత పరిచారు. ఇదంతా ఆయన ఎందుకు చేయాల్సి వచ్చింది? దీనికో కారణముంది, తన ఆత్మని విస్మరించిన, మరచి పోయిన హిందూ సమాజానికి హిందూ సామర్థ్యం, శక్తి ఎంత గొప్పవో గుర్తుచేస్తూ హిందూ సమాజపు శక్తి సామర్థ్యాల ఆధారంగానే హిందూ సమాజానికి విజయాన్ని సాధించి పెట్టాలనేది ఆయన సంకల్పం. వేల సంవత్సరాలపాటు దాస్యంలో మగ్గిపోయిన హిందూ సమాజానికి శక్తి క్షీణించింది. నక్కల గుంపులో పెరిగిన సింహం పిల్లలు తమని తాము నక్కలుగానే భావించసాగాయి. మీరు నక్కలు కాదు, మీరంతా సింహాలు అనే విషయాన్ని హిందూ సమాజానికి గుర్తుచేస్తూ జాగృతపరచే బాధ్యత స్వీకరించి గురూజీ సఫలమయ్యారు. 'హిందూ సమాజ జాగృతి యజ్ఞం' చేశారు గురూజీ.

హిందూ సమాజాన్ని జాగృతపరచే కార్యం ఒకవైపు నిర్విఘ్నంగా కొనసాగుతుంటే మరోవైపు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకశక్తులు అదేపనిగా బురద చల్లే పని పెట్టుకున్నాయి. తమ తమ ధోరణిలో ఆర్ఎస్ఎస్ కార్యాన్ని విమర్శించసాగాయి. గురూజీ వ్యాఖ్యలను వక్రీకరించడం మొదలుపెట్టాయి. ముస్లిములకు, ఎస్సీలకు, క్రైస్తవులకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకమని విపరీత ధోరణిలో దుష్ప్రచారం చేస్తూ ఈ శక్తులు పుస్తకాలు, కరపత్రాలు ప్రచురించాయి. ఈ వ్యతిరేక శక్తులు ప్రచురించిన రచనలన్నిటినీ 'వికృత సాహిత్యం'గా పరిగణించాలి. అయితే ఆర్ఎస్ఎస్ వ్యతిరేక శక్తులు రూపొందించిన ఈ వికృత సాహిత్యాన్ని ప్రజలు క్రమంగా ఛీ కొడుతున్నారు.

ఆర్ఎస్ఎస్ వ్యతిరేకశక్తులు చేసే దుష్ప్రచారాన్ని గురూజీ ఎన్నడూ ఖాతరు చేయలేదు, పట్టించుకోలేదు. ఆయన హిందుత్వాన్ని ఔపోసన పట్టిన రుషి. ఆ హిందుత్వ జ్ఞానాన్నే గురూజీ జనానికి పంచిపెట్టారు. హిందుత్వ జ్ఞానం శాశ్వతం, సత్యం అయినందువల్ల ఈ జ్ఞానాన్ని అజ్ఞానంతో ఆక్షేపించేవారు మెల్లమెల్లగా అర్థహీనులవుతున్నారు.



**రమేశ్ పతంగే**
కాలమిస్ట్, ఆర్ఎస్ఎస్ సిద్ధాంతకర్త

మనమెందుకు హిందూ సంఘటన చేస్తున్నాం? దీని లక్ష్యమేమిటి? అనే విషయాల గూర్చి గురూజీ విస్పష్టంగా ప్రస్తావించారు. ఈ విషయాలను ఆయన సమాజ సమక్షంలో పెట్టిన రోజుల్లోనే ప్రపంచంలోని పలు కొత్త దేశాలు అవతరించాయి. ఈ దేశాలు కేవలం తమ స్వప్రయోజనాలు, స్వార్థం మాత్రమే చూసుకునేవి. ఎక్కడైతే స్వార్థం, స్వప్రయోజనాల కోసం పెనుగులాడే ధోరణి ఉంటుందో అక్కడ అశాంతి – అలజడి మరింత తీవ్రమవుతుంది. ఈ కారణంగానే మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది. దానికన్నా మరింత భయంకరంగా రెండవ ప్రపంచ యుద్ధం జరిగింది. ప్రపంచంలో ఇప్పుడు మూడవ ప్రపంచ యుద్ధం జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. అణుబాంబు సృష్టించిన విధ్వంసాన్ని ప్రపంచం చూసింది. ఒకవేళ మూడవ ప్రపంచ యుద్ధమనేది జరిగితే, ఇందులో కూడా అణుబాంబులను ప్రయోగిస్తే పెద్ద ఎత్తున మానవజాతి వినాశనం జరుగుతుంది. ఈ విషయాన్ని విస్పష్టంగా చెప్పారు గురూజీ.

ఈ సందర్భంలోనే కమ్యూనిస్టులు తమ ఆలోచనా ధోరణిని ప్రపంచం ముందుపెట్టారు. మానవజాతి ఒక్కటే, దాని సుఖమయ జీవితాన్ని గూర్చి ఆలోచిం చాలి. జాతీయవాదమనేది ఒక సంకుచిత భావన. ఆ భావన సంఘర్షణలకు జన్మనిస్తుంది, కనుక జాతీయవాద భావనను విడనాడాలి. ఈ కమ్యూనిస్టు ఆలోచనా ధోరణి జాతీయవాదాన్ని హంతకుడిగా చూపుతూనే, జాతీయవాదులుగా కాకుండా అంతర్జాతీయవాదులుగా మారాలి అని పై పై మాటలు చెబుతుంది. ఆ మాటకొస్తే మన దగ్గర కూడా 'జై జగత్' నినాదం ఇచ్చారు. మనం విశ్వమానవులుగా రూపాంతరించాలనీ, హిందూ, ముస్లిం, క్రిస్టియన్లుగా కాదనీ మానవీయ విలువలు, మానవాధికారాలు గొప్పవని, మన నిబద్ధత వాటిపట్ల ఉండాలని కమ్యూనిస్టులు చెప్పారు.

ఉదాత్తమైన ఆలోచనలు వినసొంపుగా ఉంటాయి. కానీ వీటిని అమల్లోకి తేవటం ఎలాగా? అందుకు ఎలాంటి మార్గాన్ని అవలంబించాలి? ఈ ప్రశ్నలకి ఏ ఇజం (ఆలోచన) వాడైనా తమ తమ ఇజాలకు అనుగుణంగా జవాబులిస్తారు. సైన్యాన్ని రద్దు చేయాలని గాంధీ వాదులంటారు. ప్రజలందరినీ ముసల్మాన్లుగా మార్చేయాలని ఇస్లాంకు చెందిన ముల్లాలంటారు. ప్రజలంతా బాప్టిజమ్ తీసుకోవాలని క్రైస్తవులంటారు. ప్రజలంతా కమ్యూనిస్టులుగా మారాలని కమ్యూనిస్ట్ అంటాడు. ఇలా ప్రతి



# ానం – హిందూ చింతన

ఇజం వాడు తమ తమ ఇజాలను ప్రపంచ ప్రజల నెత్తిన రుద్దే ప్రయత్నం చేస్తున్నారు.

సుదూర గతం వరకు అక్కరలేదు. రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక ప్రచ్ఛన్నయుద్ధం (కోల్డ్ వార్) మొదలైంది. కమ్యూనిస్టులు, ప్రజాస్వామిక క్రిస్టియన్ కూటమిగా ప్రపంచ విభజన జరిగింది. తమ తమ జీవనశైలులను ప్రపంచం మీద బలవంతంగా రుద్దే ప్రయత్నాలు ఇరువైపుల నుండి ముమ్మరంగా సాగాయి. కొత్త కొత్త సంహారక శస్త్రాల నిర్మాణం / తయారీ కూడా జరిగింది. నేలమీద, నీళ్ల మీద, ఆకాశంమీద, అంతరిక్షంమీద నుంచి కూడా యుద్ధాలు చేసేందుకు ప్రయత్నాలు మొదలెట్టారు. మానవులంతా ఒక్కటే, ప్రపంచంలో సుఖశాంతులు నెలకొనాలంటూ ప్రవచించిన కుహనావాదులే తమ తమ సిద్ధాంతాలను బొందలో పాతిపెట్టేశారు. ఈ కుహనావాదుల ధోరణితో ప్రపంచంలో నెలకొన్న స్థితిని గురూజీ తనదైన భాషా శైలిలో స్పష్టంగా ఈ విధంగా ప్రస్తావించారు.

'ఇలాంటి సంఘర్షణమయ, సంహారక ధోరణి నుండి ప్రపంచాన్ని గట్టెక్కించేది హిందూ ఆలోచనా ధోరణి మాత్రమే! ఎందుకంటే హిందూ ఆలోచనా ధోరణి మానవుని గురించి పరిపూర్ణంగా ఆలోచి స్తుంది, వివేచిస్తుంది. కేవలం మానవుని గూర్చే కాదు, చిన్న చిన్న జీవజాలమే కాదు సంపూర్ణ ప్రాణికోటి గూర్చి ఆలోచిస్తుంది. 'సర్వే భవంతు సుఖినః, సర్వే సంతు నిరామయాః సర్వే భద్రాణి పశ్యన్తు మా కశ్చిత్ దుఃఖ భాగ్భవేత్' అని కదా మన ప్రార్థన. పశ్చిమ దేశాల వారి ఆలోచన పలువురికి పలు సుఖాలు అన్నంత వరకూ వచ్చి ఆగిపోతుంది. కానీ మనం, సమస్త విశ్వ శ్రేయస్సుని కాంక్షిస్తూ ప్రార్థిస్తాం. సంత్ జ్ఞానదేవ్ ప్రార్థన 'పసాయదాన్'ని దీనికి పరమోత్కృష్ట మైన ఉదాహరణ అని గురూజీ చెబుతారు.

పలువురికి పలు సుఖాలు అనే పడమటి దేశాల ఆలోచనా ధోరణిలో సుఖం అంటే ఏమిటని గురూజీ ప్రశ్నిస్తారు. పడమటి దేశాల వారి జీవన విధానం వ్యక్తిగత సుఖాలకు అధిక ప్రాధాన్యమిస్తోంది, ఇంద్రియాలకు ఏవైతే ఇష్టాన్ని కలిగిస్తాయో వాటినే సుఖాలుగా భావిస్తారు వారు. ఇంద్రియ సుఖాలను కలిగించే సాధనాలను తయారుచేయడం, వీటి తయారీకోసం చిన్న చిన్న దేశాల సంపదను కొల్లగొట్టేందుకు కుట్రలు చేయటం, పెట్టుబడులు పెట్టే నెపంతో కబ్జాచేయటం వంటి వాటికి ఈ పడమటి దేశాల వారి ఆలోచనా ధోరణే జన్మనిచ్చింది. స్వంత సుఖాల కోసం ఇతర దేశాలను లూటీ చేయడమనేది రాక్షసులు అవలంబించే మార్గం. రాక్షస గుణాలు ఎలా వుంటాయో భగవద్గీతలో శ్రీకృష్ణ భగవానుడు వర్ణించాడని గుర్తుచేశారు గురూజీ. సాధనా సంపత్తులను కబ్జా చేయడానికి పెట్టే పరుగు కారణం గానే ప్రథమ, ద్వితీయ ప్రపంచ మహాయుద్ధాలు జరిగాయి, ప్రచ్ఛన్నయుద్ధం దీనికోసమే. కానీ మన మార్గం అది కాదని గురూజీ చెప్పారు.

మరి, మన మార్గం ఏమిటన్న విషయాన్ని గురూజీ చెబుతూ ఇలా పేర్కొన్నారు – 'సంపూర్ణ మానవజాతికి సుఖసంతోషాలు కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తారు, ఈ మేరకు మన పూర్వీకులు చైనా, జపాన్‌లే కాకుండా అమెరికా దాకా కూడా వెళ్లారు. దక్షిణ ఆసియా ప్రాంత ప్రజలను మన పూర్వీకులు సంస్కారవంతులుగా తీర్చిదిద్దారు. వారికి మానవ ధర్మాన్ని నేర్పారు. అంతేగానీ వారిని ఎంతమాత్రం దోచుకోలేదు. ఈ కారణంగానే మానవజాతిలోని పలు సమూహాలకు భారత్ పట్ల ఆకర్షణ, గౌరవం ఉన్నాయి. భారత్ పవిత్ర భూమి అనే భావనతో వారంతా ఇవాల్టికీ ప్రేమగా చూస్తున్నారు' అని.

ఇలాంటి మహోన్నత వారసత్వాన్ని మనం కాపాడుకోవాలి, భద్రంగా చూసుకోవాలి, సమృద్ధి పరచుకోవాలి. ఇది భౌతిక అవసరాల మూట కాదనీ, చైతన్య స్వరూపమైన ఆవిష్కారమని మనిషి గ్రహించాలి. ఈ చైతన్యమే సర్వవ్యాపి, దీన్నే సమస్త జీవసృష్టిలో నింపేసింది. ఇది మానవ సమూహాలన్నిటి లోనూ కనిపిస్తుంది. ఈ చైతన్యంతోనే మనమంతా ముడిపడి ఉన్నాం. ఆఫ్రికా దేశపు నీగ్రో జాతి మనుషులు మనకు మల్లే లేరు, జపనీయులు మన

మరి, మన మార్గం ఏమిటన్న విషయాన్ని గురూజీ చెబుతూ ఇలా పేర్కొన్నారు – 'సంపూర్ణ మానవజాతికి సుఖసంతోషాలు కలిగించాలని భగవంతుడిని ప్రార్థిస్తారు, ఈ మేరకు మన పూర్వీకులు చైనా, జపాన్‌లే కాకుండా అమెరికా దాకా కూడా వెళ్లారు. దక్షిణ ఆసియా ప్రాంత ప్రజలను మన పూర్వీకులు సంస్కారవంతులుగా తీర్చి దిద్దారు. వారికి మానవ ధర్మాన్ని నేర్పారు. అంతేగానీ వారిని ఎంతమాత్రం దోచుకోలేదు. కారణంగానే మానవజాతిలోని పలు సమూహాలకు భారత్ పట్ల ఆకర్షణ, గౌరవం ఉన్నాయి.

లాగా లేరు, అయితే చైతన్యపరంగా మనమంతా సమానంగా ఉన్నాం, ఇది మన హిందూ ఆలోచనా ధోరణి. పైపైన కనిపించే భేదభావాలు, భేదభావాలు కానేరవు కేవలం విభిన్న రకాలవి. అదంతా పరమేశ్వర నిర్మితం, సృష్టి. వాటిని భద్రపరచాల్సిన అవసరం ఎంతయినా ఉంది. ఏకరూప నిర్మాణమనేది కమ్యూనిజమయితే, క్రైస్తవంలో ఉత్పన్నమైంది ప్రజాస్వామ్యవాద ధోరణి. మనది ఆధ్యాత్మికవాద ఆలోచనా ధోరణి.

కేవలం ఆలోచనలను ప్రతిపాదిస్తే ఎవరూ వినరు, ఆలోచనలు బ్రతకాలి, వాటిని బ్రతికే లాగా చేయాలి. –"ఆలోచనలని మన సామాజిక జీవనంలో జీవించేలా చేయాలి. అందుకే హిందూ సంఘటనం. హిందూ ఆలోచన ధోరణితో జీవిస్తున్న వారంతా ఏకమై సంఘటితంగా నిలబడాలన్నదే సంఘ్ లక్ష్యం. ఈ ఆలోచనలతో జీవిస్తున్న సమూహం వున్నది అంటే ఆ ఆలోచనా ధోరణి శక్తిమంతమైనదని అర్థమని గురూజీ చెప్పారు'. ఇలాంటి శక్తిమంతమైన హిందూ సమాజాన్ని నిలబెట్టేందుకు ఆయన తన జీవితాన్ని సమర్పించారు.

దీంతో ఇవాళ ఎలాంటి శుభ పరిణామాలు కనిపిస్తున్నాయి? సమాజంలో జరుగుతున్న కొన్ని ఘటనలను మనం సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తే అనేక విషయాలు అవలోకనమౌతాయి. నిన్నటి దాకా హిందూ శబ్దం వినబడగానే ఏవగించుకున్న పలువురు పెద్ద మనుషులు ఇవాళ 'నేను హిందువును.. భారత్‌లో హిందూ రాజ్యస్థాపన జరగాల్సిన అవసరం ఉంది' అని గట్టిగా అంటున్నారు. 'వై అయామ్ ఏ హిందూ?' అనే పుస్తకాన్ని రాసి శశి థరూర్ ఇలాంటి విషయాల్ని చెప్పాడు. ఒక ముస్లిం మౌల్వీకి తన పూర్వజుల అస్తిత్వం ఏమిటన్నది తెలియగానే హిందుత్వాన్ని స్వీకరించాడు. అకడమిక్ రంగానికి సంబంధించిన గొప్ప గొప్ప విద్యావేత్తలు, చరిత్రకారులు ఇప్పుడంటున్నారు, ఆర్యుల రాక సిద్ధాంతం పూర్తిగా అసత్యమని. మన వేదాలు జ్ఞాన భాండాగారాలు, మన సంస్కృత భాష, భాషాశాస్త్రం మేరకు చూసినప్పుడు ప్రపంచంలోనే శ్రేష్టమైన భాష అని స్పష్టమౌతోందని వారు చెప్పటం మొదలెట్టారు. వీరిలో అసంఖ్యాకులు ఎన్నడూ కూడా సంఘ శాఖకు వెళ్లనివారే! అకస్మాత్తుగా వీరంతా తమ అస్తిత్వపు అన్వేషణలో ఎందుకు పడ్డట్టు? దీనికి ఒకే వాక్యంలో సమాధానం చెప్పాల్సివస్తే 'అదంతా గురూజీ తాపసిక రుషి జీవనం వల్లే' అని చెప్పొచ్చు. తపః ప్రభావ వాతావరణం ఇలాటి స్థితిని నిర్మాణం చేస్తుంది. తపః తరంగాలు ఎప్పుడు, ఎవరి పైన ఎలాటి పరిణామాలను చూపిస్తాయో చెప్పటం కష్టం.

హిందూజాతి లక్ష్యాన్ని సంఘ్ స్వయంసేవక్ ఆయిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విశ్వ వేదిక ముందు పెడుతున్నారు. ప్రపంచ ప్రజలంతా ఆయన్ని



**మానవజీవనం సుఖమయంగా సాగాలంటే పర్యావరణ సంరక్షణ చాలా అవసరం. పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలనీ, బొగ్గు, ఖనిజాలు, నూనె వాడకాన్ని తగ్గించాలనీ, అడవులని – జీవసృష్టిని రక్షించాలని విశ్వ వేదికలపై నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ ఏమి చేస్తున్నదో, ఆ విషయాన్ని కూడా విశ్వ వేదికలపై వివరిస్తున్నారు.**

విశ్వనేతగా అంగీకరించి మమేకం చేసుకున్నారు. నరేంద్ర మోదీతో రష్యా, చైనా, అమెరికా లాంటి రాక్షస శక్తులు లేవు. ప్రపంచానికి అభయమిచ్చే సాంస్కృతిక శక్తులు ఆయనకు తోడుగా ఉన్నాయి. భారత ఆధ్యాత్మిక ఆలోచనా ధోరణిని ఆయన విశ్వ వేదిక పైకి తీసుకెళతారు. గురూజీ కూడా ఆ రోజుల్లో ఇలాంటి ఆలోచనా ధోరణినే ప్రస్తావించేవారు, ప్రతిపాదించేవారు. పరిస్థితులు మారుతుంటాయి, కానీ శాశ్వత సిద్ధాంతాలు ఎన్నటికీ మారవు.

నేటి పరిస్థితులకు అనుగుణంగా గురూజీ ద్వారా ప్రస్తావనకు వచ్చిన శాశ్వత ఆలోచనలని నరేంద్ర మోదీ విశ్వవేదిక ముందుంచారు, ఇవన్నీ ఆచరించ దగ్గవి. శారీరకంగా, మానసికంగా, బౌద్ధికంగా ఆత్మతత్వపు వికాసానికి దోహదపడే 'యోగ' మార్గాన్ని నరేంద్ర మోదీ విశ్వవేదికపైకి తీసుకెళ్లారు. గత ఏడాది 21 జూన్ నాడు 173 దేశాలు 'అంతర్జాతీయ యోగా దినోత్స'వాన్ని జరుపుకున్నాయి.

మానవజీవనం సుఖమయంగా సాగాలంటే పర్యావరణ సంరక్షణ చాలా అవసరం. పర్యావరణ పరిరక్షణకు అందరూ నడుం బిగించాలనీ, బొగ్గు, ఖనిజాలు, నూనె వాడకాన్ని తగ్గించాలనీ, అడవులని – జీవసృష్టిని రక్షించాలని విశ్వవేదికలపై నరేంద్ర మోదీ ప్రతిపాదిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం భారత్ ఏమి చేస్తున్నదో, ఆ విషయాన్ని కూడా విశ్వవేదికలపై వివరిస్తున్నారు. ఈ విషయంలో ప్రపంచానికి భారత్ ఏ విధంగా సహాయపడగలదో, ఆ విషయం కూడా మోదీ చెబుతున్నారు. విశ్వమంతా సుఖమయంగా ఉండాలి, దానికోసం సమస్త మానవ జాతికి చక్కటి ఆరోగ్యం చేకూరాలి. కరోనా మహమ్మారి నుండి కాపాడేందుకు పేద దేశాలకు భారత్ పెద్ద మనసుతో వ్యాక్సీన్లు, మందులు అందజేసింది. 'సర్వే సంతు నిరామయాః' అనే ఆర్యోక్తి మేరకు జీవనాన్ని సాగించాలి.

విశ్వ సంస్కృతి యుద్ధభాష మాట్లాడుతుంటే, భారతీయ సంస్కృతి మాత్రం సమన్వయ – సామంజస్య భాషనే మాట్లాడుతుంది. ఓర్వలేనితనపు ఆలోచనా ధోరణితోనే తీవ్రవాదం/ఉగ్రవాదం పుట్టుకొస్తుంది. అందుకే ప్రపంచాన్ని కోరుతున్నా 'బ్రతకండి, బ్రతకనివ్వండి', 'ఇతరుల్లోని మంచితనాన్ని వెదకండి'. ఈ మార్గాన్నే అనుసరించమని నరేంద్ర మోదీ అత్యంత గౌరవంగా విశ్వవేదికలపై చెబుతున్నారు. మోదీ శక్తివంతమైన పలుకుల వెనుక హిందూ సమాజం వెన్నుదన్నుగా నిలబడి ఉంది.

1973లో గురూజీ నిర్యాణం చెందారు. అప్పటికే హిందూ జీవన పద్ధతిలో జీవించే ఒక శక్తిమంతమైన తరాన్ని ఆయన తయారుచేశారు.

1973 నుండి 2014 లో ఈ శక్తిమంతమైన తరం చాల తీవ్రంగా విస్తరించింది, విజృంభించింది. మనం సర్వత్రా విజయం సాధించాలి అనే ధ్యేయంతో వేల సంఖ్యలో యువత నడుం బిగించి నిలబడింది. వారంతా వివిధ రంగాల్లో ప్రవేశించారు. ఆ విధంగా హిందూ జీవన దర్శనం ఆధారంగా జాతి పునర్నిర్మాణ కార్యంలో పాలుపంచుకొని అగ్రేసరుల య్యారు. దీంతో దేశంలో హిందూ ఆలోచనా ధోరణితో జీవనాన్ని సాగించే ఒక బలీయమైన శక్తి నిర్మాణం జరిగింది. రాజకీయరంగంలో ఈ బలీయమైన శక్తికి నరేంద్ర మోదీ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

'ఇక సర్వత్రా విజయమే విజయం' అని తన చివరి ప్రసంగంలో గురూజీ వ్యాఖ్యానించారు. విజయ ఏకాదశి నాడు జన్మించిన ఈ మహా పురుషుడు చిరకాలం ఈ మహోన్నత దేశానికి విజయాన్ని ఆకాంక్షిస్తూ తన సంపూర్ణ జీవితాన్ని హోమాగ్నికి సమిధలాగా అర్పించారు. తీవ్రస్థాయిలో తపస్సు చేశారు. ఈ తపస్సు పుణ్య ప్రభావమే నేటి జాతి జాగృత భారత్!!

'హిందీ వివేక్' నుంచి

అనువాదం : విద్యారణ్య కామ్లేకర్

# ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంక్షేమ సమితి సర్వసభ్య సమావేశం





**వేదికపై కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి, కార్యక్రమానికి హాజరైన పుర ప్రముఖులు**

**తిరుపతి :** ఆంధ్రప్రదేశ్ మత్స్యకార సంక్షేమ సమితి సమావేశం ఫిబ్రవరి 5,6 తేదీల్లో తిరుపతి, జీవకోనలోని విశ్వం పబ్లిక్ స్కూల్ ప్రాంగణంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి సీమ జాగరణ మంచ్ అఖిలభారత సహ సంయోజక్ మురళీధర్, ఆంధ్రప్రదేశ్ ప్రాంత సహ కార్యవాహ యుగంధర్ పాల్గొని కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు. ఈ కార్యక్రమంలో కంచి కామకోటి పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామి పాల్గొని ఆశీర్వచన ప్రసంగం చేశారు. అనంతరం స్వామివారు కంకణం దారాలు, అమ్మవారి కుంకుమ, ప్రసాదం కార్యకర్తలకు ప్రసాదించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 67 మండలాలు, 326 గ్రామాల 473 మంది కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రాంత, స్థాయి కార్యకర్తల నుండి జిల్లా, మండల, గ్రామ కమిటీ సభ్యుల వరకు అందరూ పాల్గొన్నారు. 5 తేదీన కార్యకర్తలు కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి దివ్యదర్శనం చేసుకున్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవస్థాపక గౌరవాధ్యక్షులు జయరాం, రాష్ట్ర అధ్యక్షులు కోలంగారి పోలయ్య పాల్గొన్నారు. ★

# పోస్టుమాన్‌లకు సన్మానం



**పాలమూరు :** పాలమూరు జిల్లా జడ్చర్ల నగరంలో పోస్ట్‌మాన్‌లను జాగృతి వారపత్రిక ఫిబ్రవరి 8న ఇక్కడ సన్మానించింది. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్ నగర కార్యవాహ సురేష్, సంపర్క ప్రముఖ్ చిరంజీవులు, కుటుంబ ప్రబోధన్ ప్రముఖ్ రవీంద్రాచార్య పాల్గొన్నారు. ★

# శాఖ వార్షికోత్సవం



**హైదరాబాద్ :** సంగారెడ్డి విద్యానగర్ శాఖ వార్షికోత్సవం ఫిబ్రవరి 6న జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా।। స్వామి గౌడ్, నగర సంఘచాలక్ డా।। ప్రభాకర్, వక్తగా జిల్లా కార్యవాహ కొప్పుల రవి పాల్గొన్నారు. ★

# కందకుర్తి.. ఘన స్ఫూర్తి

**'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థాపక్ ప.పూ. శ్రీ డా. హెడ్గేవార్జీ కే వంశ్ కా తీర్థస్థాన్ కందకుర్తి' (హిందీ) యాదవరావు కందకుర్తీకర్ (రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్మాత డా. హెడ్గేవార్జీ వంశీకుల పుణ్యక్షేత్రం కందకుర్తి) – ఒక పరిచయం**

మానవజాతిని కలిపి ఉంచేది ఏదనే ప్రశ్న ఎదురయినప్పుడు 'ఆత్మతత్త్వ'మని నిస్సంకోచంగా చెప్పండని మన పెద్దలు అన్నమాట మరువరాదు. ఆ మాటకొస్తే మన సమాజం ఒక పూలహారం. రకరకాల పరిమళాల, ఎన్నెన్నో వర్ణాల పూలని దారంతో గుదిగుచ్చిన హారం వంటిదే మన హిందూ సమాజం.

హిందుత్వం అంతఃసూత్రంగా మనమంతా ఈ పవిత్రభూమి మీద జీవనం సాగిస్తున్నాం. ఉపాసనా పద్ధతులలో మార్పులు ఉన్నప్పటికీ మన పూర్వీకులు / వంశీకులు మారిపోరు కదా! పూర్వీకులు/వంశీకులు నడయాడిన నేల పుణ్యధామమని చెప్పేది అందుకే. నిజామాబాద్ జిల్లా, కందకుర్తి అలాంటి ఒక దర్శనీయ స్థలం. హిందూ సమాజాన్ని సంఘటితం చేసేందుకు, భారతీయతను నలుదెసలా చాటేందుకు, ప్రతి వారిలో దేశభక్తి బీజాలు నాటేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను స్థాపించిన పరమ పూజనీయ డాక్టర్ కేశవరావ్ బలిరామ్ హెడ్గేవార్ పూర్వీకుల స్వస్థలం తెలుగునేల మీది ఈ కందకుర్తి. కొన్ని దశాబ్దాల క్రితమే ఆ వంశీకులు మహారాష్ట్ర వలసవెళ్లారు. డాక్టర్జీ అక్కడే జన్మించారు. తెలుగు ప్రాంతాల నుండి మహారాష్ట్ర వెళ్లిన స్వయంసేవకు లను డాక్టర్జీ కందకుర్తి గురించి అడిగేవారట. 'హెడ్గేవార్', 'హెగ్దేవార్' (ఇంటి పేర్లు) రెండూ ఒకటే. 'హెడ్గే' అపభ్రంశమే 'హెగ్డే'. ఇక 'వార్', తెలుగుపదం 'వారు'కు రూపాంతరం. ఆద్య సర్ సంఘచాలక్ డాక్టర్జీ పూర్వీకులే కాదు, ద్వితీయ సర్ సంఘ్‌చాలక్ గురూజీ పూర్వీకులూ తెలుగువారే (కరీంనగర్ జిల్లా మంథని ప్రాంతం). వీరి పూర్వీకులు వేర్వేరు సమయాల్లో మహారాష్ట్రలోని నాగపూర్‌కు వలసపోయి స్థిరపడ్డారు.

ఇలాటి ఆసక్తికరమైన విషయాలు, కొన్ని చారిత్రకాంశాలు యాదవరావు కందకుర్తీకర్ రచన 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సంస్థాపక్ పూజనీయ శ్రీ డాక్టర్ హెడ్గేవార్జీ కె వంశ్ కా తీర్థస్థాన్ కంద కుర్తి'లో కనబడతాయి. శ్రీ కేశవ సేవాసమితి (రి) విద్యాలయ కార్యదర్శిగా సేవలు అందిస్తున్న యాదవ రావు జ్యేష్ఠ స్వయంసేవకులు, వయసు 85 ఏళ్లు.

నారాయణ హరి పాల్కర్ మరాఠీలో రాసిన డాక్టర్జీ జీవితచరిత్ర కోసం కందకుర్తి వాస్తవ్యులు యాదవరావే ఆధారాలను, వివరాలని అందజేశారు. పాల్కర్ పుస్తకానికి గురూజీ పీఠిక అందించిన సంగతి తెలిసిందే. తన గ్రంథం గురించి పాల్కర్ ఇతిహాస సంకలన సమితి పెద్దలు శ్రీరామ్ సాఠేజీని సంప్రదించారు. వారు యాదవరావు పేరు చెప్పడమే కాదు, పాల్కర్‌ను కందుకుర్తి తీసుకువచ్చి యాదవ రావుకు పరిచయం చేశారట. యాదవరావు సుమారు రెండు మూడేళ్లు కందకుర్తి ప్రాంతానికి చెందిన




**శ్రీ డా. హెడ్గేవార్జీ కె వంశ్‌కా తీర్థస్థాన్ కందకుర్తి**
**రచయిత:** యాదవరావు కందకుర్తీకర్
**ప్రచురణ:** పతంజలి యోగపీఠ్, హరిద్వార్ సౌజన్యంతో
**సెల్:** 9640411849
**పేజీలు:** 68; **వెల:** రూ.99/-

పలువురు వయోవృద్ధులని కలసి హెడ్గేవార్ వంశీకులు, వారు మహారాష్ట్రకు ఎప్పుడు, ఎందుకు వలసపోయారన్న వివరాలన్నిటినీ సేకరించి 30–40 పేజీల సమాచారం పాల్కర్‌కు పంపారు. కానీ పాల్కర్ కేవలం యాదవరావు పంపిన వివరాల సారాంశాన్ని మాత్రమే ఉపయోగించుకున్నారట. ఆ తర్వాత హెడ్గేవార్ ప్రత్యేక సంచికను వెలువరించినా, ఇంకొంత సారాంశాన్ని మాత్రమే స్వీకరించారు. అలా యాదవరావు సేకరించిన సమాచారం దాదాపు అముద్రితంగానే ఉంది. ఈ విషయాలను గ్రంథకర్త పుస్తకంలో పేర్కొన్నారు. ఇంకా కందకుర్తిలో కేశవ స్మృతి మందిరం నిర్మించాలని యాదవరావు సహా జిల్లా స్వయంసేవకులు గురూజీకి విజ్ఞప్తి చేయడం, నాటి అఖిల భారతీయ బౌద్ధిక్ ప్రముఖ్ మా. మోరోపంత్ పింగళేకు గురూజీ ఆ బాధ్యత అప్పగించిన సంగతి యాదవరావు గుర్తు చేశారు.

అరవై పేజీల ఈ పుస్తకాన్ని రచయిత రెండు భాగాలుగా విభజించారు. మొదటిభాగంలో 'కందకుర్తి త్రివేణీ సంగమ స్థల మహత్యం', రెండవభాగంలో డా. కేశవరావ్ హెడ్గేవార్ వంశీకుల/ పూర్వీకుల వివరాలు, కేశవ స్మృతి మందిర నిర్మాణం, కందకుర్తిని దర్శించిన ప్రముఖుల వివరాలు, హెడ్గేవార్ వంశవృక్షం, సంక్షిప్తంగా డాక్టర్జీ జీవిత పరిచయం, ఇతర అంశాలు పొందుపరిచారు. మహారాష్ట్రలో పుట్టిన గోదావరి తెలుగునాట మొదటిగా కందకుర్తిలోనే ప్రవేశిస్తుంది. హరిద్రా, మంజీరా నదులు ఇక్కడే గోదావరితో సంగమించడం వల్ల త్రివేణీ సంగమ స్థానమంటారు. కందకుర్తి గ్రామస్థాపనకు పూర్వం స్కందభక్తుడు భాస్కరరాయలు ఇక్కడ స్కంద దేవాలయాన్ని నిర్మించాడని ప్రతీతి. స్కంద 'కంద'గా, కన్నడ పదం కుడితి 'కుర్తి'గా ప్రచలితమై కందకుర్తిగా మారింది. ఈ వివరాలతో పాటు, ఇక్కడి పురాతన దేవాలయాల వివరాలనూ రచయిత మొదటిభాగంలో అందించారు.

ఇక రెండవ భాగం –ఆ రోజుల్లో కందకుర్తిలోని పలువురు బ్రాహ్మణులు వేద పండితులు! వారంతా హెడ్గేవార్ వంశీకులు. అక్కడో వేద పాఠశాల ఉండేది. వేదాధ్యయనమే వారి జీవిక. వీరినే వేదశాస్త్రులనీ, దీక్షితులనీ పిలిచేవారు. యజ్ఞ యాగాదులు నిర్వహణకు హెడ్గేవార్ వంశస్థులకు దూరదూరాల్నించి పిలుపులు వచ్చేవి. అలా రాజు నుండి ఆహ్వానమందటంతో కందకుర్తికే చెందిన శ్రీధర్ మహారాజ్ మరి కొందరు వేదపండితులను వెంటబెట్టుకొని నాగపూర్ వెళ్లారు. వారిలో హెడ్గేవార్ వంశస్థుడు నరహరిశాస్త్రి సహా సంగంకర్ వంశస్థులు కూడా ఉన్నారు. నాగపూర్‌లోని శక్కర్‌నగర్‌లో 1–11 జూన్ 1817లో భాగవత సప్తాహం జరిగింది. దీనికి స్వయంగా రాజుగారే హాజరయి పండితుల్ని ఘనంగా సత్కరించి గజారోహణం కూడా చేయించారు. కందకుర్తి రామాలయంలో పూజారి బాధ్యతల వల్ల శ్రీధర్ మహారాజ్ తిరిగి వచ్చేశారు. అయితే హెడ్గేవార్, సంగంకర్ వంశస్థులు నాగపూర్ లోనే స్థిరపడ్డారు. నరహరిశాస్త్రి డాక్టర్జీకి స్వయానా ముత్తాత. హెడ్గేవార్ వంశస్థులు నాగపూర్‌లో స్థిరపడినా ఈ ప్రాంతానికి వస్తూపోతూ ఉండేవారు. తమ కులదైవం ధర్మపురి నరసింహస్వామిని దర్శించుకొని వెళ్లేవారు. డాక్టర్జీ పెద్దన్నయ్య

సీతారామశాస్త్రి రెండుసార్లు వచ్చి వెళ్లారు. కందకుర్తిలో కొలువైన కేశవరాజ్ పేరే తల్లిదండ్రులు కేశవరావ్ అని డాక్టర్జీకి పెట్టుకున్నారు. ఈ గ్రామంలో నివసించిన చివరి హెడ్గేవార్ వంశస్థుడు త్రయంబక్ భట్. ఈయన 1930లో ప్లేగు సోకి మరణించాడు. ఇక కందకుర్తిలో ఆ వంశస్థులెవరూ మిగలలేదు. ఆ వంశస్థులు ప్రస్తుతం నిజామాబాద్‌లో కొందరు ఉన్నారు. కందకుర్తి ఇంటిని స్థానికుడైన గోవిందరావ్ దుద్దువార్‌కు అప్పగించి వారు నిజామాబాద్ వెళ్లిపోయారు. 1980లో వారు, శ్రీరామశాస్త్రి హెడ్గేవార్ కోరిక మేరకు ఆ ఇంటిని సంఘ్‌కు సమర్పించారు. ఈ వ్యవహారంలో మోరోపంత్ సంధానకర్తగా వ్యవహరించారు.

హెడ్గేవార్ వంశీకుల ఇలవేల్పులు వెంకటేశ్వర స్వామి, కేశవరాజస్వామి, ధర్మపురి నరసింహస్వామి. వారు రుగ్వేద సకల శాఖీయ మహారాష్ట్రీయ బ్రాహ్మణ వేదపండితులు. కాశ్యప గోత్రీకులు. తెలుగు –మహారాష్ట్ర సరిహద్దులో ఉండేవారి ఇంటి పేర్లు చాలావరకు తెలుగింటిపేర్లకు దగ్గరగా ఉంటాయి. కన్నమ్మవార్, మునగంటివార్, దొడ్డువార్, యెలకూచివార్, హెడ్గేవార్ ఇలాంటివే.


యాదవరావు కందకుర్తి

మళ్లీ విషయానికొస్తే నాగపూర్‌లో స్థిరపడ్డ నరహరిశాస్త్రికి ఒక కుమారుడు, మహాదేవశాస్త్రి. ఈయన కుమారులు పండిత బలీరామ్ పంత్, రామచంద్ర. బలీరామ్ పంత్‌కు ముగ్గురు కుమారులు – మాధవ్, సీతారామశాస్త్రి, మన కథా నాయకుడు కేశవరావ్. ఇంకా ముగ్గురు కుమార్తెలు – సరయు, రాజు, రంగు. ముగ్గురు కుమార్తెలకు బలీరామ్ నాగపూర్ సంబంధాలే చేశారు. మాధవ్ ప్లేగుతో చనిపోగా, తల్లిదండ్రులు ఒకే సమయంలో మరణించారు. ఈ కారణంగా సీతారామ శాస్త్రి దంపతులే డాక్టర్జీని పెంచారు. దేశం కోసం, ధర్మం కోసం చివరిదాకా శ్రమిస్తూ జాతిని జాగృత పరచేందుకు రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపించారు డాక్టర్జీ. సీతారామశాస్త్రి దంపతులకు ఏకైక పుత్రిక వేణుతాయి. ఆమెని నానా సాహెబ్ దేశకర్‌కు ఇచ్చి వివాహం చేశారు. ఈ దంపతులకు ఇద్దరు కుమారులు కేశవరావ్, మాధవ్. కేశవ స్మృతి మందిర భవన ప్రారంభ కార్యక్రమానికి మోరోపంత్‌తో కలిసి వేణుతాయి, నానా సాహెబ్ దేశకర్ కందకుర్తి వచ్చారు. మరోసారి వేణుతాయి కుమారుడు మాధవ్‌తో వచ్చి కేశవ స్మృతి మందిరంలో ప్రతిష్ఠించిన కేశవరాజస్వామిని పూజించారు. అనంతరం ధర్మపురి వెళ్లి నరసింహ స్వామి దర్శనం చేసుకున్నారు. వర్తమాన సర్ సంఘ్‌చాలక్ డా. మోహన్‌జీ భాగవత్ సహా మాజీ ఉప ప్రధాని లాల్ కృష్ణ ఆద్వానీ, మాజీ సర్ సంఘ్‌చాలక్‌లు బాలాసాహెబ్ దేవరస్, ప్రొ. రాజేంద్రసింగ్ (రజ్జు భయ్యా), ఇతర పెద్దలు శ్రీకాంత్ జోషి, యాదవ్‌రావ్ జోషి, కెత్కర్‌జీ, హల్దేకర్‌జీ తదితరులు కందకుర్తిని దర్శించుకున్నారు. నేటికీ పలువురు ప్రముఖులు, స్వయంసేవకులు దర్శిస్తూనే ఉన్నారు.

డాక్టర్జీ జీవితం ఆధారంగా ఒక చలనచిత్రం నిర్మింప చేయాలని మోరోపంత్ 1989లో డాక్టర్జీ స్వర్ణ జయంతి సందర్భంగా కందకుర్తి నుంచే శ్రీకారం చుట్టారు. రెండు గంటల వ్యవధితో రూపొందించారు కూడా. ఐతే సాంకేతిక సమస్యలతో ప్రయత్నం విఫలమైంది. ఈ సినిమాలో కందకుర్తికి చెందిన రేణుకా దాస్ డాక్టర్జీగా నటించారు. మోరోపంత్ సంకల్పాన్ని నెరవేర్చేందుకు స్వయంసేవకులెవరయినా నడుం బిగిస్తే బావుంటుంది. మరెన్నో విషయాలతో కూడిన ఈ పుస్తకాన్ని ప్రతి ఒక్కరూ చదవాలి. అయితే ఇంత విలువైన పుస్తకంలో ముద్రారాక్షసాలనీ, పునరుక్తులనూ మలి ముద్రణలో నివారించాలి. తెలుగులోకి అనువదించి తెలుగు వాళ్లకి కూడా చదివే అవకాశం కల్పించాలి కూడా.

– విద్యారణ్య కామ్లేకర్

# భారతీయ ఆత్మ

భారతాంతర్గతమైన భగవద్గీతను వెలికితీసి ఏ శుభ ముహూర్తాన ఆది శంకరులు ఒక అపూర్వ భాష్యం అందించారోగాని, ఆ మహా తాత్త్విక ఖని మీద తరువాత వేల వేల వ్యాఖ్యానాలు, రచనలు వెలువడ్డాయి. మన దేశదేశస్థులే కాదు, విదేశీయులూ వారి వారి భాషల్లోకి గీతను తర్జుమా చేసి ఆస్వాదించారు. భగవద్గీత ఒక అద్భుత ఆధ్యాత్మిక గాథ!

గీత పుట్టి, అంటే మహాభారత యుద్ధం గడచి సుమారు 5300 సంవత్సరాలు. ప్రపంచంలో నేడున్న 'మతాలు' (క్రైస్తవాది) అన్నీ 2022 సంవత్సరాల లోపువే! సనాతనధర్మం ప్రబోధకమైన భగవద్గీతను మిగిలిన మత గ్రంథాల సరసన పెట్టదగ్గది కాదు. ఏ మతాలు ఆవిర్భవించక మునుపే విశ్వానికి ఆధ్యాత్మిక విద్యను అందించిన విజ్ఞానఖని ఈ గీత!

గీతను విలక్షణ కోణంలో అధ్యయనం చేసి, ఆ విజ్ఞాన సర్వస్వాన్ని జనానికి ముఖ్యంగా యువతకు అందించాలని చేసిన సత్ప్రయత్నమే 'విశ్వజనీన గీత' అనే ఈ ముచ్చటైన గ్రంథం. కేవలం నూరు పేజీలలో గీతలోని సారతమమైన అంశాలను ఇవ్వటం, అదీ అత్యంత సులభ, సరళశైలిలో ఇవ్వటం ఈ 'విశ్వజనీన గీత' ప్రత్యేకత!

గత కొన్ని సంవత్సరాలుగా భగవద్గీతను వ్యక్తిత్వ వికాస గ్రంథంగా, ఆధునిక ఆలోచన ప్రవంతికి దగ్గరున్నదని ఎందరెందరో ప్రవచిస్తున్నారు. ఇదేదో విశ్రాంతోద్యోగులు చదివేదో, పూజాగృహంలో పెట్టి ఆరాధించేదో కాదు – ఇది ఆచరణ గ్రంథమని రచయిత అనేక సందర్భాల్లో వక్కాణిస్తారు ఈ 18 అధ్యాయాల పుస్తకంలో.

బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖశర్మ తన ముందుమాటలో శ్రీ ఎం.ఆర్.కె.మూర్తి ప్రయత్నాన్ని ప్రశంసిస్తూ, 'అనేక చారిత్రక, ఐతిహాసిక అంశాలను, వివిధ దృష్టాంతాలను, అధునాతన పరిశోధనలను మేళవిస్తూ రచయిత వివరించిన తీరు హృద్యంగా ఉంది' అన్నారు. 'భగవద్గీత కథ', 'భగవద్గీత వైభవం', భగవద్గీత సారంగా వీరి రచన కొనసాగింది. ఏ పేజీ తెరచినా, ఆసక్తి దాయకాలైన అంశాలు మనల్ని మళ్లీ మళ్లీ చదివించేలా చేస్తాయి. పుస్తకం మొత్తానికి ఓ పది పూర్తి శ్లోకాలు, నాలుగైదు శ్లోక పాదాలు స్పృశించి మిగతాది గీత గురించి తెలియని విషయాలు, విజయ గాథలు దేశ విదేశాలలో అధ్యయన ప్రభావాలు, చారిత్రక అంశాలు ఇలా అంతా క్రొత్తే ఈ పుస్తకమంతా!



**విశ్వజనీన గీత**

**రచన:** ఎం.ఆర్.కె.మూర్తి
**ప్రతులకు :** రచయిత పేరిట, హారిక పబ్లికేషన్స్, ప్రకాశ్‌నగర్ నర్సరావుపేట–522601;
**సెల్:** 9866430726
**పేజీలు:** 102;
**వెల:** రూ.120/–

పుస్తకానికి ముందుమాట రాసిన తణికెళ్ల భరణి (సినీనటులు) 'భారత జాతినీ, భగవద్గీతను వేరు చేసి చూడలేం' అన్నారు. భారతీయతతో అంత ముడివడి ఉన్న మహా గ్రంథమిది. గ్రంథకర్త గీతా శాస్త్రాన్ని వర్తమాన సమాజానికి సంక్షిప్తంగా అన్వయించిన పద్ధతి యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంది. స్ఫూర్తి కలిగించే సంఘటనలను ఇచ్చిన ఈ పుస్తకం ఓ పాతిక పుస్తకాల సారం!

– బి.ఎస్.శర్మ

# నాన్నకో ఉత్తరం

## అత్తలూరి విజయలక్ష్మి

నాన్నా! ఎలా ఉన్నావు? నీతో మనసు విప్పి మాట్లాడుకుని నేటికి పది సంవత్సరాలు.. ఆశ్చర్యం! కాలం ఎంత వేగంగా పరిగెత్తింది! కాలంతో పాటు నేను పరిగెత్తినట్టున్నాను. చాలా అలసటగా ఉంది.. కొంతదూరం నిదానంగా, మరికొంత దూరం వేగంగా, మరికొంత దూరం ఉత్సాహంగా, ఈ చివరి దశలో మాత్రం బరువుగా పడుతున్న అడుగులు బ్యాలన్స్ తప్పుతున్నాయి. కాళ్లల్లో శక్తి నశించిపోతుంది. మనసులో దుఃఖ సముద్రాలు ఘనీభవించి మంచు పర్వతాలుగా మారి మోయలేని భారంతో కదలలేకపోతున్నాను.

జీవనదిలో ప్రవాహానికి ఎదురీదుతూ, కన్ను పొడుచుకున్నా కానరాని చీకటిలో దారీ, తెన్నూ తెలియక అగమ్యంగా, అయోమయంగా ప్రయాణిస్తూ ఒడ్డుకు చేరాను అనుకునేలోగా అది నాకు అనువైన స్థలం కాదని, నేనొక విచిత్రమైన ప్రదేశానికి వచ్చి చేరానని అర్థం అయింది. నా అరవై ఏళ్ల జీవితంలో నేనేనాడూ చూడని, ఊహించని పరిస్థితులు, వింత జీవులు, నాగరికతకీ, అనాగరికతకీ మధ్య ఊగిసలాడే సంధి యుగంలో ఉన్నాను. ఇక్కడ నువ్వు నేర్పిన జీవితపు విలువలు కనిపించడంలేదు. సంస్కృతి, సంప్రదాయాల చిహ్నాలను కూడా సమూలంగా తుడిచివేసి ఆధునిక జీవనశైలి విశృంఖలంగా స్వైర విహారం చేస్తోంది. ఈ ప్రభంజనంలో చిక్కుకున్న పిట్టలా వణికిపోతున్నాను.

“ఏంటమ్మా ఏమైంది?” అని కంగారు పడుతున్నావా!

హు.. నీకే కాదు నాకు కంగారుగానే ఉంది. చూస్తూ, చూస్తూ ఉండగానే ఈ ప్రపంచం విచిత్రంగా మారిపోయింది. సింధు నాగరికత అభివృద్ధి చెందిన తర్వాత ఆడం, ఈవ్‌లు చారిత్రాత్మక కథల్లో పాత్రలుగా మిగిలిపోయారు అనుకున్నా.. కానీ మళ్లీ కాలం వెనక్కి వెళ్తోంది.. వావి, వరసలు, క్రమశిక్షణ లేని అనాగరిక జీవన వ్యవస్థ కొత్తరూపం సంతరించుకుని వికృతంగా నృత్యం చేస్తోంది. ఆనాటి నుంచీ మనిషి ఎంతో శ్రమించి ఏర్పరచుకున్న నిర్దిష్టమైన జీవినవిధానం అంతరించిపోతుంది. నేను చూసిన ఉన్నతమైన జీవనవిధానం, ఉదాత్తమైన విలువలు తుపానులో కొట్టుకుపోయాయి. ఆ బీభత్స దృశ్యాలు నా కళ్లముందు నుంచి ఎంత ప్రయత్నించినా కనుమరుగు అవడంలేదు. అరవై ఏళ్లుగా నేను జీర్ణం చేసుకున్న క్రమశిక్షణతో కూడిన జీవనవిధానం నా కళ్లముందే పునాదులతో సహా కూలిపోతుంది. నేను ఈ వింత లోకంలో నాకు నేనే ఓ ప్రశ్నగా నిలబడి ఉన్నాను. ఆ ప్రశ్నకి సమాధానం కోసమే నీకీ లేఖ రాస్తున్నాను నాన్నా.. చెప్తావు కదూ సమాధానం.. చెప్తావు కదూ!

సభ్యతా, సంస్కారాలకు, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతిరూపం అయిన అమ్మా, నువ్వు నన్ను ఎంతో గారంగా పెంచారు. సంపూర్ణమైన స్వేచ్ఛ ఇచ్చారు. నా ఇష్టాలకు, అభిప్రాయాలకు విలువ ఇచ్చారు. నన్ను ఆడపిల్లగా కాక మనిషిగా పెంచారు. ఎంత స్వేచ్ఛ ఇచ్చారో ఆ స్వేచ్ఛకి కొన్ని పరిమితులూ విధించారు. పరిమితులు లేని స్వేచ్ఛ విశృంఖలంగా మారుతుంది.. స్వేచ్ఛ నీ హక్కు. విశృంఖలత నీ స్వభావం అని స్వేచ్ఛకీ, విశృంఖలత్వానికి ఉన్న తేడా ఎంతో సున్నితంగా చెప్పారు. యుద్ధ సమయంలో ఒక సైనికుడికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలో అలాంటి శిక్షణ నాకు ఇచ్చారు. నూరేళ్ల జీవితంతో పోరాడాల్సిన ప్రతి ఆడపిల్లకి, ఇంకా మాట్లాడితే ప్రతి మనిషికి ఇలాంటి శిక్షణే అవసరం. జీవితం అందరికీ ఒక పోరాటమే. కాకపోతే లక్ష్యాలు వేరు. నా లక్ష్యం నువ్వు ఏర్పరిచినదే. అడుగడుగునా అపజయాలు నా మీద పడి దాడి చేస్తున్నా, ఆత్మాభిమానం కాపాడుకుంటూనే విజయం సాధించాను అని శ్వాస తీసుకునేలోగా, అపజయం బంధం పేరుతో నా మీద ముట్టడి చేసింది ఆ బంధమే నీ మనవరాలు... నా కూతురు.



నాన్నా! తరాలు మారుతున్నా కొద్దీ ఆలోచనలలో, అభిరుచుల్లో, ఆశయాల్లో ఎన్నో మార్పులు చోటు చేసుకోవడం సహజమే కదా.. అయితే ఆ మార్పులు అభిలషణీయం, ఆమోదయోగ్యం కానప్పుడు ఏం చేయాలి. జీవితం కబంధ హస్తాలతో నా గొంతు నులుముతోంది. ప్రాణం పోవడంలేదు. ఊపిరి అందడం లేదు. శక్తి వంచన లేకుండా పెనుగులాడుతున్నా కానీ బయటపడలేకపోతున్నా. ఈ పరిస్థితి నుంచి ఎలా తప్పించుకోవాలో, ఏం చేయాలో నాకు అర్థం కావడం లేదు. ఎన్నో నీకు చెప్పుకోవాలని, నీ ఒడిలో సాంత్వన పొందాలని అనిపిస్తోంది. నువ్వు, అమ్మ ఎక్కడ ఉన్నారో అక్కడికి వచ్చేయాలని ఉంది నాన్నా. నాకు బతకాలని లేదు.. ఇంకా బతికి ఉంటే ఈ కళ్లతో ఏమి చూడాలో అని భయంగా ఉంది. విశాలమైన మైదానంలో ఓ నదీ తీరంలో అవతలి ఒడ్డున ఉన్న పూతోట సౌందర్యాన్ని చూస్తూ మైమరచిపోయిన నా కళ్లముందు ఆ తోట అదృశ్యం అయి, పూతీగెలన్నీ నరాలుగా, కొమ్మలన్నీ ఎముకలుగా, వాటి చివర పూలకు బదులు వ్రేలాడే తలలు, మొండాలతో భయంకరంగా కనిపిస్తోంది ఈ ప్రపంచం. చదువు, నాగరికత వివేకాన్ని నేర్పిస్తాయి అనుకున్నాను. నేటి సమాజం ఇంత వికృతంగా, విచ్చలవిడిగా ఉంటుందని నేనే ఊహించలేదు.

తొండ ముదిరి ఊసరవెల్లి అవుతుంది అంటే ఏమిటో అనుకున్నాను. అసమానత నుంచి సమానత వైపు ప్రయాణిస్తూ, గ్లోబ్లో తమవంతు భాగాన్ని ఆక్రమించుకుని ప్రపంచాన్ని ఏలే సామర్థ్యం సంపాదించుకుని, వారి హక్కులు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ఆనందంగా అనుభవిస్తూ.. ఆకాశంలో సగం మాది అని రెండు చేతులతో మబ్బులని కౌగిలించుకుని నిశ్చితంగా జీవిస్తున్న అమ్మాయిల ఆలోచనా ధోరణిలో అనూహ్యమైన మార్పు వచ్చింది. కుటుంబం, సమాజం విధించిన ఆంక్షలు దాటి విశాలవిశ్వంలో తమ స్థానాన్ని తెలుసుకున్నారు. అక్షరాస్యత సాధించారు. అన్నిటా తామై వెలుగులు వెదజల్లారు. దేశాన్ని ప్రగతివైపు నడిపించడంలో తమవంతు కర్తవ్యాన్ని నిర్వహించారు. కానీ ఆశ్చర్యం.. జీవితానికి అసలైన నిర్వచనం తెలుసుకోలేకపోతున్నారు. సహజమైన, సుందరమైన రూపాలు వదిలేసి



చదువు అయిపోయింది. ఉద్యోగం వచ్చింది. పెళ్లి చేస్తే నా బాధ్యత తీరుతుంది పెళ్లి సంబంధాలు చూస్తాను అన్నాను. అంతే! నా మీద పిడుగులా పడింది. నిశ్చేష్టురాలిని అయ్యాను. పెళ్లి ఒక పవిత్రమైన బంధం కాదుట. సప్తపది అనేది ఆడదాని స్వేచ్ఛను హరించే బడబాగ్నిట. తాళి మెడను చుట్టుకుని సమయం చూసి కాటేసే కాలనాగుటు. నాకు దిమ్మ తిరిగిపోయింది.



విచిత్ర వేషధారణలతో మేము ఆధునికులం అని చాటుకుంటున్నారు.

ఒకప్పుడు ప్రపంచం అనే డెస్క్‌టాప్ మీద దేదీప్యమానంగా వెలిగిపోయిన ఒక ఐకాన్ భారత స్త్రీ. కానీ ఇప్పుడు ఆమె ఆలోచనల్లో, అభిరుచుల్లో, జీవన విధానంలో, వేషధారణలో వచ్చిన మార్పులు చూసి ప్రపంచమే విస్తుబోతుంది. నీ నుంచి ఎదుటివారు నేర్చుకోవాలి అనుకునేలా నువ్వు ఎదుగు.. నువ్వు ఎదుటివారిని చూసి మారకు అని నువ్వు చెప్పిన మాటలు వినిపిస్తున్నాయి. విదేశీ సంస్కృతి, విదేశీ ఫ్యాషన్స్, విదేశీ జీవనవిధానం అలవరచుకుని పుట్టి, పెరిగిన దేశంలోనే అపరిచితులుగా బతుకుతున్న లక్షలాది అమ్మాయిల్లో నా కూతురు, నీ మనవరాలు కూడా భాగస్వామి కావడమే నేటి నా ఈ ఆవేదనకీ, ఆక్రోశానికి కారణం.

అలా ఎలా జరిగింది, నువ్వు సరిగా పెంచలేదా!? అని నన్ను సంశయిస్తున్నావా నాన్నా! నేను బాగానే పెంచాను. నిజం.. నన్ను నమ్ము.. ఆనాడు నువ్వు నాకు నేర్పిన విలువలు, క్రమశిక్షణ అన్నీ నేర్పాను.. ఒక వయసు వచ్చేవరకు బాగానే ఉంది. నా కోరిక ప్రకారం ఇంజనీరు అయింది.. అంతవరకూ బాగానే ఉంది. హఠాత్తుగా ఏవో దుష్టశక్తులు మూకుమ్మడిగా దాడి చేసినట్టు వింతగా మారిపోయింది. నేను చెప్పిన కథలు నాకే కొత్త భాష్యాలతో చెబుతోంది. తండ్రి మాట విని వనవాసం చేసిన రాముడి కథ కన్నా, తండ్రిని ఎదిరించి, నేను చేయని తప్పుకి నాకెందుకు శిక్ష వేస్తున్నారు అని లాజికల్‌గా వాదించి ఎదిరించే రాముడి కథ కావాలిట. సీతకి గీత గీసి పరిధి నిర్దేశించడానికి లక్ష్మణుడు ఎవరు? కట్టుకున్న భార్యకన్నా అన్నగారి మాటే వేదం అన్న లక్ష్మణుడి కోసం ఊర్మిళలా ఎదురుచూసే ఆడపిల్లలు ఈ కాలంలో లేరు.. ఉండరు.. అని ఇంకా చాలా, చాలా... అవన్నీ చెప్పి నిన్ను బాధపెట్టే సాహసం నేను చేయలేను. మొత్తానికి నేను చెప్పిన కథల్లో లాజిక్ లేదుట. తమాషా నాన్నా... నా కథల్లో లాజిక్ అలా ఉంచితే తను ఇప్పుడు ఎన్నుకున్న జీవనవిధానంలో ఉన్న లాజిక్ ఏమిటో నాకు బోధపడడం లేదు.

చదువు అయిపోయింది. ఉద్యోగం వచ్చింది. పెళ్లి చేస్తే నా బాధ్యత తీరుతుంది, పెళ్లి సంబంధాలు చూస్తాను అన్నాను. అంతే! నా మీద పిడుగులా పడింది. నిశ్చేష్టురాలిని అయ్యాను. పెళ్లి ఒక పవిత్రమైన బంధం కాదుట. సప్తపది అనేది ఆడదాని స్వేచ్ఛను హరించే బడబాగ్నిట. తాళి మెడను చుట్టుకుని సమయం చూసి కాటేసే కాలనాగుటు. నాకు దిమ్మ తిరిగిపోయింది. ఆ మాటలు వింటుంటే కళ్లముందు పెద్ద, పెద్ద కొండచరియలు విస్ఫోటనాలు.. నా విశ్వాసాలు, నా సిద్ధాంతాలు, నేను నిర్మించుకున్న జీవితం విషం చిమ్ముతున్న వేల, వేల నాగుపాములై మెలికలు తిరుగుతూ కాటేయడానికి వస్తున్నట్టు అనిపించింది. ఇదెక్కడి లాజిక్? సమాధానం చెప్పలేని అశక్తత నన్నావరించింది. నాకు నేనే అపరాధిలా అనిపించాను. అవును మరి అపరాధినే!

ఒకే ఒక్క కూతురని, అల్లారుముద్దుగా పెంచుకున్నాను. తను అడిగింది ఏదీ ఏనాడు కాదనలేదు. నియమితులు విధించలేదు. సంపూర్ణమైన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఇచ్చాను.. అచ్చు నువ్వు నన్ను పెంచినట్టే పెంచాను.. ఒక ఉన్నతమైన వ్యక్తిత్వం సంతరించుకోవాలంటే ఎలా బతకాలో నువ్వు చెప్పిన మాటలన్నీ గుడి గంటల్లా నా చెవుల్లో ఇంకా మోగుతూనే ఉన్నాయి. నీకు తెలుసుగా నాన్నా నేనెలా ఎదిగానో.. నీ మాట ఎప్పుడన్నా కాదన్నానా! ఎన్నో విషయాల్లో నా మీద నాకు నమ్మకం లేక నిరాశ పడుతోంటే, ఎంతో నమ్మకంతో నువ్వు ఇచ్చిన ప్రోత్సాహం నాలో ఉత్తేజాన్ని కలిగిస్తుంటే ఇక్కడిదాకా నడిచి వచ్చాను.

పెళ్లి విషయంలో కూడా పూర్తిగా నా ఇష్టానికి నువ్వు వదిలేసినా ఎక్కడ తప్పుడు నిర్ణయం తీసుకుంటానో అనే భయంతో మీ ఇద్దరికే వదిలేసాను. నువ్వు చూపించిన అతనితో మూడు ముళ్లు వేయించుకుని, ఏడడుగులు నడిచి, అత్తగారింటికి వెళ్లాను. ఒక మంచి కోడలిగా, మంచి భార్యగా నా బాధ్యతలు నిజాయితీగా, సక్రమంగా నిర్వర్తించాను.

నాన్నా! నీకు తెలియకుండా దాచుకున్న రహస్యం ఒకే ఒక్కటి.. అదే కత్తులబోను లాంటి నా సంసారం గురించిన రహస్యం.. నీ కోసం.. కేవలం నీ కోసం, విఫలం అయిన నా వైవాహిక జీవితం చూసి నువ్వు కుమిలిపోతావని.. నువ్వు జీవించి ఉన్నంతకాలం నా సంసారం గురించి నీకు తెలియకుండా దాచాను. నా భర్త నువ్వు చూసిన ఉదాత్తుడు కాదు. నరకయాతన పెట్టాడు.. కొంతవరకూ భరించాను.. ఎదుగుతున్న నా



కూతురు ముందు నన్ను అవమానిస్తుంటే, మాటలతో కుళ్లబొడుస్తుంటే, ఆ అవమానం నాకు జరుగుతున్నట్టు కాదు.. నా కూతురుకి జరుగుతున్నట్టు భావించాను. గుప్పెడు మెతుకుల కోసం మా అమ్మ ఎంత దిగజారి బతుకుతోంది అని నా కూతురు అనుకోకూడదని, స్త్రీకి ఆత్మాభిమానానికి మించిన ఆభరణం ఇంకోటి లేదని తనకి తెలియజేయాలని ఆయన నుంచి విడిపోయాను. చేతిలో పైసా లేదు.. నిలవడానికి నీడ లేదు.. ఒక ఉపాధి లేదు.. ఉన్నది ఒకటే.. ధైర్యం.. అదే నన్ను నిలబెట్టింది.. కానీ నాన్నా! నేను దేనికోసం ఆయన నుంచి విడిపోయానో ఆ ఉద్దేశం నెరవేరడంలో నేను పరాజయం పాలయ్యాను..

నాన్నా! నువ్వు నన్ను పెంచినట్టే నేను నా కూతురిని పెంచాను. కానీ అదేంటో ఒక వయసు వరకూ బాగానే ఉందో లేక నా గుడ్డి ప్రేమకి తన ఆలోచనా విధానంలో ఏర్పడుతున్న వింత పోకడలు కనిపించలేదో..

ఒక దురదృష్టకరమైన స్థితిలో తనని చూసాను.. నా కాళ్లకింద భూమి అనేక భాగాలుగా చీలిపోతున్నట్టు, నా శరీరంలోని ఒక్కో భాగం ఒక్కో చీలికలో కూరుకుపోతున్నట్టు అనిపించింది. ఇదేమిటి అన్న నా ప్రశ్నకి తప్పేంటి? అన్న మరో ప్రశ్న వచ్చింది.

ఏమని చెప్పను! నేను తప్పు అన్న ప్రతి మాటకీ తను చెప్పే నిర్వచనాలు వింటూ ఉంటే నేను నమ్ముకున్న సంప్రదాయాలు, విలువలు కార్చిచ్చులా మారి నన్నే దహించి వేస్తున్న భావన.

అర్ధరాత్రి పన్నెండు గంటలకి పరాయి మగవాడు ఫోన్ చేస్తే వాడిని కలుసుకోవడం తప్పు కాదుట.. అవసరం ఉన్నా లేకపోయినా ఫోన్‌లో గంటలు, గంటలు చాటింగ్‌లు చేయడం, విచ్చలవిడిగా తిరగడం, బార్లకు వెళ్లడం తప్పు కాదు. సంఘం నిన్ను వెలేస్తుంది అంటే సంఘం ఎవరు నన్ను వెలేయడానికి అంది.. నీకు గౌరవం ఇవ్వదు అంటే.. తనిచ్చేదేంటి.. నేనే ఇవ్వను ఆ సంఘానికి గౌరవం అంది.. ఒళ్లు కనిపించేలా డ్రెస్‌లు వేసుకోవడం తన హక్కుట.. నా డ్రెస్‌ల విషయం మాట్లాడే హక్కు ఎవరికీ లేదు అని నొక్కి చెప్పింది. భగవంతుడు ఇచ్చిన అపురూపమైన అందాన్ని బహిర్గతం చేస్తూ తీసుకున్న సెల్ఫీలు సోషల్ మీడియాలో ప్రదర్శనకి పెడుతుంది. నాన్నా! ఒక అమ్మాయి మగవాడితో అవసరం ఉన్నా లేకపోయినా కల్పించుకుని గంటలు, గంటలు మాట్లాడడం, వాడిచుట్టూ తిరగడం, తనని తాను దిగజార్చుకోవడం అని నువ్వు నాకు చెప్పిన మాట ఎప్పటికీ మర్చిపోలేదు నేను.. స్నేహానికి ఆడా, మగా తేడా లేదు అంది.. బిసి నాటి మాటలు, ఆలోచనలు మానేయి... మారు.. నువ్వు కూడా కొంచెం అప్‌డేట్ అవు అంది.. అంటే! అప్‌డేట్ అంటే ఏమిటో నాకు అర్థం కాలేదు.

అన్నిటికన్నా భయంకరమైన విషయం నీకు చెప్పాల్సి రావడం నా దురదృష్టం.. తను పెళ్లి చేసుకోదుట.. పెళ్లి, తాళి ఇవన్నీ తన స్వేచ్ఛని హరించే బంధనాలుట. పెళ్లి చేసుకుని ఒక కుటుంబాన్ని భరించే ఓపిక లేదు నాకు.. నాకు నచ్చిన వాడితో నచ్చినంతకాలం కలిసి బతుకుతా అంటూ పెళ్లి చేసుకోకుండా కలిసి బతకడం మొదలుపెట్టింది.. బలవంతంగా నా మనసుకి సర్దిచెప్పుకుని నా మానాన నేను బతకడం మొదలుపెట్టాను. దౌర్భాగ్యం.. ఏడాదికే అతనితో తెగతెంపులు.. కారణం అడిగితే చెప్పలేదు.. మరొకరితో సహవాసం ప్రారంభించింది. తన పద్ధతి నచ్చని నేను తనకి దూరంగా ఉండడం మొదలుపెట్టాను. కానీ, ఎంతదూరం పారిపోయినా ఈ బంధం నా వెంటే వస్తుంది కదా! తెలిసిన వాళ్లు, తెలియని వాళ్లు నీ కూతురు పెళ్లి కాకుండా సహజీవనం చేస్తుందిట కదా అని ప్రశ్నిస్తుంటే ఏమని సమాధానం చెప్పాలో అర్థం కాలేదు. నాకు ఏమాత్రం అవగాహన లేని సహజీవనం గురించి నేనేం చెప్పగలను! దాని జీవితం దానిష్టం అంటూ తప్పించుకోవాలని చూసాను. కానీ మరో పిడుగు.. అది పిడుగు కాదు.. నిప్పుల వాన.. రెండోసారి దానికి ఆ జీవితం నచ్చలేదు... మరో జీవనవిధానం ఎన్నుకుంది.

స్వలింగ సంపర్కమట... మగవాడు తనమీద పెత్తనం చేస్తున్నాట్ట... ఆధిపత్యం చేలాయిస్తున్నాడుట. తనని శాసిస్తున్నాడుట. అందుకే మరో అమ్మాయితో కలిసి బతుకుతున్నది అని తెలిసింది. మిన్ను విరిగి మీద పడడం అంటే ఏమిటో తెలిసింది. నా కూతురుని నా కూతురు కాదు అని చెప్పలేను. చెప్పినా లోకం నమ్మదు కదా! ఒళ్లు తెలియని ఆవేశంతో వెళ్లి చెంప చెళ్లుమనిపించాను. పాదాలు నేల మీద ఆనించి నడుస్తావా... తల కిందికి పాదాలు పైకి పెట్టి నడుస్తావా! ప్రకృతి విరుద్ధంగా బతకడం ఏమిటి? నీది ఒక బతుకా? అని చెడా మడా తిట్టాను. నాకు తను చేసిన సత్కారం చెప్పనా! నా జీవనశైలి నచ్చకపోతే నా దగ్గరకు రాకు.. నీకు కూతురు లేదు అని చెప్పు... నాకు అమ్మ లేదు అని నేను చెబుతా అని తనే ఆ విషమ సమస్యకి మంచి పరిష్కారం చెప్పింది.

పసిపిల్ల దగ్గర నుంచీ నా కంటి రెప్పలా చూసుకున్నాను. మలమూత్రాలు తీశాను, నా గుండెలమీద నడిపించాను. పెద్దమనిషి అయినప్పుడు ఏం జరుగుతుందో అర్థంకాక అయోమయంగా చూస్తూ ఉంటే మైల బట్టలు కూడా ఉతికాను. నేనెప్పుడు అసహ్యించుకోలేదు, అపురూపంగానే చేసాను. ఇవన్నీ నువ్వేనా చేసేది ప్రతి తల్లి చేసేవే అన్నది. పెద్ద ఏదో త్యాగం చేసినట్టు ఫీల్ అవుతావేంటి అంది.. సమాధానం ఏమని చెప్పను!

నాన్నా! ఇంక తనకి నా అవసరం లేదు.. నాకు అవసరం అయిన అమ్మ, నువ్వు లేరు.. ఇంకా నేనెవరికోసం బతకాలి అని శూన్యం వైపు సాగిపోతుంటే మినుకు, మినుకు మంటూ వెలిగిందో గమ్యం.

విశాలమైన పాఠశాల ప్రాంగణంలో రేకులు విప్పుకుంటున్న లేలేత మొగ్గలు నా వైపు చూసి చేతులు ఊపుతున్నారు..

రేపటి ఉషోదయంలో విచ్చుకునే ఆ నవకుసుమాల పరిమళాలు జగత్తు అంతా నిండిపోయి, నువ్వు, నేను, మనలాంటి మరికొందరు ఆశించే మరో ప్రపంచ ద్వారాలు తెరుచుకుంటాయన్న ఆశతో రేపటి వైపు ఎగిరిపోవడానికి రెక్కలు సవరించుకుంటున్న ఆ చిన్నారులకి దిశా నిర్దేశం చేయడానికి అటువైపు వెళ్తున్నాను.. నన్ను దీవించు నాన్నా..

నీ కూతురు ★




పసిపిల్ల దగ్గర నుంచీ నా కంటి రెప్పలా చూసుకున్నాను. మలమూత్రాలు తీశాను, నా గుండెలమీద నడిపించాను. పెద్దమనిషి అయినప్పుడు ఏం జరుగుతుందో అర్థంకాక అయోమయంగా చూస్తూ ఉంటే మైల బట్టలు కూడా ఉతికాను. నేనెప్పుడు అసహ్యించుకోలేదు, అపురూపంగానే చేసాను. ఇవన్నీ నువ్వేనా చేసేది ప్రతి తల్లి చేసేవే అన్నది. పెద్ద ఏదో త్యాగం చేసినట్టు ఫీల్ అవుతావేంటి అంది.. సమాధానం ఏమని చెప్పను!




కొత్త విద్యావిధానం ప్రాథమిక విద్య మాతృభాషలో జరగాలని నిర్దేశిస్తున్నది. కానీ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు ఇలాంటి ఒక నిబంధన, విధానం ఉన్నదన్న విషయమే తెలియనట్టు వ్యవహరిస్తున్నాయి. ప్రాథమిక విద్య మాతృభాషలో జరగాలని చెప్పడంలో ఏ విధమైన ఛాందసత్వాన్ని చూడనక్కరలేదు. అది శాస్త్రీయమైన చింతన. ఇరుగు పొరుగు రాష్ట్రాలలో, ప్రపంచ దేశాలలో మాతృభాషకు ఉన్న గౌరవ ప్రతిష్టలు మన తెలుగు

# అమ్మభాష పరిరక్షణ శా

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవానికి ఉద్విగ్నభరిత నేపథ్యం ఉంది. పాకిస్తాన్‌లో అంతర్భాగంగా ఉన్నప్పుడు తూర్పు పాకిస్తాన్ (ఇవాల్టి బంగ్లాదేశ్) ప్రజలు బెంగాలీ భాషకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఢాకాలో (బంగ్లాదేశ్ రాజధాని) విశ్వవిద్యాలయ విద్యార్థులు, వైద్య విద్యార్థులు వేల సంఖ్యలో ఫిబ్రవరి 21, 1952న ప్రదర్శన నిర్వహించారు. పాకిస్తాన్ ప్రభుత్వం వారి కోరికను తిరస్కరించడమే కాదు, కాల్పులు జరిపింది. ఆ దారుణ మారణకాండలో ఆరుగురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. అమ్మభాష కోసం జరిగిన బలిదానాలివి. బంగ్లాదేశ్ ఆవిర్భవించిన తర్వాత సంఘటనను దృష్టిలో పెట్టుకొని వారి అభ్యర్థన మేరకు 1999 నవంబర్‌లో యునెస్కో ఫిబ్రవరి 21వ తేదీని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా గుర్తించి ప్రకటించింది. ఫిబ్రవరి 21, 2000 సంవత్సరం నుండి అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలు గత రెండు దశాబ్దాలకు పైగా '11 భాషల రోదసిలో ప్రతి పదమూ ఒక మెరిసే నక్షత్రం' అనే నినాదంతో నిర్వహిస్తున్నారు.

యునెస్కో 2008 సంవత్సరాన్ని అంతర్జాతీయ మాతృభాషా సంవత్సరంగా కూడా ప్రకటించింది. 2012 సంవత్సరం మాతృభాషలో విద్యాబోధన ప్రాముఖ్యాన్ని గుర్తించవలసిన సంవత్సరంగా ప్రకటించింది.

2019 సంవత్సరాన్ని మూలవాసుల భాషల ఏడాదిగా ప్రకటించి ఆ భాషల అభివృద్ధి కోసం ఐక్యరాజ్య సమితి అనేక కార్యక్రమాలు రూపొందించి, నిర్వహించింది. సభ్యదేశాలు కూడా తమ స్థోమతనను సరించి, ఐ.రా.స. సందేశాన్ని అనుసరించి మూల భాషల అభివృద్ధి కోసం తీర్మానాలు చేశాయి. మెక్సికోలోని లాస్‌పినాస్ నగరంలో జరిగిన ముగింపు సమావేశంలో మాతృభాషల పరిరక్షణ కోసం 2022-2032 దశాబ్దిని మూలవాసుల మాతృ భాషల దశాబ్దంగా జరుపుకొంటూ భాషా పరిరక్షణ కోసం తీసుకోవలసిన చర్యలపై చర్చించింది. ముఖ్యంగా వ్యూహాత్మకమైన ఎనిమిది దిశానిర్దేశాల ద్వారా భాషలను ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి చేయవచ్చని తీర్మానించింది. యునెస్కో ఎన్నో దిశానిర్దేశాలు చేసింది.

ఎన్ని మాతృభాషా దినోత్సవాలు (ఆగస్టు 29, గిడుగువారి జయంతి): ఎన్ని అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాలు జరుపుకున్నా మన మాతృభాష ఆశించిన స్థాయిలో అభివృద్ధి చెందక దిగ జారిపోవడం శోచనీయం. తెలుగుభాష ఒకప్పుడు ప్రవాసాంధ్రులతో దాదాపు 18 కోట్లమంది వ్యవహర్తలతో జాతీయస్థాయిలో రెండోస్థానంలో, ప్రపంచస్థాయిలో 15వ స్థానంలో ఉండేది. ప్రస్తుతం తెలుగుభాష జాతీయస్థాయిలో 4వ స్థానంలో ఉంది. రెండో స్థానంలో బెంగాలీ, మూడోస్థానంలో మరాఠీ భాషలున్నాయి.

'దేశ భాషలందు తెలుగు లెస్స'గా శ్రీనాథుడు, శ్రీకృష్ణ దేవరాయలు వంటి మహాకవులు కీర్తించారు. అప్పయ్య దీక్షితులు అనే సంస్కృత పండితుడు ఆంధ్రుడిగా జన్మించడం, ఆంధ్రభాష మాతృభాషగా కలిగి ఉండటం ఎన్నో జన్మల తపః ఫలమని వేనోళ్ల కొనియాడారు.

ఏడీ క్యాంప్‌బెల్ అనే పాశ్చాత్య పండితుడు 'శబ్ద సంపదలోనూ, శబ్ద సౌష్టవంలోనూ, భావ వ్యక్తీకరణ లోనూ, శ్రావ్యతలోనూ, తెలుగుకు తక్కిన భాషలు సాటిరావు' అని 1816లో తెలుగు వ్యాకరణ గ్రంథం పీఠికలో మెచ్చుకున్నాడు. 'హెన్నీమోరిస్' అనే మరో పాశ్చాత్య పండితుడు (1890), నిరక్షర కుక్షి మాట్లాడినా, తెలుగు శ్రవణానందకరంగా ఉంటుంది. తెలుగు ద్రావిడ భాషలన్నింటిలో మధురాతి మధుర మైంది. ఒకనాటికి జాతీయ భాష కాగలిగిన అర్హత తెలుగుభాషకు ఉందని ప్రశంసించాడు. ప్రసిద్ధ తమిళ కవి సుబ్రహ్మణ్య భారతి 'వెన్నెల్లో పడవ ప్రయాణం చేస్తూ అప్పుడే వికసించిన మల్లెపూలను ఆఘ్రాణిస్తే కలిగే అనుభూతి తెలుగుభాష వింటున్నప్పుడు కలుగుతుందని' సుందర తెలుంగుగా అభివర్ణించాడు. ఇంత గొప్పతనం ఉన్న మనభాష నిరాదరణకు గురి కావడం బాధాకరం.

యునెస్కో గణాంకాల ప్రకారం ఏ భాషా వ్యవహర్తల సంఖ్య ఆ భాష మాట్లాడేవారి జనాభాలో 30 శాతానికి తక్కువగా ఉంటే ఆ భాషను మృత భాషగా పరిగణిస్తారు.

యునెస్కో గణాంకాల మేరకు ఇప్పటికే ప్రపంచంలో ఉన్న ఆరువేల భాషల్లో మూడువేల భాషలు మృతభాషలైనట్లు తేలింది. తెలుగుభాష కూడా అలాంటి ప్రమాదపు అంచున ఉందని యునెస్కో ఇప్పటికే హెచ్చరించింది. ఆ ముప్పే ఎదురైతే ఆ పాపం ఎవరిది? భాష మనుగడను దెబ్బతీసే అనాలోచిత నిర్ణయాలు చేసే ప్రభుత్వానిదా? తల్లిభాష ఉనికి దెబ్బ తింటున్నా ఉపేక్షా భావంతో ఉన్న మనందరిదీనా? భాషా దినోత్సవాలు జరిపి నంత మాత్రాన మాతృభాషా పరిరక్షణ జరుగదు. ప్రభుత్వాలు భాషాభిమానులను భాగస్వాములను చేసి చిత్తశుద్ధితో కృషిచేయాలి. ప్రభుత్వాలు కళ్లు

రాష్ట్రాలలో ఎందుకు లేవు? నిజానికి ఇప్పుడు అభివృద్ధి చెందిన దేశాలలో మొదటి వరసలో ఉన్న చాలా దేశాలు తమ మాతృభాషనే నమ్ముకున్నాయి. పర భాషా వ్యామోహంతో అమ్మభాషను నిర్లక్ష్యం చేయడం క్షమించరానిది. 'అమ్మభాషను పరిరక్షించుకోవడం సామాజిక అవసరం'. 'దేశ క్షేమానికి భాషా క్షేమం పునాది' అని వ్యవహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు రామమూర్తి చెప్పేవారు.

# శ్వేత సత్యం

తెరవకుంటే ఇంట్లో అయినా రేపటి తరం వారికి తెలుగును నేర్పాలి.

మాతృభాష ఉనికిని ప్రపంచీకరణ ప్రభావం దెబ్బతీస్తున్నది. ప్రపంచాన్ని కుగ్రామంగా మార్చే లక్ష్యంతో ఉన్న ప్రపంచీకరణ వివిధ దేశాల మీద, విభిన్న జాతుల 'సంస్కృతుల మీద, వాటి జీవన విధానంపైన తీవ్రమైన ప్రభావం చూపుతున్నది. విభిన్నజాతుల, వివిధ భాషల సంస్కృతులతో విలసిల్లే భారతదేశంలో ప్రవేశించిన తర్వాత స్థానికంగా ఉన్న మాతృభాషలు తమ ఉనికిని కోల్పోతున్నాయి. ప్రపంచీకరణ ప్రభావం తెలుగు భాషా సంస్కృతులు ఎందుకు పనికిరానివిగా ప్రచారం చేస్తూ ప్రజల్లో భ్రమలను కల్పించింది. ఆంగ్లభాష ఒక్కటే ఉద్యోగాలను కల్పించగలదు అనే మానసిక స్థితిలోకి ప్రజలను నెట్టి వేయడంలో దాదాపు సఫలీకృతమైంది. ధనిక దేశాల సంస్కృతే అసలైన సంస్కృతిగా భ్రమ కల్పించింది. వారి భాషే నాగరిక భాష అన్న విష ప్రచారంతో భాషా సంస్కృతులను ఏకకాలంలో తెలుగు నేలమీద విస్తరింపజేసింది. పాలనారంగంలో ఉత్తర ప్రత్యుత్తరాలను తెలుగుభాషలో నిర్వహించాలన్న అధికార భాషా సంఘం వారి ఉత్తర్వులు సైతం ఆచరణలో విఫలమయ్యాయి.

ప్రపంచీకరణ విష ప్రభావంతో ఆంగ్లభాషా ప్రభావం ప్రజల్లో బలీయంగా నాటుకుంది. బడుగు బలహీనవర్గాల ప్రజలు సైతం ఆర్థిక స్థోమత లేకున్నా తమ పిల్లలను కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఆంగ్ల మాధ్యమంలో చదివించాలన్న పట్టుదల పెరిగింది. ప్రజల ఆకాంక్ష ఇదేనంటూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమాన్ని ప్రవేశ పెట్టింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఆంధ్రప్రదేశ్‌ను అనుసరించి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. ఆంగ్ల మాధ్యమ బోధన ఐచ్ఛికంగా నేర్పాలి. నిర్బంధం కారాదు. భాషాభిమానులు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని నిరసిస్తున్నారు. ప్రభుత్వాలు పదోతరగతి వరకు ప్రథమ భాషగా మాతృభాషను చదివే నిబంధనను చిత్తశుద్ధితో అమలు చేసేవిధంగా భాషాభిమానులు పట్టుదలతో ప్రయత్నం చేయాలి.

కార్పొరేట్ విద్యాసంస్థలు ఇంటర్మీడియట్ స్థాయిలో మార్కుల సాధనకోసం మాతృభాష తెలుగు స్థానంలో సంస్కృతాన్ని నిర్బంధంగా చదివించేందుకు చేసే ప్రయత్నం మాతృభాష ఆదరణ కోల్పోవడానికి ప్రబలమైన కారణం. తెలుగుభాషకు తీరని ద్రోహం. ఇది తెలుగుకు జరుగుతున్న అన్యాయం కోణం నుంచి మాత్రమే చెప్పడమే కాని, సంస్కృతాన్ని ద్వేషించడానికి కాదు. మార్కుల పేరుతో తెలుగును పక్కన పెట్టే వాతావరణం నిరసించవలసినదే. దేవనాగరలిపి అక్షరాలు రాకున్నా ప్రతి సంవత్సరం నిర్బంధంగా లక్షలాది మంది విద్యార్థుల చేత సంస్కృతాన్ని చదివిస్తున్నారు. ఉన్నత విద్యాశాఖా మంత్రులు కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు సమావేశాలు ఏర్పాటు చేసి పదోతరగతిలో సంస్కృతం చదివిన వారికి, దేవనాగరలిపిలో రాయగలిగిన వారికి మాత్రమే సంస్కృతం చదివే అవకాశం కల్పించాలి. మిగిలిన విద్యార్థులు విడిగా తెలుగుభాషను చదివే విధంగా చట్టం చేయాలి. ఈ విషయంలో అధికార భాషా సంఘాలు, మాతృభాషాభిమానులు పట్టుదలతో




డా॥పి.వి.సుబ్బారావు

రిటైర్డ్ ప్రొఫెసర్


ప్రయత్నం చేయాలి. రాష్ట్ర ప్రభుత్వాలు వారికి సహకరించి తెలుగుభాషను ప్రోత్సహించాలి.

అప్పర్ ప్రైమరీ పాఠశాలలన్నింటిలో రాష్ట్ర ప్రభుత్వాలు అర్హులైన తెలుగు ఉపాధ్యాయులను నియమించి తెలుగు భాషా బోధనను నిర్మాణాత్మకంగా కొనసాగేలా చేయాలి.

ఇంగ్లీషు కాన్వెంటు పాఠశాలల్లో తెలుగు మాట్లాడిన విద్యార్థులను శిక్షించే అమానుష సంప్రదాయాన్ని కఠినచర్యల ద్వారా అరికట్టాలి. అవసరమైతే ఆ సంస్థల గుర్తింపును ప్రభుత్వం రద్దు చేయాలి.

అధికార భాషా సంఘాల ఆధ్వర్యంలో తెలుగు అకాడమీ సహకారంతో ఒక సమగ్రమైన తెలుగు – తెలుగు నిఘంటువును తయారు చేయించాలి. గ్రాంథిక పదాలకు సరళమైన వ్యవహారిక పదాలను సూచించాలి. తెలుగు జాతీయాలు, సామెతలు, వివిధ ప్రాంతాల్లో ఉన్న మాండలిక పదాలను క్రోడీకరించి ప్రామాణికంగా రూపొందించాలి. ద్రావిడ భాషలన్నింటిలో సమగ్రమైన నిఘంటువుల రూపకల్పన ఎప్పుడో జరిగింది.

అధికార భాషా సంఘాలు జిల్లా స్థాయిలో ఏర్పాటుచేసి పాలనాభాషగా, బోధనా భాషగా తెలుగును పర్యవేక్షించే ప్రయత్నం చేయాలి. అధికార భాషా సంఘాలు అధికారం లేని నామమాత్రపు సంఘాలుగా కొనసాగితే ప్రయోజనం శూన్యం.

తెలుగు తెలిసిన వారితో విడిగా తెలుగులో మాట్లాడాలి. ప్రపంచీకరణ ప్రభావంతో ఆంగ్లభాషా పాలకులుగా మారినవారు మాతృభాషాభిమానంతో మసలుకోవాలి. తమ పిల్లలకు తెలుగు రాదని ఆడంబరంగా చెప్పుకునే పద్ధతికి స్వస్తిపలకాలి.

ప్రభుత్వాలు సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో మాదిరి రాష్ట్ర ప్రభుత్వ సర్వీసు కమీషన్ పరీక్షల్లో గ్రూపు I, II, III, IV అన్నింటిలో తెలుగు భాషా సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా మార్చాలి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ సచివాలయాల పరీక్షల్లో ప్రస్తుతం నామ మాత్రంగా ఉన్న తెలుగు ప్రాధాన్యాన్ని కనీసం 25 మార్కులకు పెంచాలి. తెలుగులో లేఖారచన, దరఖాస్తులు, ఫిర్యాదులు వంటి వాటితో పాటు జాతీయాలు, సామెతలు వంటి వాటిని చేర్చాలి.

ప్రభుత్వాలు మాతృభాషా పరిరక్షణకు ఈ సూచనలు పాటిస్తారని ఆశిద్దాం. ★




అధికార భాషా సంఘాల ఆధ్వర్యంలో తెలుగు అకాడమీ సహకారంతో ఒక సమగ్రమైన తెలుగు – తెలుగు నిఘంటువును తయారు చేయించాలి. గ్రాంథిక పదాలకు సరళమైన వ్యవహారిక పదాలను సూచించాలి. తెలుగు జాతీయాలు, సామెతలు, వివిధ ప్రాంతాల్లో ఉన్న మాండలిక పదాలను క్రోడీకరించి ప్రామాణికంగా రూపొందించాలి. ద్రావిడ భాషలన్నింటిలో సమగ్రమైన నిఘంటువుల రూపకల్పన ఎప్పుడో జరిగింది.



# ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రమే దిక్కైంది!

ఆంధ్రప్రదేశ్ విడిపోయి ఏడేళ్లయినా ఏ రకంగానూ ఇంకా సిర్థపడలేదు సరి కదా సమస్యలు రాను రాను పెరిగిపోతున్నాయి. రాజధాని ఏదో ఇప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వద్ద స్పష్టత లేదు. అభివృద్ధి కార్యక్రమం ఒక్కటీ జరగడం లేదు. జీఎస్టీ ఇతర పన్నుల ద్వారా ఆదాయం పెరుగుతున్నా రెవెన్యూ లోటు దానికి మించి ఏడాదికేడాది విపరీతంగా పెరుగుతోంది. పోనీ అదేమన్నా రాబడి కోసం చేసే ఖర్చా అనుకుంటే అదేం కాదు. సంక్షేమం పేరుతో విలువైన నగదును ప్రజలకు పప్పుబెల్లాల్లా ఇష్టం వచ్చినట్లు పంచేస్తున్నారు. కనీసం ఒక్కటంటే ఒక్కటి పని చేసినట్లుగా చెప్పుకోలేని ప్రభుత్వం ఇది. ఏదైనా ఘనకార్యం చేసిందంటే పార్కులు, కలెక్టరేట్లు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాలు తాకట్టు పెట్టి చేసిన అప్పులు రూ.7 లక్షల కోట్లకు పైగా చేర్చడం. ఇందులో సంక్షేమానికి ఖర్చుచేసింది 1.23 లక్షల కోట్లు.

రాజధాని ఏదంటే ఇప్పటికీ వైకాపా ప్రభుత్వం సమాధానం చెప్పదు. మూడు రాజధానుల మీద మక్కువతో ఉంది. దానిపై బిల్లులు పెట్టి తిరిగి ఉపసంహరించుకుంది. మళ్లీ కొత్త బిల్లు పెడతామం టుంది. అన్ని ప్రాంతాల అభివృద్ధి పేరుతో జిల్లాలను పునర్విభజించి 13 నుంచి 26కు పెంచారు. అసలు మూలధన వ్యయం ఒక రూపాయి అయినా ఖర్చుచేస్తే కదా అభివృద్ధి జరిగేది. కాని అలాంటిదేం లేదు. ఎప్పుడూ రాబోయే ఎన్నికల్లో గెలుపుకోసం ప్రజలను ఎలా ఆకర్షిద్దామా అనేదే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తోంది. అందుకే ఏడేళ్లయినా సమస్యలు పరిష్కారం కాలేదని స్వయంగా ప్రధాని మోదీ పార్లమెంటులో పేర్కొన్నారు. తెలంగాణలో లబ్ధి పొందాలని ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ అప్పుడు వెనకాడలేదు. విభజన సందర్భంగా ఎలాంటి చర్చ జరపనీయలేదు. ఏపీకి అవసరమైన ఎలాంటి అంశాలు చర్చించలేదు. కాని భాజపా ఒక్కటే ఏపీ గురించి మాట్లాడింది. రాష్ట్రానికి అవసరమైన సంస్థలు ప్రస్తావించింది. వాటిని విభజన బిల్లులో పొందుపరిచేలా కాంగ్రెస్‌పై ఒత్తిడి చేసింది. 2014లో కేంద్రంలో అధికారం చేపట్టిన భాజపా ఆంధ్రప్రదేశ్ విభజన బిల్లులో ప్రస్తావించిన అంశాల్లో 80 శాతం అయిదేళ్లలోనే పరిష్కరించింది. కానీ 2014లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం ప్రభుత్వం అవినీతికి ద్వారాలు తెరిచి అభాసుపాలై ప్రజల మద్దతు కోల్పోయింది. 2019 తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం కూడా రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదు. తమ నవరత్నాలు అమలుకే ప్రాధాన్యం ఇచ్చింది. ఇంటిపన్నులు, కరెంటు ఛార్జీలు పెంచింది. చెత్తపై కొత్తగా పన్నులు వేసింది. వనరులు దోచేస్తోంది. నిత్యావసర ధరలపై అదుపు కోల్పోయింది. అవినీతి వ్యవస్థీకృతం అయింది. పోలీసు వ్యవస్థను తన చెప్పుచేతల్లో పెట్టుకుంది. శాంతిభద్రతలు క్షీణించాయి. కాని కేంద్రంలోని మోదీ ప్రభుత్వం మాత్రం రాష్ట్ర అభివృద్ధికి తాను చేయాల్సిందంతా చేస్తూనే ఉంది. ఈ నెల 17న ఏపీలో పర్యటించనున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ రూ.21,500 కోట్లతో జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్నారు. ఇప్పటికే పూర్తయిన 21జాతీయ రహదారులు ప్రారంభిస్తారు. 30 ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేస్తారు. రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం అడగకుండానే అన్నీ చేస్తోంది.



**తురగా నాగభూషణం**
సీనియర్ జర్నలిస్ట్

**రూ. 8,16,583 కోట్ల విలువైన ప్రాజెక్టులు**

కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని నిరంతరం కొనసాగించేలా ప్రాజెక్టులు, నిధులు కేటాయిస్తోంది. రాష్ట్రంలో 2020 నుంచి 2025 వరకు రవాణా, శక్తివనరులు, సామాజిక సంక్షేమం, నీటిపారుదుల, ప్రజారోగ్యం, కమ్యూనికేషన్లకు చెందిన రూ.8,16,583 కోట్ల విలువైన 503 ప్రాజెక్టులకు కేంద్రం ఆమోదం తెలిపింది. దశలవారీగా చేపట్టే ప్రాజెక్టు పనుల కోసం 2020లో రూ.1,31,358 కోట్లు, 2021లో రూ.174340 కోట్లు, 2022లో రూ.1,59,787 కోట్లు, 2023లో రూ.1,21,170 కోట్లు, 2024లో రూ.1,00,818 కోట్లు, 2025లో రూ.83,898 కోట్లు కేటాయించారు. రూ.2 లక్షల కోట్లతో జాతీయ రహదారులు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వగా అందులో సాగరమాల పథకం కింద రూ.1.64 లక్షల కోట్లతో 108 ప్రాజెక్టు



లున్నాయి. పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా గుర్తించి 100 శాతం నిధులు కేటాయించారు. ఇప్పటికి రూ.11,600.16 కోట్లు విడుదల చేశారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంకం లేకుండా ఆర్డినెన్స్ ద్వారా 7 ముంపు మండలాలు చేర్చారు. కేంద్ర ప్రభుత్వం అర్బన్ ప్రాంతాల్లో 20.40 లక్షల ఇళ్లకు అనుమతులు మంజూరు చేసినా రాష్ట్రం కేవలం 4.80 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టింది. ఈ ఇళ్ల నిర్మాణానికి కేంద్రం రూ.30,997 కోట్లు మంజూరుచేసి రూ.10,167 కోట్లు విడుదల కూడా చేసింది. కాని రాష్ట్ర ప్రభుత్వం మిగతా ఇళ్ల నిర్మాణం చేపట్టడం మాట అటుంచి పూర్తిచేసిన 4.80లక్షల ఇళ్లను కూడా లబ్ధిదారులకు అందచేయడం లేదు. కేంద్రం ఆంధ్రప్రదేశ్‌కు రైల్వేజోన్ ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. దక్షిణ కోస్తా జోన్ పేరుతో గుంతకల్, గుంటూరు, విజయవాడ డివిజన్లతో విశాఖలో ఏర్పాటుకు ఉత్తర్వులిచ్చింది. విభజన చట్టం ప్రకారం పదేళ్లలో 11 విద్యాసంస్థలు ఏర్పాటు చేయాల్సి ఉండగా 10 సంస్థలు ఇప్పటికే ఏర్పాటు చేసింది. ఐఐటీ, ఐఐఎం, ఎన్ఐటీ, ఐఐఎస్ఈఆర్, ఐఐపీయూ, ట్రిపుల్ ఐటీ, సెంట్రల్ వర్సిటీ, ఎయిమ్స్, గిరిజన వర్సిటీలు ఇప్పటికే ఏర్నాటై విధులు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రానికి 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తోంది. అనంతపురంలో 1,500 మె.వా., కర్నూలులో 1000 మె.వా. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు అనుమతిని ఇచ్చింది. అమరావతి రాజధాని నిర్మాణానికి రూ. 2,500 కోట్ల నిధులిచ్చింది. ఇంకా అమరావతిలో అభివృద్ధి పనులకు రూ.7,500 కోట్ల హడ్కో రుణం కేటాయించింది. విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతిలను స్మార్ట్ సిటీలుగా ఎంపిక చేసింది. కాకినాడలో రూ.లక్ష కోట్ల కంటే ఎక్కువ పెట్టుబడితో గ్రీన్ ఫీల్డ్ పెట్రోకెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటుకు అనుమతించింది. అయితే ఏడాదికి రూ.900 కోట్లు వయబిలిటీ ఫండ్ కావాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని కారణంగా ప్రాజెక్టుల అమలు జాప్యం జరుగుతోంది. ఇది అమలైతే 2 లక్షల మందికి పైగా ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విశాఖ- చెన్నై మధ్య

> ఎలక్ట్రానిక్- ఐటీ మంత్రిత్వ శాఖ దేశంలో పంతొమ్మిది (19) గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లకు ఆమోదం ఇస్తే అందులో ఏపీకి మూడు కేటాయించారు. ఈ మూడు క్లస్టర్లలో రూ. 6,852 కోట్లు పెట్టుబడులుగా రానున్నాయి. ఈ మూడు క్లస్టర్లలో ఇప్పటికే దాదాపు పదివేల మందికి ఉపాధి లభించింది.




పారిశ్రామిక అభివృద్ధి నడవా ప్రాజెక్టు -1కు 353 మిలియన్ల సాయం చేస్తోంది. విశాఖపట్నం, విజయవాడ, తిరుపతిని అంతర్జాతీయ విమానాశ్రయాలుగా అభివృద్ధి చేసింది.

అనంతపురం జిల్లాలోని పాలసముద్రం వద్ద జాతీయ కస్టమ్స్, ఎక్సైజ్, నార్కోటిక్స్ అకాడమీ ఏర్పాటుకు అనుమతిని ఇచ్చింది. సూరంపల్లి, విజయవాడ, వద్ద సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్స్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, నెల్లూరు జిల్లాలోని తుపిలిపల్లంలో ఎన్.ఐ.ఓ.టి., సముద్రీయ పరిశోధనా సంస్థ., విశాఖపట్నంలో ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్, నెల్లూరు జిల్లాలోని చింతలదీవి వద్ద జాతీయ కామధేను బ్రీడింగ్ కేంద్రం, తిరుపతిలో ఇండియన్ కలినరీ ఇనిస్టిట్యూట్, నెల్లూరు వద్ద ప్రాంతీయ మానసిక ఆరోగ్య, పునరావాస కేంద్రం, నిమ్మకూరు వద్ద బెల్ నైట్ విజన్ పరికరాల తయారీ కేంద్రం, అనంతపురం జిల్లా పాలసముద్రంలో బెల్ మిస్సైల్ ఉత్పాదక ప్లాంట్, రాంబిల్లిలో నావల్ ఆల్టర్నేటివ్ ఆపరేషనల్ బేస్, బొబ్బిలిలో ఉన్న నావల్ ఎయిర్ స్టేషన్, నాగాయలంక వద్ద డి.ఆర్.డి.ఓ. మిస్సైల్ పరీక్షా కేంద్రం, రూ. 500 కోట్లతో కర్నూలు జిల్లాలో నేషనల్ ఓపెన్ ఎయిర్ రేంజ్ ఇవాల్యుయేషన్ సెంటర్, రూ. 500 కోట్ల వ్యయంతో చిత్తూరులోని దళాల శిక్షణా కేంద్రం, విశాఖపట్నంలో మల్టీ మోడల్ లాజిస్టిక్ హబ్, విశాఖపట్నంలో కంటైనర్ సరుకు రవాణా కేంద్రం, కాకినాడ వద్ద మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కు, గుంటూరులో స్పైసెస్ పార్క్, విశాఖపట్నం వద్ద ఎలక్ట్రో మాగ్నటిక్ ఎన్విరాన్మెంటల్ ఎఫెక్ట్స్ సెంటర్, కృష్ణాజిల్లాలో కేంద్రీయ యోగా, ప్రకృతి వైద్య పరిశోధనా సంస్థ, స్వదేశ దర్శన్‌లో భాగంగా కాకినాడ సూప్ ఐలాండ్ కోస్టల్ టూరిస్ట్ సర్క్యూట్, నెల్లూరు కోస్టల్ టూరిజం సర్క్యూట్, విశాఖపట్నంలో ఆసియాలోనే ప్రథమ వైద్య పరికరాల తయారీ కేంద్రం వంటివి రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో 80 శాతం సంస్థలు ఇప్పటికే ఏర్నాటై పనులు ప్రారంభించాయి. ఎలక్ట్రానిక్- ఐటీ మంత్రిత్వ శాఖ దేశంలో పంతొమ్మిది (19) గ్రీన్‌ఫీల్డ్ ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్‌లకు ఆమోదం ఇస్తే అందులో ఏపీకి మూడు కేటాయించారు. ఈ మూడు క్లస్టర్లలో రూ. 6,852 కోట్లు పెట్టుబడులుగా రానున్నాయి. ఈ మూడు క్లస్టర్లలో ఇప్పటికే దాదాపు పదివేల మందికి ఉపాధి లభించింది. ఈ మూడు ఇఎంసిలు తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గంలోనే ఉన్నాయి. ఎలక్ట్రానిక్ కంపెనీలు ఈ మూడు ఇఎంసీల్లో ఏర్పాటు కానున్నాయి. ఉజ్వల పథకం ద్వారా రాష్ట్రంలో 3 లక్షల మందికి పైగా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. ఉజాలా పథకం కింద 2.20 కోట్ల ఎల్ఈడీ బల్బుల పంపిణీ చేసింది. ముద్ర యోజన ద్వారా లబ్ధిదారులకు వేల కోట్ల రుణాలిచ్చింది.

2008లో మంజూరై నిలిచిపోయిన విజయవాడలోని ప్లానింగ్, ఆర్కిటెక్చర్ స్కూల్ నిర్మాణం పూర్తి చేసింది. జల్ జీవన్ మిషన్ కింద రూ.3 వేల కోట్లకు పైగా నిధులు మంజూరుచేస్తే ఈ పథకం అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది.

**రుణసదుపాయం కల్పించిన ప్రాజెక్టులు**

ఏపీలో మండలాలు, జిల్లాల అనుసంధాన ప్రాజెక్టుకు 457 మిలియన్ యుఎస్ డాలర్లు, గ్రామీణ ప్రాంతం అనుసంధానించేలా రహదారులు -బ్రిడ్జిల నిర్మాణానికి 457 మిలియన్ యుఎస్ డాలర్లు, నిరంతర విద్యుత్ సరఫరా ప్రాజెక్టుకు 571 మిలియన్ యుఎస్ డాలర్లు, కనీసం 225 మంది నివసించే ప్రాంతాలను కలిపేలా గ్రామాలకు రహదార్ల నిర్మాణానికి 666 మిలియన్ యుఎస్ డాలర్లు, అర్బన్ ప్రాంతాల్లో తాగునీరు, మురుగుశుద్ధికి 570 మిలియన్ యుఎస్ డాలర్లు, కరవు నివారణ చర్యలకు 107.30 మిలియన్ యుఎస్ డాలర్లు, వైద్యరంగంలో మౌలిక వసతుల కల్పన ప్రాజెక్టుకు 468.10 మిలియన్ యుఎస్ డాలర్లు, ప్రకృతి వైపరీత్యాల్లో నష్ట నివారణ ప్రాజెక్టుకు 243.67 మిలియన్ యుఎస్ డాలర్లు, నీటిపారుదల, వ్యవసాయ సమ్మిళిత ప్రాజెక్టుకు 245.80 మిలియన్ యుఎస్ డాలరు, గ్రీన్ ఎనర్జీ ఇన్‌ట్రా స్టేట్ ట్రాన్స్‌మిషన్ సిస్టం ప్రాజెక్టుకు 124.84 మిలియన్ యూరోలు, ప్రకృతి ఆధారిత వ్యవసాయం ప్రోత్సాహకాలకు 129 మిలియన్ యూరోలు, - నీటిపారుదల, జీవన ప్రమాణాల పెరుగుదల ప్రాజెక్టుకు 30.బిలియన్ఎన్ల బ్యాంకురుణ సదుపాయం కల్పించింది. ★

"అవునవును. ఎగువనున్నవాళ్లంతా నిన్ను కోరుకోవడానికే ఉన్నారనుకుంటున్నావేమో! మినుములూరు సంజీవరాజే నీతో కన్నెరికం చేస్తాడని చూస్తున్నావేమో!" అక్కసు వెలిగక్కింది.

"ఏమో, ఎవడు చెప్పగలడు? సంజీవరాజే నాతో కూడుతాడో, చనిపోయిన అతగాడి తండ్రి పెద్దదేశి రాజే సమాధి నుంచి లేచివస్తాడో చూద్దాం! లేకపోతే ఆ మహనుభావులందరూ శీలవంతులుగానే ఉంటూ నన్ను మళ్లీ దిగువకు నిక్షేపంలా పంపిస్తారేమో అదీ చూద్దాం! అయినా నావృత్తి నాది. అది దేవుడిచ్చింది. దేవుడయినా ఆపలేనిది. ఇప్పటికే ఎగువదారి తొక్కడంలో నేను జాప్యం కనబరిచాను." ధీమాగా చెప్పింది కులతిలక.

"అయితే నేను నీతో రాను. ఆ పాపం నేను చెయ్యలేను." సువర్ణ గట్టి మనసుతో చెప్పింది.

"నిన్ను నిర్బంధించలేను. నా వృత్తిని నేను మానుకోనూ లేను." అంటూ మాట్లాడటానికి మరేం లేదన్నట్టుగా కట్టిన పూలమాలల్ని వెండిపళ్లెంలో పడేసి చివాలున లేచి వెళ్లిపోయింది కులతిలక. ఆమె వెళుతున్న వైపుగానే చూస్తూ నిరాశతో నిస్తేజంగా మిగిలిపోయింది సువర్ణతిలక. మరుదినమే వద్దాది సానిమేళం మేనాలు మినుములూరు కదిలివెళ్లాయి.

* * *

నందరాజ్యభవనంలో మహర్నవమినాడు ఆయుధ పూజ పెద్దఎత్తున జరుగుతుంది. పూజగదికి ఎడమ వైపున ఉన్న సింహవాహిని భవనంలో దీన్ని లెంకలు నిర్వహిస్తుంటారు. ఈ భవనం చాలా పెద్దది. ఇందులోని తూరుపు వేదిక మీద నిలువెత్తు మహంకాళీ విగ్రహం స్థాపితమై ఉంటుంది. వేనవేల ఆయుధాలు ధరించిన హస్తాలతో, విరగబోసుకున్న కేశపాశాలతో, నల్లటి ఆకారంతో, ఎర్రని నాలుకను వెలుపలికి వాల్చి, సమస్త కపాల మాలాంకృత విలాసియై, నిఖిల లోక భయంకరియై నోరుతెరుచుకుని ఉంటుంది. హఠాత్తుగా కన్నెత్తి చూసినవారికి జడుపు తప్పదన్నట్టుంటుంది.

కాళీప్రతిమ నిలిచిన వేదిక విశాలంగా ఉంటుంది. దానిమీద నాటి కాలాన కుమార్తె ప్రభావతితో పాటుగా వియ్యంకులవారి ఇంటికి విక్రమార్కుడు పంపిన మహాకృపాణాలు, కవచాలు ఉంటాయి. ఒకనాటి యుద్ధాలలో శత్రువులను కడతేర్చడానికి నందరాజులు వినియోగించిన తరతరాలకు చెందిన రకరకాల కరవాలాలుంటాయి. వీరప్రతాపగంగుడు, ప్రతాపగంగరాజు, గంగరాజులు ఉపయోగించిన బాకులు, బల్లేలు, కత్తులు, డాళ్లు ఉంటాయి. చేతుల నిండా తొడుక్కుని శత్రువు పొట్టచీల్చగల పులిగోరు తొడుగులూ ఉంటాయి.

వీటన్నింటికీ దసరా ముందటిరోజున పూజాదికాలు నిర్వహించడం నంద ప్రభువులకు వారసత్వంగా దఖలు పడిన ఆచారం. ఈ కార్యక్రమాన్ని గద్దె మీద కూర్చునే ప్రభుపుంగవులు గతంలో చేపట్టేవారు. వారి సతులు పక్కన నిలిచి భర్తలకు పూజల్లో సాయపడేవారు. కానీ, ఇరవైయ్యేళ్లుగా పరిస్థితి అది కాదు. మహాప్రభువు భైరవుడు ఎప్పుడో చనిపోయాడు. అతని కొడుకు వెంకటేశుడు కన్నబిడ్డలందరూ కన్నుమూయడంతో భార్యతో సహా అరణ్యవాసానికి వెళ్లిపోయాడు. ఇందువల్లనే ఈ బాధ్యత ఇప్పుడు మాకలిశక్తి మీద పడింది.

ఆమె పరిస్థితీ ఏమీ బాగాలేదు. వృద్ధాప్యం మీదపడినందువల్ల లొంగిపోయినట్టుగా అయింది. జీవితమంతా అలసిపోతూనే ఉండటంచేత అసుర సంధ్యకు చేరిన ఆదిత్యునిలా మారిపోయింది. అందుకే, చిత్తజాణ, నెమలిజాణ చెరోవైపునా సహాయపడుతుండగా ఉదయం బొమ్మెత్తువేళ పూజను తప్పనిసరి తంతుగా అయిందనిపించింది. అర్చన పూర్తి చేసి, చెలులిద్దరూ తోడురాగా, సింహవాహినీ ప్రాసాదం వెలుపలికి వచ్చింది. ఉద్యానంలోని రాతి పలకల చప్టా మీదకు చేరింది. మహాదేవి మాకలిశక్తి తోటలోకి వచ్చినందువల్ల ఆమె రాకకోసం అప్పటి వరకూ అక్కడ ఎదురుచూస్తున్న దాసికాజనమంతా మరికొంచెం ఆవలకు వెళ్లిపోయారు.






ఎండపొడ తగలగానే తేరినట్టుగా అయింది మాకలి. నుదుటపట్టిన చెమటను చేలాంచలంతో తుడుచుకుంటూనే చిత్తజాణ వైపుచూస్తూ,

“ఎన్నాళ్లో నాకింకా ఈ పరీక్షలన్నీను.” బాధగా అంది. ఆ మాటలకు చిత్త చిత్తం కనలినట్టయింది.

‘పాపం. మహాదేవి మాకలిది ఎంతటి కష్ట జీవితమో. చిన్నప్పుడే కోడలిగా కోటకు చేరింది. ఇంకా రాచవిధులు పూర్తిగా అవగాహన చేసుకోనే లేదు. భర్త దూరమయ్యాడు. కష్టపడి పిల్లల్ని పెంచు కొచ్చింది. శత్రువులను నిభాయిస్తూ రాజ్యాన్ని నిలుపుకుంది. ఇంతలోనే ఏడుగురు మనుమలు పైలోకాలకు దాటి పోయారు. కొడుకూ కోడలూ దూరమైపోయారు. పగవాడికీ రాకూడదు. ఈ అమ్మ కష్టం.’ మనసులోనే అనుకుంటూ,



“వయస్సు కదమ్మా. కొద్దిపాటి ఇబ్బందులు తప్పవు.” ముక్తసరిగా అంది.

చిత్త మాటల్ని పట్టించు కోకుండా ఈ తడవ నెమలిజాణ ముఖంలోకి చూసింది మాకలి.

“సంజీవరాజు ఎప్పుడు రాజ్యానికి వస్తాడో? అప్పుడుగానీ నాకీ పాట్లు తప్పవే. అప్పుడే నీకూ విశ్రాంతి.” అనేసింది.

“అంతేనమ్మా. అయినా మీకూ నాకూ విశ్రాంతి ఎక్కడుంటుంది చెప్పండి. ఏదో ఒక పని చేస్తూ ఉండా లనుకునేవాళ్లం. పనిలేని నాడు మనమే దాన్ని కల్పించుకుంటాం కూడాను.” నవ్వుతూనే పలికింది నెమలి.

“సంజీవుడు మంచివాడు. పట్టాభిషేకం చేసుకుని, రాజుగా జనంలో ఎంతో పేరు తెచ్చుకుంటాడు. అతని అనుశాసన అంతటిది. అతని శౌర్య పరాక్రమాలు ఎనలేనివి. అన్నింటికీ మించి అతని మానవత అమృతోపమానం. నేనంటే తనకి పిచ్చి ప్రేమ. ఎన్నాళ్లయిందో యువరాజును చూసి!” మాకలిశక్తి మనుమడిపై ప్రేమానురాగాలు కురిపించింది. అందుకు నెమలి ప్రతిస్పందిస్తూ,

“ఒక్కమాట మాత్రం నిజమమ్మా. జీవితమంతా హారతి కర్పూరం చేసి సంజీవరాజును రాణీ మోదమ్మ దిద్దితీర్చింది.” మనసు విప్పార్చుకుంది. ఆ మాటలకు మాకలి మరింతగా పొంగిపోయింది. అలాంటప్పుడే ప్రాధాన్యం గల మరొక అంశమేదో స్ఫురణకు వచ్చినట్టుగా,

“పట్టాభిషేకం సంగతి సరే, ముందుగా యువ రాజులవారికి మంచి పిల్లని తెచ్చి పెళ్లిచెయ్యాలనేది నా ఉద్దేశం.”

మాకలమ్మ ఇలా అనగానే ఈసారి చిత్త అందుకుపోయింది.

“మనం తేవడం దేనికమ్మా. మినుములూరులో యువరాణులకు కరువేంటి.” చనువారా అంది. ఆమె ఎంతప్రేమగా అన్నప్పటికీ మాకలి మనసు పూర్తిగా తెలుసుకోలేకపోయిందనే యోచనతో కొంచెం కోప్పడినట్టుగా చిత్త వైపు చూసింది నెమలిజాణ. ఆ చూపులకు చిత్తజాణ సర్దుకుంది.

మహాదేవి సంశయాలు నెమలికి తెలుసు. వివాహం కారణంగా దేశిరాజులకు పట్టిన గతి గుర్తుండటం వల్లనే మాకలిశక్తి ఇప్పుడిలా బెంగ పడుతోందనీ తెలుసు. అందుకనే సంజీవరాజును ముందుగా ఒక ఇంటివాడిని చేసి, ఆనక కిరీటధారణ చేస్తే మంచిదన్న ఆమె లోలోపలి మాటా తెలుసును. ఇవన్నీ తెలిసిందువల్లనే,

“మోదమ్మవారికి వర్తమానం పంపలేక పోయారా.” చిత్తమాటను పూర్వపక్షం చేస్తున్నట్టుగా వినమ్రంగా పలికింది.

“ఆ..ఆ.. పంపానులే. సంజీవరాజుకు పెండ్లి చెయ్యడం ఉత్తమమని, సంబంధాలు చూడమని మీ మినుములూరు రాణీగారికి కబురుపెట్టానులే. ప్రత్యేకంగా జాబురాసి వార్తాహరుడితో పంపించాను కూడాను.” వివరణ పోల్చింది మాకలి.

“మరికనేం. మంచిపనే చేశారు.” నెమలి జాణ అంది.

“ఏమోనే. పూర్వంలా లేదు పరిస్థితి. ఒకప్పుడు నందరాజ్యంలో మెట్టపల్లాల భేదాలే ఉండేవి. ఇప్పుడలా కాదు. కులాలు పుట్టు కొచ్చాయి. జాతుల తేడాలతో మన్యం రగలిపోతోంది. నాలుగు ఊళ్లకు ప్రతినిధిగా ఉంటాడని మనం ఎవణ్ణయినా దుర్గనాయకుడని అందలం ఎక్కిస్తే చాలు. తనే గొప్పవాడినని వాడు విర్రవీగిపోతున్నాడు. తనకో కులం సృష్టించుకుంటున్నాడు. తన కింది వాళ్లందరినీ కడకొమ్మున ఉంచుతున్నాడు. అందుకే, నందంలో ఎలాంటి పిల్ల దొరుకుతుందో సంజీవుడికి. పిల్లని చూడగలం. ఆ పిల్ల మనసులోకి దూరి చూడలేం.” వాపోయింది నందమహాదేవి.

“అదేంలేదమ్మా. సంజీవుల విషయంలో మీరేం బెంగపడకండి. యువరాజులవారికి అంతా మంచే జరుగుతుంది. మన రాజ్యానికి శుభమే ఒనగూరుతుంది.” చీరకొంగుతో రాజమాతకు వీవన చేస్తూ భరోసాగా పలికింది నెమలి. అప్పటికే ఎక్కువగా మాట్లాడినట్టుగా మాకలి భావించిందో ఏమో,

“వెళదాం.” అంటూ రాతి చప్టాను వదిలి పెట్టేసింది. వీవన ఆపేసి ఆమె వెనుక చేరింది నెమలి. అనుసరించింది చిత్త.

* * *

తూర్పు కనుమల్లోని కోట్ల, దోరశి, పసిబయలు ప్రాంతాలవారంతా చీమల బారుల్లా మినుములూరు కొండలవైపు తరలిపోతున్నారు. విజయదశమి రోజున ఆ గిరుల్లో జరిగే తీర్థ మహోత్సవాన్ని తిలకించేందుకు ఉత్సాహంగా బయలుదేరి వెళుతున్నారు.

ఆశ్వీయుజ, కార్తీకాల దసరా మాసంలో బారెడు పొద్దెక్కితేనేగానీ కోనజనం సాధారణంగా ఇళ్లు వదిలిపెట్టబోరు. అలాంటి వారంతా కోడిజామునే బయలుదేరిపోయారు. ఇలా మినుములూరు విచ్చేస్తున్న వీరందరికీ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా యువ రాజు సంజీవుడు అన్ని ఏర్పాట్లూ చేయించాడు.



డా॥ చింతకింది శ్రీనివాసరావు

స్వయంగా తానే వీటిని పర్యవేక్షిస్తున్నాడు. ఎద్దుల బళ్ల మీద వచ్చేవారు ఎక్కడ పశుగణాన్ని కట్టి ఉంచాలి? నడచివచ్చేవారి కోసం మరెక్కడ చలి వేంద్రాలు నెలకొల్పాలి? తీర్థప్రజ ఆకలిదప్పులు తీర్చేందుకు ఇంకెక్కడ అంబలి కేంద్రాలు తెరి పించాలి? వంటి విషయాలన్నింటినీ అప్పటికే స్థిరపరిచాడు. మినుములూరుకు సమీపానఉండే వంటలమామిడిపల్లెలో దూరాభారాల నుంచి వచ్చేవారు వండి వార్చుకోవడానికి, వడ్డన చేసుకోవడానికి సదుపాయాలు కల్పించాడు. అడ్డాకుల విస్తరంటలు, వంటపుల్లలు, మంచినీళ్లదిప్పలు సిద్ధపరిచాడు. ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్య నిర్వహణ జరిపిస్తున్నాడు.

మామూలుగా అయితే నంద, మత్స్యరాజ్యాల ఏకైక వారసుడైన సంజీవరాజుకు దసరా కంటే గిరివాసులు చైత్రమాసంలో జరుపుకునే ఇటింపండగ, మార్గశిర పలకం నెల దాటాక వచ్చే సంకురాత్రి, మాఘంలో చేసుకునే శివరాత్రి, కొర్రలు పండి ఇంటికి చేరే వేళ జరిపే కొర్రకొత్త, నంది పండగ అంటేనే మక్కువ. కానీ, ఈ మధ్య దసరా సంబరాలనూ పెద్దఎత్తున చేపడుతున్నాడు. భావినేతగా ఇరు రాజ్యాల ప్రజల మనోభావాలకు విలువ ఇవ్వాలి కాబట్టే, విజయదశమి తీర్థానికి ప్రాధాన్యతనిచ్చి పనిచేస్తున్నాడు. సంజీవుడి తల్లి మోదమ్మకు ఇదంతా సమ్మోదాన్ని కలిగిస్తోంది. బిడ్డ ప్రయోజకుడై ప్రజలను తోబుట్టువుల్లా చూసుకుంటున్నాడన్న భావన ఆమెను సంతోషపెడుతోంది. పేరుకు తగ్గట్టే సంజీవుడు పేదలపాలిట సంజీవుడే. వాళ్ల కష్టం తనదిగా భావించి పరిష్కరిస్తుంటాడు.

ప్రతీ సంవత్సరం కంటే ఈ ఏడాది మరింతగా జనం దశమి పరసలో పాల్గొనేందుకు ప్రధాన ఆకర్షణ లేకపోలేదు. వద్దాది నుంచి వచ్చిన సానిమేళాలే ఈ ఆకట్టు. మున్నెన్నడూ ఈ మేళాలు కొండలు ఎక్కేవే కావు. మినుములూరు చుట్టుపక్కల జనపదాలకు చెందిన కొందరు యువకులు సంజీవరాజును ఈ తడవ బాగా పట్టుపట్టారు. వారంతా ఆస్థానంలో బాధ్యత గలిగిన కొలువు గాళ్ల పిల్లలు. మేళాలు తప్పని సరిగా గిరులు పట్టవలసిందేనని బతిమలాడారు. కుదరదంటే, అలిగారు. కూడదంటే కినిశారు. చివరికి అనుమతి సంపాదించ గలిగారు. దసరా నాడు వంట్లమామిడి గ్రామ వేదికపై మేళం పెట్టుకోవడానికి యువరాజును ఒప్పించారు.

అసలే పర్వదినం. ఆ మీదట సానిమేళం. చెప్పేదేముంది. కొండ గొర్జీలన్నీ నిండిపోయాయి. అటు మత్స్యరాజ్యం నుంచీ, ఇటు నందం నుంచీ ప్రజాళి ఉవ్వెత్తున ఎగసిపడటంతో మన్యంలో కలకలం రేగుతోంది. ఉదయాన్నే ఊళ్లల్లో బయలు దేరిన జనం దారిపొడవునా తమదే రాజ్యమన్నట్టుగా తూలుతున్నారు. తబలా వంటి తుడుం వాయించు కుంటూ నృత్యాలు చేస్తూ వచ్చేవారు కొందరు. అడవిలో తిరిగే గురగేదె కొమ్ముతో తయారు చేసిన తూతు గొమ్ము ఊదుకుంటూ కాకరబీకరగా విచ్చేసేవారు మరికొందరు. నగారా వంటి నరికెను ఆపసోపాలు పడుతూ మోస్తూనే బడబడావాయిస్తూ వస్తున్నవారు ఇంకొందరు.

దారి పొడవునా వేటచేస్తూ వస్తున్నవారి సంఖ్యా తక్కువేం కాదు. గురగేదె కనబడితే పదుగురూ కలిసి సాగించే సోపువేటకు దిగి, దాన్ని చంపి, చీల్చి, కాల్చి సరిసమానంగా పంచుకు తింటున్నారు. మరికొందరయితే అల్లెతాటి నార విలుబద్దలతో పిట్టల్ని కొడుతున్నారు. మరికొంతమంది మటుకు దుర్గాభక్తులుగా తమ ఊరి లెంకలను, పూజారులను వెంటబెట్టుకుని భజనలతో నడుస్తున్నారు. డొంకల దారుల్లో మిడతలు ఎదురుపడినప్పుడు పితృదేవతలైన పెతరలుగా వీటిని భావించి నమస్కారాల జోరులు చెల్లిస్తున్నారు.

కల్లు సంగతయితే చెప్పనక్కరలేదు. బహు ప్రీతిగా కల్లుదిప్పలు భుజాన వేసుకుని నడిచే వారెంతోమంది. కణుజు మాంసంతో వండిన దుమ్ముకల్లు పూటుగా సేవించి వీరిలో కొంతమంది తూలుతున్నారు. చెక్కల కట్టలు వేసి వండిన కల్లు తాగి ఇంకొంతమంది పడిపడిలేస్తున్నారు. సామబియ్యంతో కాచిన పిండి పెండెపు కల్లును మరికొంతమంది అపురూపంగా గుటకలు వేస్తున్నారు. కుర్రజట్టయితే తియ్యని పిట్టసోరి కల్లును అపురూపంగా మింగుతోంది.

మహిళల హడావుడీ తక్కువగా ఏమీలేదు. కొండదారుల్లో కనబడిన పువ్వునల్లా తుంచి సిగలో తురుముకుంటున్నారు. అక్కడక్కడ ఎదురవుతున్న కుగ్రామాల కాంతలను ప్రేమగా పలకరిస్తున్నారు. వాళ్లకు పువ్వులు అందజేసి నేస్తం కట్టుకుంటున్నారు. ఆనందంగా నేస్తులతో కలిసి పూలను ముడుచు కుంటున్నారు.

ఇలా జనమంతా వేళలన్నీ మరచి కంపల చిదుగుల బాటలు మీరుతున్నారు. తోపుల చివటలు మళ్లుతున్నారు. కొండకాలువల జోరెలు దాటుతున్నారు. చిక్కుపొదల జోవర్లు గెంతుతున్నారు. లోయల లోవలను అధిగమిస్తున్నారు. కొండచెంపల లొద్దులను, తీగలు అల్లుకున్న పొదలను తొక్కుతూ ముందడుగు వేస్తున్నారు. ఎదగీతవేళ, మధ్యసత్రం వేళ దాటి, సాయంత్రం అయిదుగంటల పులివేళకు సమూహాలు సమూహాలుగా గమ్యస్థానానికి చేరుకుంటున్నారు.

* * *

అంతులేని సంతోషంతో మినుములూరు దసరాతీర్థంలో భాగం పంచుకునేందుకు, వంటల మామిడిలో జరిగే సానిమేళాన్ని తిలకించేందుకు వెళుతున్న పల్లెవాసుల్లో కోట్లమన్యపు మండివలస గ్రామప్రజలూ ఉన్నారు. గోనెబెద్ద మీద, గుర్రాల మీద వంటపాత్రలూ, దినుసులూ నడిపిస్తూ వారంతా ముందుకు పోతున్నారు. వీళ్లకు సేవలు చేయడానికి, సాయంగా నిలవడానికి ఊరితలారి కోలన్న తప్పని సరిగా తరలివెళ్లవలసిందే. అతగాడితో పాటుగా ఊరి కోలగాళ్లూ పరస చూడాలన్నారు. కుటుంబాలతో సహా వస్తామన్నారు. కాదనలేకపోయాడు.

మరోవిశేషం ఏమిటంటే ఈ సంవత్సరం మినుములూరు తీర్థానికి అతని భార్య రేకమ్మ, కూతురు గంగు కూడా బయలుదేరారు. గంగు పట్టుదల మీదనే ఇదంతా జరిగింది. మొదట్లో కోలన్న గట్టిగానే కూతుర్ని ప్రతిఘటించాడు. కుదరలేదు. సానిమేళం చూసి తీరవలసిందేనని పట్టుపట్టింది. దీనికి తోడు నిన్న గాక మొన్ననే పంచాయితీ తీర్పు పాలబడి, గన్నేరు పిక్కలు తిని, వాటిని కక్కించడంతో బతికి బయటపడ్డ గరిక సైతం పెదనాన్న కోలడిని వేడుకుంది. చచ్చి బతికిన గరిక మనసు అర్థం చేసుకున్న కోలడు కాదనలేకపోయాడు. అయితే అతగాడికీ మేళాల విషయమై ఒక అనుమానం లేకపోలేదు. కలవారి కోసమే ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన చూడటానికి తమ వంటి పిన్నలకు అనుమతి ఉంటుందా అనేదే అతని సందేహం. ఇవన్నీ పైకి చెప్పలేదు. అనవసర విషయాల మీద చర్చ అనర్థం అన్నట్టుగా నోరు మూసుకుని ఊరందరితో పాటు బయలుదేరిపోయాడు. పల్లెజనమంతా పయనమైతే వెనకవెనగ్గా తన స్థాయిని గుర్తుపెట్టుకుని కడగానే కదిలాడు. తనవారినీ కదిలించాడు.



మహిళల హడావుడీ తక్కువగా ఏమీలేదు. కొండదారుల్లో కనబడిన పువ్వునల్లా తుంచి సిగలో తురుముకుంటున్నారు. అక్కడక్కడ ఎదురవుతున్న కుగ్రామాల కాంతలను ప్రేమగా పలకరిస్తున్నారు. వాళ్లకు పువ్వులు అందజేసి నేస్తం కట్టుకుంటున్నారు. ఆనందంగా నేస్తులతో కలిసి పూలను ముడుచు కుంటున్నారు.

(ఇంకా ఉంది)




# ఓడలు బళ్లు..బళ్లు ఓడలు!

ప్రపంచ క్రికెట్ లీగ్ చరిత్రలోనే అతిపెద్ద వేలం బెంగళూరు వేదికగా పలు సంచలనాలతో ముగిసింది. 204 మంది ఆటగాళ్ల కోసం మొత్తం 10 ఫ్రాంచైజీలు కలసి 551 కోట్ల 70 లక్షల రూపాయలు వెచ్చించి సరికొత్త రికార్డు నెలకొల్పాయి. వ్యూహాత్మకంగా, ఉత్కంఠభరితంగా సాగిన ఈ వేలం గత సీజన్ వరకూ హీరోలుగా ఉన్న స్టార్లను జీరోలుగా మార్చడమే కాదు, పలువురు సాదాసీదా క్రికెటర్లపై కోట్ల వర్షం కురిపిందం ద్వారా హీరోలుగా తెరమీదకు తీసుకువచ్చింది.

ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత భాగ్యవంతమైన క్రికెట్ లీగ్ ఐపీఎల్ 15వ సీజన్.. పోటీల ప్రారంభానికి ముందే పలు సరికొత్త రికార్డులు నమోదు చేసింది. బెంగళూరులో రెండురోజుల పాటు నిర్వహించిన 2022 లీగ్ వేలం బరిలో మొత్తం 10 (ముంబై, చెన్నై, బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, హైదరాబాద్, లక్నో, అహ్మదాబాద్, జైపూర్, మొహాలీ) ఫ్రాంచైజీల యాజమాన్యాలు నిలిచాయి. 217 మంది స్వదేశీ, విదేశీ క్రికెటర్ల కోసం నిర్వహించిన ఈ మహావేలంలో గతంలో ఎన్నడూ లేనంతగా 551 కోట్ల 70 లక్షల రూపాయలు వెచ్చించాయి. 137 మంది స్వదేశీ, 67 మంది విదేశీ క్రికెటర్లతో సహా మొత్తం 204 మందిని తమ తమ జట్లకు ఎంపిక చేసుకొన్నాయి.

**హీరోలు.. జీరోలు...**

ఐపీఎల్ వేలం అంటేనే ఓ లాటరీ, అదృష్టదేవత అనూహ్యంగా తలుపులు తట్టటం లాంటిది. గత సీజన్ వరకూ ఎవర్‌గ్రీన్ స్టార్లుగా ఓ వెలుగు వెలిగిన సురేశ్ రైనా, స్టీవ్ స్మిత్, షకీబుల్ హసన్, వోయిన్ మోర్గాన్, మార్టిన్ గప్టిల్, కార్లోస్ బ్రాత్ వెయిట్, ఇషాంత్ శర్మ, కేదార్ జాదవ్, షంషీ, ఇమ్రాన్ తాహీర్‌లతో పాటు చతేశ్వర్ పుజారా, హనుమ విహారీలు వేలానికి నోచుకోలేకపోయారు. గత ఏడాది 9 కోట్ల 25 లక్షల రూపాయలు ధర పలికిన ఆల్ రౌండర్ కృష్ణప్ప గౌతమ్‌కు ప్రస్తుత సీజన్ వేలంలో 90 లక్షల రూపాయల ధర మాత్రమే పలకడం విశేషం.

**ఇషాన్, లైమ్ ఇద్దరూ ఇద్దరే!**

భారత క్రికెటర్లలో యువ వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ ఇషాన్ కిషన్‌ను ముంబై ఫ్రాంచైజీ 15 కోట్ల 25 లక్షల రూపాయల ధరకు నిలుపుకోగలిగింది. ప్రస్తుత సీజన్లో అత్యధిక వేలం ధర దక్కించుకొన్న ఆటగాడిగా 23 సంవత్సరాల ఇషాన్ రికార్డుల్లో చేరాడు. ఐపీఎల్ చరిత్రలోనే ఖరీదైన రెండో భారత క్రికెటర్‌గా, అత్యధిక రేటు పలికిన నాలుగో ఆటగాడి ఘనతను ఇషాన్ సొంతం చేసుకోగలిగాడు.

విదేశీ ఆటగాళ్లలో ఇంగ్లండ్ బ్యాటర్ లైమ్ లివింగ్ స్టోన్‌ను పంజాబ్ ఫ్రాంచైజీ 11 కోట్ల 50 లక్షల రూపాయల ధరకు ఖాయం చేసుకొంది. ఐపీఎల్ చరిత్రలో బెన్ స్టోక్స్ (రూ. 14 కోట్ల 50 లక్షలు), స్టోక్స్ (రూ. 12 కోట్ల 50 లక్షలు), టైమల్ మిల్స్ (రూ. 12 కోట్లు) తర్వాత అత్యధిక మొత్తం పలికిన ఇంగ్లండ్ క్రికెటర్ల వరుసలో లైమ్ నాలుగో స్థానంలో నిలిచాడు. సింగపూర్ ఆటగాడు టిమ్ డేవిడ్ అనూహ్యంగా కళ్లు చెదిరే ధరను దక్కించుకొన్నాడు. 8 కోట్ల రూపాయలకు ముంబై సొంతం చేసుకొంది. ముంబై ఇండియన్స్ చరిత్రలో ఒక విదేశీ ఆటగాడికి ఇచ్చిన అత్యధిక మొత్తం ఇదే కావడం విశేషం. ఇంగ్లండ్ ఫాస్ట్ బౌలర్ జోఫ్రా ఆర్చర్‌ను ముంబై ఫ్రాంచైజీ 8 కోట్ల రూపాయల ధరకు దక్కించుకోగలిగింది. భారత టెస్టు జట్టు మాజీ కెప్టెన్ అజింక్యా రహానేకు కోటి రూపాయలు మాత్రమే ధర పలికింది.

**అంబటి రాయుడు అ..ధరహో..**

తెలుగు రాష్ట్రాలకు చెందిన మొత్తం ఏడుగురు క్రికెటర్లు వేలంలో తమ స్థాయిని మించిన ధర దక్కించుకోగలిగారు. గత సీజన్ వరకూ 3 కోట్ల రూపాయల మొత్తానికి ఆడుతూ వచ్చిన అంబటి రాయుడిని 6 కోట్ల 75 లక్షల రూపాయల ధరకు చెన్నై ఫ్రాంచైజీ నిలుపుకోగలిగింది. ఆంధ్ర వికెట్ కీపర్ బ్యాట్స్‌మన్ భరత్‌కు 2 కోట్ల రూపాయల ధర పలికింది. ఢిల్లీ క్యాపిటల్స్ తరపున భరత్ బరిలోకి దిగనున్నాడు. హైదరాబాద్ క్రికెటర్లలో తిలక్ వర్మను కోటి 70 లక్షల రూపాయల ధరకు ముంబై దక్కించుకోగా.. సీవీ మిలింద్, భగత్ వర్మ, రాహుల్ బుద్ధిలకు సైతం వివిధ ఫ్రాంచైజీలలో చోటు దక్కింది. ఆంధ్ర ఆటగాడు అశ్విన్ హెబర్‌ను ఢిల్లీ ఫ్రాంచైజీ 20 లక్షల రూపాయల ధరకు తన జట్టులో చేర్చుకొంది. హైదరాబాదీ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్‌ను వేలానికి ముందే బెంగళూరు ఫ్రాంచైజీ ఎంచుకొంది. టెస్టు క్రికెటర్, ఆంధ్ర మాజీ కెప్టెన్ హనుమ విహారీని ఏ జట్టు తీసుకోడానికి ఇష్టపడలేదు.

**యువ క్రికెటర్లకు భలే ఛాన్స్**

కరీబియన్ ద్వీపాలు వేదికగా ఇటీవలే ముగిసిన అండర్-19 ప్రపంచకప్‌లో విజేతగా నిలిచిన యువ భారతజట్టు కెప్టెన్ యశ్‌ధుల్, ఆల్‌రౌండర్లు రాజ్ బవా, రాజ్యవర్ధన్ హాంగార్కేకర్‌ల కష్టానికి తగ్గ ఫలితం దక్కింది. రాజ్ బవాను పంజాబ్ ఫ్రాంచైజీ 2 కోట్ల రూపాయలకు, రాజ్యవర్ధన్‌ను చెన్నై ఫ్రాంచైజీ కోటీ 50 లక్షల రూపాయల ధరకు, యశ్‌ధుల్‌ను ఢిల్లీ ఫ్రాంచైజీ 50 లక్షల రూపాయలకు తమ తమ జట్లలో చేర్చుకొన్నాయి. భారత క్రికెట్ గాడ్ సచిన్ టెండుల్కర్ కుమారుడు అర్జున్‌ను ముంబై ఫ్రాంచైజీ వేలం ద్వారా 30 లక్షల రూపాయల ధరకు తమ జట్టులోనే కొనసాగించడం 2022 మెగా వేలానికి కొసమెరుపుగా మిగిలిపోనుంది. తమ ప్రతిభకు తగ్గట్టుగా కొందరు, స్థాయికి మించి మరికొందరు జాతీయ, అంతర్జాతీయ క్రికెటర్లు అంచనాలకు మించి రాణించాలని కోరుకుందాం! ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్



శాంతిశ్రీ

# జేఎన్‌యూ తొలి

సమున్నత స్థాయి విద్యాబోధన, ఉదాత్తరీతి పరిశోధన. ఈ రెండింటి ఐక్య వేదికే– విశ్వవిద్యాలయం. ఉభయ లక్ష్యాల సాధనకు, సమర్థ నేతృత్వం ఎంతైనా అవసరం. అందునా భారత తొలి ప్రధాని పేరిట రూపొందిన వర్సిటీకి పాలనా నాయకత్వం వహించడమంటే మాటలా? దేశ, విదేశీ ప్రసిద్ధుల కళ్లన్నీ అక్కడే కేంద్రీకరించి ఉంటాయి. నిన్నటి, నేటి, రేపటి తీరు తెన్నులపైనే అన్ని చెవులూ రిక్కించి వింటుంటాయి. తీసుకునే నిర్ణయాలు, చేపట్టే చర్యల గురించి సమీక్షలూ, వ్యాఖ్యలూ నిరంతరం కొనసాగుతుంటాయి. ఇంతటి కీలక పదవిలో నియమించడం, నిర్వహణ సాగించడం కూడా కత్తిమీద సాము వంటిదే! ఈసారి నియామకం మటుకు ఎంతో సునాయాసంగా, ఒక్క క్షణమైనా వేచి చూడాల్సిన పనేమీ లేకుండా జరిగిపోయింది. ఎందుకన్న ప్రశ్నకు సమాధానం ఒక్కటే, అర్హులూ ఆ ఒక్కరే. ధూళిపూడి శాంతిశ్రీ. ప్రతిష్ఠాత్మక

జవాహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ (జెఎన్‌యూ) స్థాపితమై అర్ధశతాబ్దం దాటింది. వేలల్లో విద్యార్థులు; వందల సంఖ్యలో అధ్యాపక, తదితర సిబ్బంది, ఇంతకుముందు వీసీగా మామిడాల జగదీశ్‌కుమార్ ఉన్నారు. దేశ రాజధాని నగరంలోని వెయ్యికి పైగా ఎకరాల్లో విస్తరించి ఉందా భారీ వ్యవస్థ. ప్రభుత్వ కేంద్రీయ విద్యాసంస్థ. శాస్త్ర–సాంకేతిక, సామాజిక అంశాలతో పాటు అంతర్జాతీయ స్థాయి అధ్యయనాలూ కొనసాగుతూ వస్తున్నాయి. ఈ వర్సిటీని భారతదేశం అంతటిలోనూ ఉదాత్తమైనదిగా సర్వే ద్వారా నిర్ధారించి దశాబ్దం కావస్తోంది. కచ్చితంగా ఇది సమున్నత గుర్తింపు, జాతీయంగా సముదాత్త పరిగణింపు. శాస్త్రీయతను సర్వవిధాలా పెంచి పోషిస్తున్నందుకే అందరికీ ఎంతో గౌరవాదరాలు. అందుకే కదా సాక్షాత్తు రాష్ట్రపతి నుంచే నాలుగేళ్ల కిందట ది బెస్ట్ విజిటర్స్ అవార్డు. ఆ కారణంగానూ ఇప్పుడు శాంతిశ్రీ పైనే ప్రతివారి చూపులూ కేంద్రీకృతమయ్యాయి. ఈ సరికొత్త మహిళా ప్రొఫెసర్ సారథ్యం ఎన్నెన్ని అద్భుత ఫలితాలు ఇస్తుందన్నదే అందరి ఆంతర్యం, అంతరార్థం. తెలుగు మూలాలు గల కుటుంబం నుంచి వచ్చిన ఈమే ప్రస్తుత నిర్వాహక నాయిక. జగదీశ్ కేంద్ర విశ్వవిద్యాలయ నిధుల సంఘం అధిపతిగా వెళ్లడంతో, వీసీ స్థానాన్ని భర్తీ చేసుకున్న తనది ఫలప్రద చరిత్ర. మరీ విశేషం ఏమిటంటే, ఇదే వర్సిటీలో చదువుకున్నారీమె. అంతర్జాతీయ సంబంధాల గురించిన పరిశోధననీ ఇక్కడే చేసి డాక్టరేట్‌ను స్వీకరించారు. ఉప కులపతి స్థానాన్ని ఒక తెలుగు వ్యక్తి తర్వాత మరొకరు అలంకరించడం ఎంతైనా విశిష్టత కాదూ!

**భాషలు, ప్రాంతాలకు అతీతం**

తండ్రి ధూళిపూడి ఆంజనేయులు సాహితీవేత్త, పాత్రికేయులు, సివిల్ సర్వెంట్‌గా ఉద్యోగ విరమణ చేసినవారు. స్వస్థలం తెనాలి ప్రాంతం. తల్లి మూలమూడి ఆదిలక్ష్మి తెలుగు, తమిళ విభాగాల్లోనూ ఆచార్యురాలు. రష్యాకు చెందిన లెనిన్ గ్రాడ్‌లో పనిచేశారు. అక్కడ పుట్టిన శాంతిశ్రీకి ఆ రెండు దేశీయ భాషలతోపాటు మరాఠీ, సంస్కృతం, హిందీ, ఆంగ్లం కూడా కొట్టిన పిండి. కన్నడ, మలయాళ భాషలనీ ఇట్టే అర్థంచేసుకోగలరు. గోవాకు సంబంధం చిన కొంకణి సైతం బాగా తెలుసు. కారణం ఏమి టంటే, ఆమె మొదటి ఉద్యోగ ప్రస్థానం ఆరంభమైంది ఆ ప్రాంతంలోనే. పుట్టింది రష్యాలోనైనా, అటు తర్వాత వచ్చి చదువుకున్నదంతా తమిళనాడులో. తదుపరి విధుల నిర్వహణలో భాగంగా మహారాష్ట్రలో ఉన్నారు. అక్కడ రాజనీతి, ప్రభుత్వ పాలనాశాస్త్ర ప్రొఫెసర్‌గా వ్యవహరించారు. అందువల్లనే ఎక్కడెక్కడి భాషలనీ చక్కగా నేర్చుకుని నిష్ణాతురాలయ్యారు. దేశ, విదేశీ భాషలన్నింటా ఇంతటి పటిమను సొంతం చేసుకున్నారు. ఇప్పుడామె షష్టిపూర్తికి దగ్గరలో ఉన్నారు. మరో అయిదేళ్లు ఢిల్లీ వర్సిటీకి తన సేవలు అందించనున్నారు. ఇంతటి గౌరవం, అవకాశం రెండూ అరుదైనవే. తన డిగ్రీ చదువు మద్రాసులో అయింది. అక్కడే చరిత్రను, సోషల్ సైకాలజీనీ అభ్యసించారు. పొలిటికల్ సైన్స్ పీజీని సాధించారు. డిప్లొమాలను రెండు విదేశీ వర్సిటీల ద్వారా అందుకున్నారు. (ఒకటి శాంతి ప్రాధాన్య అంశంలో స్వీడన్ నుంచి, మరొకటి సామాజిక సేవకు సంబం ధించి అమెరికా నుంచి.) ప్రస్తుతం మహారాష్ట్ర నుంచి ఢిల్లీకి చేరిన ఆమె – తన ప్రథమ ప్రాధాన్యం జాతీయ విద్యావిధానం అమలును వేగవంతం చేయడంపైనే అని తేల్చి చెప్పారు. మద్రాసులో పోస్టుగ్రాడ్యుయేషన్ దాకా చదువులు, తదుపరి పుణెలో అధ్యాపక బాధ్యతలు, అంతకుముందు విదేశీ నివాసాలు తన ఆలోచనా పరిధిని ఎప్పటికప్పుడు విస్తృతపరుస్తూ వచ్చాయి. సమర్థతకు సూచికగా కొంతకాలం క్రితం పుణె వర్సిటీ వీసీ విధులూ నిర్వర్తించి ఇక మకాం రాజధానికి మార్చారు. ఇన్ని ప్రాంతాలు, భాషలు, అనుభవాలు, బాధ్యతా నిర్వహణలు తన జీవన వైవిధ్యాన్ని, బహుచక్కని చొరవను ప్రస్ఫుటం చేస్తున్నాయి. పరిణతికి నిదర్శనమిదే కదా!

**విస్తృత స్థాయి సమర్థత**

బహుముఖ ప్రభ నిండిన శాంతిశ్రీకి అవకాశాల సద్వినియోగం ఒక్కటే కాదు, విమర్శలను తిప్పికొట్టడమూ తెలుసు. ఎక్కడైనా అవాంఛనీయ ధోరణులు తలెత్తితే, ‘నాకెందుకు?’ అనుకోలేదు ఎన్నడూ. అభిప్రాయాలు, వ్యాఖ్యానాలను నిర్మొహమాటంగా వెల్లడిస్తుంటారు. అవసరమైన సందర్భాల్లో ఆచితూచి వ్యవహరిస్తుంటారు. ప్రజా సంబంధాల అంశం మీద పరిశోధనల గైడుగా ఉండిన ఆమెకు, వృత్తిపరమైన బంధాల నిర్వహణ తెలియకుండా ఉంటుందా? భావ వ్యక్తీకరణకు తలమానికమైన బోధన రంగంలో ఉన్న తనకు భావనల వెల్లడి తీరు తెలియనిదా? విద్యారంగాన్ని సైతం రాజకీయమయం చేసిన ప్రబుద్ధులు ఎన్ని ఆరోపణలనైనా గుప్పిస్తుంటారు కానీ, వాటిని ఎప్పుడు, ఎక్కడ తిప్పికొట్టాలో ఆమెకైతే స్పష్టం. రికార్డులు నెలకొల్పడం అలవాటుగా మారిన ఆ విశాల మనస్కురాలు అనుచిత వ్యాఖ్యలకు చెదిరే

వ్యక్తి కానే కాదు. ప్రవీణురాలి బోధనవృత్తి మొదలై దాదాపు మూడున్నర దశాబ్దాలు. గోవా నుంచి పుణె నగరానికి బదిలీయై 28 సంవత్సరాలు. మునుపు యూజీసీ ప్రతినిధిగానూ పనిచేశారు. వర్సిటీలో వివిధ హోదాల అనుభవ నిపుణతను గడించారు. దరిదాపు 30 మందికి పరిశోధనల మార్గదర్శిగా సేవలం దించారు. పలు కేంద్రీయ విశ్వవిద్యాలయాల తీరు తెన్నుల సమీక్షనూ చేపట్టి ఉన్నారు. తన తండ్రి అనువాద పటిమను ఆవాహన చేసుకున్న రచయిత్రి. ఆయనకు చెన్నైలో అతిపెద్ద వ్యక్తిగత గ్రంథాలయం ఉండటాన్ని ఇప్పటికీ గుర్తుచేసుకుంటూ ఉంటారీమె. పలు పుస్తకాలు రచించి, రెండొందల వరకు పరిశోధన పత్రాలు వెలువరించి, అనేకానేక సభలూ సమావేశాల్లో గుక్క తిప్పుకోకుండా ప్రసంగించి, ఎలా అవుతారు చెప్పండి? భావ ప్రకటన స్వేచ్ఛకు తానే అసలైన చిరునామా.

**అపూర్వ, అపురూప సేవ**

చదువుల ఖజానా ఆమె. తమిళనాట చదువు తుండగానే, రెండు రాష్ట్ర స్థాయి ర్యాంకులను వశం చేసుకున్న దిట్ట. రెడ్‌క్రాస్ వంటి సేవాసంస్థల్లో అత్యంత క్రియాశీలి. సంస్కరణలతో పురోభివృద్ధి వేగవంత మవుతుందని విశ్వసిస్తారు, ఆచరిస్తారు కూడా. విశ్వవిద్యాలయాల్లో విద్యారంగ కిరణాలు పరివ్యాప్తం కావాలన్నదే నిశ్చితవాదం. వీటిని కాదని, కూడదని ఎవరంటారు, అనగలరు? ‘పార్లమెంట్, భారత్ విదేశాంగ విధానం’ వంటి గ్రంథాల కర్త. వచ్చే జులై పదిహేనున తన పుట్టినరోజు. పుట్టి నింటికి, మెట్టినింటికి వన్నె తెచ్చిన ధీర. చైనాలోనూ



జంధ్యాల శరత్‌బాబు

కారణమైన రచనను 28 ఏళ్ల ప్రాయంలోనే పూర్తిచేసిన క్రియాతత్పరురాలు. నూతన పదవీ బాధ్యతలు స్వీకరించిన ఈమె గురించి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది, కేంద్రానికీ ఎన్నో ఆశలూ ఆశయాలున్నాయి. తానిప్పుడు పదమూడో వీసీ. పదవీకాలంలో ఎన్నెన్నో మెరుపులు తెస్తారని,

మహాసంస్థకు తొలి మహిళా వైస్ ఛాన్సలర్ ఆమె. పేరు వినగానే, విద్యావేత్తలకు కొండంత భరోసా అనిపించింది. అధ్యాపక బృందాల సంతోషం అన్ని విధాలా రెట్టింపు అయింది. విద్యార్థినీ, విద్యార్థుల ఆశల సుమాలు మరింత వికసించి పరిమళించాయి. విమర్శకుల నుంచీ ప్రశంసలందుకుంటున్న శాంతిశ్రీ జీవితం ప్రతిభా సామర్థ్యాల మేలుకలయిక. ఎవ్వరైనా, ఎప్పుడైనా నేర్చుకోవాల్సిన పాఠాలు అనేకం ఉన్నాయి. తనను నియమిస్తూ వెలువడిన నిర్ణయాన్ని మనస్ఫూర్తిగా హర్షించినవారు ఎందరెందరో. తన పని తాను చేసుకుపోవడం తప్ప మరేదీ ఆలోచించని, విధి నిర్వహణ మినహా ఇంకేదీ తలపునకైనా రాని సార్థక నామధేయురాలామె. ఆ తెరిచిన పుస్తకంలోని పేజీల్ని తరచి చూస్తే...



# మహిళా వీసీ

ఎప్పటికప్పుడు తానేమిటో నిరూపిస్తూనే వస్తున్నారు. ఎన్నెన్నో సమస్యల పరిష్కారానికి శిక్షణలిచ్చే ఆ శాంతిశ్రీకి అవరోధాలు ఎలా ఎదుర్కోవాలో వేరెవరూ చెప్పాల్సిన పనిలేదు. తనకు తెలియకుండానే అజ్ఞాత వ్యక్తులు చొరబడి, ట్విటర్ ఖాతాను తెరిచి, వివాదాస్పద వ్యాఖ్యలు చేయడాన్ని బలంగా తిప్పికొట్టారు. ‘కావాలనే ఈ విధంగా చేస్తూ మీ సమయాన్ని, శక్తిని వృధా చేసుకుంటారు. ఎందుకిలా?’ అంటూ ఘాటైన చురకలంటించారు ఈ మధ్యనే. అది ఓర్వలేని తనమని, ఇకనైనా మానుకుంటే మంచిదని సూటిగా ధాటిగా తలంటారు. ఉగ్రవాదాన్ని, దేశభక్తి రాహిత్యాన్ని ఎందుకు క్షమించాలన్నదే తనదైన ప్రశ్న. భిన్నత్వంలో ఏకత్వం అంటే ఏమిటో తెలియజెప్పాలన్న ఆమె ప్రయత్నమే అత్యుత్సాహుల ఆక్షేపణలకు కారణ మైంది. అంత మాత్రానికే బెదిరితే తాను శాంతిశ్రీ రిసోర్స్ పర్సన్ బాధ్యతలు నిర్వహించిన ప్రయోగశీల. సామాజిక శాస్త్రాల భారత పరిశోధన మండలికి ప్రతినిధి. జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో రమారమి రెండొందల పురస్కృతుల విజేత. తాను డిగ్రీ చదువుకున్న తమిళనాడు కళాశాల నుంచి వరసగా ఐదేళ్లు బహుమానం గెలుచుకున్న రికార్డు ఈమెకుంది. అమెరికాతోపాటు ఆస్ట్రియా నుంచీ ఫెలోషిప్‌ల విజేత. తన తండ్రి పత్రికా సంపాదకత్వ అనుభవాన్ని తానూ పుణికిపుచ్చుకున్నారు. ప్రసార, సమాచార శాఖల్లో అందించిన నిరంతర సేవలను ఆదర్శంగా భావించి అనుసరిస్తున్నారు. ఆయన మరణానంతరం ఆ లైబ్రరీని పుణె ప్రాంతానికి మార్చుకున్నారు. ఇప్పుడిక ఢిల్లీకి బస మారడంతో, అపురూపమైన ఆ పుస్తకాలన్నింటినీ తెచ్చుకోవాలన్న యోచనలో ఉన్నారు. శాంతిశ్రీ తాను చదువుకున్న జేఎన్‌యూలోనూ ప్రథమ శ్రేణి ర్యాంకరే. డాక్టరేట్‌కు విశ్వవిద్యాలయాన్ని పురోగమన పథంలో పరుగులు తీయిస్తారని ఆకాంక్షిస్తున్న వారెందరో. అవన్నీ ఫలించాలి కాబట్టి అందరి చూపూ ఆమె వైపే.

జాతి నేతలు ఎప్పుడూ కోరుకుంది శాంతి సౌభాగ్యాలనే. జాతీయ ఐక్యతకే జీవితాలను అంకితం చేశారు వారు. జనస్వామ్య జీవన విధానం, సామాజిక న్యాయసాధన, సమగ్ర అవగాహన కోసమే వారంతా పరితపించారు. అదే కోవలో సమాచరణ ద్వారా శాంతిశ్రీ తనదైన పాలనను విస్తృత పరుస్తారని మనమందరం ఆశించవచ్చు. మొట్ట మొదటి వనితా వీసీగా ఎంత అర్హురాలో, ఆకాంక్షలను ఫలప్రదం చేయడంలో సైతం అంతే సమర్థురాలు. ఇందుకు ఆశ్చర్య, ప్రశ్నార్థకాల అవసరం బొత్తిగా లేదు. ఎందుకని అంటే, పేరుకు తగినట్లు ఆమె శాంతి పరిపూర్ణశ్రీ.

వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్

# బాల జాగృతి

## తెలుసుకుందాం

# అరుణాచలం



తమిళనాడులోని తిరువణ్ణామలై రకరకాలుగా ప్రసిద్ధి చెందింది. సృష్టిలోని పంచభూతాలకు ప్రతీకగా పరమశివుడు ఐదు చోట్ల అగ్ని, వాయు, జల, ఆకాశ భూలింగాలుగా వెలిశాడు. ఈ క్షేత్రంలో వెలిసిన శివుడు అగ్నిలింగమని పురాణాలు పేర్కొంటున్నాయి. తిరువణ్ణామలైలోని అణ్ణామలయ్యార్ (శివుడు) ఆలయం 24 ఎకరాల్లో విస్తరించి ఉంది. నాలుగు వైపులా నాలుగు ఉన్నత గోపురాలతో అలరారే ఈ ఆలయం వాస్తు, శిల్ప, నిర్మాణ శాస్త్రాలపరంగా అపురూపమైనది. ఆలయంలో మొత్తం 6 ప్రాకారాలు, 9 గోపురాలున్నాయి. ఆలయ ప్రాంగణంలో అనేక మండపాలు, వసారాలు, ఉపాలయాలున్నాయి.

## కథ

# స్నేహం విలువ



ఒక గ్రామంలో రాము, సోము అనే ఇద్దరు పిల్లలు ఉండేవారు.

వారిద్దరూ ఒకే పాఠశాలలో చదువుకునేవారు.

రాముని తల్లిదండ్రులు బాగా గారాం చేశారు. అవసరం లేకపోయినా ఖరీదైనా దుస్తులు, ఆట వస్తువులు కొనిచ్చేవారు. అలా పెంచడంతో రాముకి బాగా గర్వం పెరిగి, తోటిపిల్లలను చులకనగా చూసేవాడు. తన ఆటవస్తువులు వారితో పంచుకోవలసి వస్తుందని ఒంటరిగా ఆడుకోవడం మొదలుపెట్టాడు.

సోము అలా కాదు, అందరితో కలసిమెలసి ఉండేవాడు. తన దగ్గరున్న వాటిని అందరికీ పంచేవాడు. ఒకరోజు రాము కొత్త బంతితో ఆడుకోవడం చూసిన సోము 'నీ బంతి భలే బాగుంది.. నేనూ నీతో ఆడుకోవచ్చా?' అని అడిగాడు.

అప్పుడు రాము 'పో.. నేను నీతో ఆడుకోను. మా నాన్నగారు నాకోసం ఎంతో ఖరీదుపెట్టి కొన్నారు. నేనొక్కడినే ఆడుకుంటాను' అన్నాడు. అలా తన వస్తువులు, దుస్తులతో మాత్రమే ఉంటూ ఎవరితోటి స్నేహం చేయలేదు.

కొన్ని సంవత్సరాలు గడిచాయి. రాము ఉన్న

## పద్యం

**అనువుగానిచోట నధికులమనరాదు**
**కొంచెముండుటెల్ల కొదువ గాదు**
**కొండ అద్దమందు కొంచమై యుండదా?**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

**భావం :** మనకు తగని ప్రదేశంలో గొప్పవారమని, ఎక్కువ అని అనుట మంచిది కాదు. మన గొప్పతనమును, ఆధిక్యతను ప్రదర్శించకపోయినంత మాత్రాన మన ఔన్నత్యమునకు భంగం కలగదు. కొండ ఎంత పెద్దదైననూ అద్దములో చూసినపుడు చిన్నదిగానే కనిపించును గదా!

## శ్లోకం

**పుస్తకస్థా తు యా విద్యా**
**పరహస్తేషు యద్ధనమ్।**
**కార్యకాలే తు సమాయతే న**
**సా విద్యా న తద్ధనమ్ ॥**

**భావం :** పుస్తకంలో ఉన్న విద్య, ఇతరుల చేతిలో ఉన్న మన ధనం ఒకలాంటివే. అవి సమయానికి పనికిరావు. (కేవలం పుస్తక సేకరణ సరిపోదు. పుస్తకాల్లోని జ్ఞానాన్ని ఒంటపట్టించు కోవాలని అర్థం)

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ట్రాన్స్‌ఫార్మర్ | ఐబిఎమ్ |
| టెలిస్కోప్ | జాక్వెస్ నికోలస్ |
| టైప్‌రైటర్ | మైకేల్ ఫారడే |
| పెన్సిల్ | హాన్స్ లిప్పర్‌షె |
| ఫ్లాపీడిస్క్ | షోల్స్ |

సమాధానాలు : ట్రాన్స్‌ఫార్మర్–మైకేల్ ఫారడే; టెలిస్కోప్–హాన్స్ లిప్పర్‌షె; టైప్‌రైటర్–షోల్స్; పెన్సిల్–జాక్వెస్ నికోలస్; ఫ్లాపీడిస్క్–ఐబిఎమ్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### గొల్లమూడి రత్నమ్మ



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు. గుంటూరు జిల్లా తెనాలి తాలూకా చేబ్రోలు గ్రామంలో 1886లో జన్మించారు. 1921లో మహాత్మా గాంధీ స్వరాజ్య యాత్ర చేస్తూ చేబ్రోలు వచ్చినప్పుడు ఆయన ఉపన్యాసాల పట్ల ఆకర్షితురాలయ్యారు. రాట్నం వడికారు, ఖాదీ ప్రచారంలో పాల్గొన్నారు. ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలుశిక్ష కూడా అనుభవించారు. 1939లో చేబ్రోలులో మహిళా గ్రంథాలయం స్థాపించారు.



గ్రామంలో ఉన్నత పాఠశాల లేదు. అందుకని రాముని పట్టణంలోని ఉన్నత పాఠశాలలో చేర్చారు. అక్కడే హాస్టల్‌లో ఉంచారు. తల్లిదండ్రులకు దూరంగా ఉండటంతో రాముకి కొత్త వాతావరణంలో ఒంటరితనం మొదలైంది. ఎవ్వరితో స్నేహం చేయడం అలవాటు లేక, రాము బాధపడుతూ ఏడుస్తూ ఉన్నాడు.

ఇలా ఉండగా ఒకరోజు సోము కనిపించాడు. రాముని చూసి, విషయం తెలుసుకున్న సోము 'ఏడవకు రామూ! నన్ను కూడా మా తల్లిదండ్రులు ఈ హాస్టల్లోనే చేర్చారు.

మనిద్దరం ఒకే ఊరినుంచి వచ్చాం. మనిద్దరం ఒకరికొకరు తోడుగా ఉందాం" అన్నాడు.

రాముకి ధైర్యం వచ్చింది. సంతోషం కలిగింది. గ్రామంలో ఉన్నప్పుడు తను ప్రవర్తించిన తీరు పట్ల సిగ్గుగా అనిపించింది. ఖరీదైన వస్తువులు తనకు తోడును, తృప్తిని ఇవ్వలేవని, అందరితో స్నేహంగా ఉండటం, కలవడం చాలా అవసరం అని తెలుసుకున్నాడు. ★

## జనరల్ నాలెడ్జ్

1. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం ఎప్పుడు జరుపుకుంటారు?
2. మానవ శరీరంలో ఎన్ని ఎముకలు ఉంటాయి?
3. ప్రపంచంలోనే పొడవైన రైల్వే ప్లాట్‌ఫాం ఎక్కడుంది?

జవాబులు: 1. డిసెంబర్ 3; 2. 206; 3. హుబ్బళ్లి (కర్ణాటక).

## మెదడుకు మేత



గుప్పెడు పొట్ట దాని పొట్టంతా రుచి?

జవాబు: దోస

## మంచిమాట



**ఇవ్వవలసిన దానికంటే ఎక్కువ ఇవ్వడం ఔదర్యం.. అవసరమైన దానికంటే తక్కువ తీసుకోవడం గౌరవం..**




# వారఫలాలు

21-27 ఫిబ్రవరి 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ముఖ్య కార్యక్రమాలు సాఫీగా సాగుతాయి. ఆస్తి వివాదాల నుంచి గట్టెక్కుతారు. నిరుద్యోగుల ఆశలు ఫలిస్తాయి. గృహం, వాహనాలు కొంటారు. వ్యాపారులకు లాభసాటిగా ఉంటుంది. ఉద్యోగులకు అనుకోని హోదాలు. రచయితలు, క్రీడాకారులకు విశేష అభివృద్ధి కనిపిస్తుంది. 25,26 తేదీల్లో వ్యయప్రయాసలు. అనారోగ్యం. దూరప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

ఒక సంఘటన ఆకట్టుకుంటుంది. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. వ్యాపారులు మరింత ప్రోత్సాహంతో ముందుకు సాగుతారు. ఉద్యోగులకు పనిభారం తగ్గుతుంది. రాజకీయవేత్తలకు సంతోషకర సమాచారం. పరిశోధకులు, శాస్త్రవేత్తలకు ఆహ్వానాలు అందుతాయి. 22,23 తేదీల్లో స్వల్ప అనారోగ్యం. కుటుంబసమస్యలు. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

మొదట్లో కొద్దిపాటి చికాకులు నెలకొన్నా క్రమేపీ తొలగుతాయి. ఆదాయం మెరుగ్గా ఉంటుంది. సేవలకు గుర్తింపు రాగలదు. వాహనయోగం. స్థిరాస్తులు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు కొద్దిపాటి ఇంక్రిమెంట్లు లభిస్తాయి. కళాకారులకు అంచనాలు నిజమై ఊరట లభిస్తుంది. 23,24 తేదీల్లో కుటుంబంలో చికాకులు. స్నేహితులతో అకారణంగా తగాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ముఖ్యమైన కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తిచేస్తారు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. ఇంటిలో శుభకార్యాలపై చర్చలు జరుపుతారు. భూవివాదాలు తీరి లాభం పొందుతారు. వాహనాలు కొంటారు. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు పూర్తి చేస్తారు. ఉద్యోగులకు విధుల్లో చిక్కులు తొలగుతాయి. 25,26 తేదీల్లో వృథా ఖర్చులు. కుటుంబంలో చికాకులు. విష్ణుసహస్రనామ పారాయణ చేయండి.

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

ఆదాయం కొంత నిరుత్సాహపరుస్తుంది. శారీరక రుగ్మతలు. కొన్ని కార్యక్రమాలు మధ్యలో విరమిస్తారు. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు నిరాశాజనకమే. ఉద్యోగులకు ఒత్తిడులు పెరుగుతాయి. పారిశ్రామికవేత్తలకు విదేశీ పర్యటనలు వాయిదా. పరిశోధకులు, క్రీడాకారులకు కీలక సమాచారం. 24,25 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. చర్చలు సఫలం. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

రాబడి మరింత ఉత్సాహాన్నిస్తుంది. దీర్ఘకాలిక సమస్యలు తీరతాయి. ఇంటి నిర్మాణయత్నాలు సానుకూలం. వాహనయోగం. ప్రముఖుల నుంచి కీలక సమాచారం. కోర్టు వివాదాల నుండి గట్టెక్కుతారు. వ్యాపారులు లక్ష్యాలు సాధిస్తారు. ఉద్యోగులకు విధినిర్వహణలో చిక్కులు తొలగి ఊరట లభిస్తుంది. 26,27 తేదీల్లో దూరప్రయాణాలు. ఆరోగ్యభంగం. హనుమాన్ ఛాలీసా పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

ఇంతకాలం పడిన శ్రమ ఫలిస్తుంది. మీ ఊహలు నిజం చేసుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. రాబడి పెరిగి అవసరాలు తీరతాయి. వ్యాపారులు విస్తరణ కార్యక్రమాలు పూర్తి చేస్తారు. రాజకీయవేత్తలు పదవులు స్వీకరిస్తారు. రచయితలు, పరిశోధకులకు మరింత అనుకూలస్థితి ఉంటుంది. 21,22 తేదీల్లో కుటుంబంలో చికాకులు. ఖర్చులు అధికం. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

ఆదాయానికి లోటుండదు. ఒక ప్రకటన నిరుద్యోగులను విశేషంగా ఆకట్టుకుంటుంది. స్థిరాస్తి వృద్ధి. వాహనాలు, ఆభరణాలు కొంటారు. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లభిస్తాయి. కళాకారులకు చేజారిన అవకాశాలు తిరిగి దక్కుతాయి. క్రీడాకారులు, వైద్యుల యత్నాలలో కొంత పురోగతి కనిపిస్తుంది. 26,27 తేదీల్లో అనారోగ్యం. స్నేహితులతో విభేదాలు. శివాష్టకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

నూతన ఉద్యోగప్రాప్తి. ఆశించినంత ఆదాయం సమకూరుతుంది. శుభకార్యాలపై సమాలోచనలు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు కీలక మార్పులు ఉండవచ్చు. కళాకారులకు ఊహించని అవార్డులు. రచయితలు, క్రీడాకారులకు శుభవార్తలు. 24,25 తేదీల్లో కుటుంబ సభ్యుల నుంచి ఒత్తిడులు. ఖర్చులు పెరుగుతాయి. మానసిక అశాంతి. దత్తాత్రేయ స్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

రాబడి మెరుగ్గా ఉంటుంది. ఇంటర్వ్యూలు అందుకుంటారు. విద్యార్థుల కృషి ఫలిస్తుంది. ఇంటి నిర్మాణాలు వేగవంతం చేస్తారు. వ్యాపారులు భాగస్వాముల సాయంతో ముందుకు సాగుతారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు. రచయితలు, పరిశోధకుల ప్రయత్నాలు సఫలం. 22,23 తేదీల్లో చికాకులు. మానసిక అశాంతి. ఆకస్మిక ప్రయాణాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

మొదట్లో కొన్ని చికాకులు ఎదురుకావచ్చు. అనుకోని ప్రయాణాలు. విద్యార్థులకు ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. వాహనాలు, ఆభరణాలు కొంటారు. వ్యాపారులకు కొత్త పెట్టుబడులు అందుతాయి. రచయితలు, క్రీడాకారులకు పురస్కారాలు రావచ్చు. 21,22 తేదీల్లో బంధువులతో వివాదాలు. దూరప్రయాణాలు. శ్రీరామస్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

కష్టానికి తగ్గ ఫలితం కనిపిస్తుంది. కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన. ఆరోగ్యం కుదుటపడుతుంది. స్థిరాస్తి కొనుగోలు యత్నాలు సఫలం. దేవాలయాలు సందర్శిస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు కార్యసాధకులై ముందడుగు వేస్తారు. రాజకీయవేత్తలకు పదవీయోగం. 24,25 తేదీల్లో దూరప్రయాణాలు. సోదరులతో వివాదాలు. శారీరక రుగ్మతలు. గోమాత సేవ చేయండి. ★

# పదరసం-356

## ఆధారాలు

**అడ్డం**

1. ఆర్య సమాజ వ్యవస్థాపకుడు (8)
7. నిందా వాక్యమునకు అనే! (3)
8. శయనించుటకు ఉపయోగించేది (2)
9. గ్రాంథికంలో 'బయలుదేరా'నని చెప్పడం (5)
11. ప్రసంశిస్తూ భుజంపై చేసెటి క్రియ (4)
13. జాలము (2)
14. ఓ శతకం, మంచి బుద్ధి (3)
15. స్త్రీ (2)
17. నాలుగు మూరలు, పొడుగు (2)
19. శ్రీశ్రీ అనగానే గుర్తొచ్చేది (5)
21. ఎల్లప్పుడూ (2)
22. ఏడాకుల అరటి (3)
23. ఇంగ్లిషులో సరదా, సంతోషం (2)
24. ....కామరూపిణీ! (సరస్వతీ ప్రార్థనలో) (3)
26. చారు, రసం, సాంబారు బాపతుదే! (3)
27. పరిచయస్తులెదురుపడినా కొందరు ఇలా చేయాలా? వద్దా అని ఆలోచిస్తారు! (6)
30. యంత్రము (2)
32. సీత అరణ్యవాసానికి కారకుడైన పౌరుడు (6)

**నిలువు :**

1. బౌద్ధ మార్గమే! (4)
2. ఇంద్రుని తోట అనగా...? (7)
3. ఉర్దూలో నేత్రవైద్యుడు (3)
4. గుట్టు ఇది కాకూడదు (2)
5. తనను తాను పొగుడుకోవడాన్ని ఇలా వ్యవహరిస్తాం (6)
6. వానజల్లు, మరీచిక, పారిపోయిన చిలుకవంటి గ్రంథాల కథావిశారద రచయిత్రి (8)
8. తుహినము (2)
10. కొండ (2)
12. మన్మధపత్ని (2)
16. కౌసల్యా......రామా! (3)
17. ఆదిలాబాద్ జిల్లాలోని సరస్వతీ క్షేత్రం (3)
18. వైజాగ్ (5)
20. వంటగిన్నెలో ఉన్న మెతుకులు (5)
24. భూమి (4)
25. తలక్రిందయిన అశ్వగతి, దురదగొండి (2)
28. కరవాలము (2)
29. నెప్రూకు పిల్లల పిలుపు (2)
31. రాయికి తోడుగా వ్యవహరింపబడేది (2)

**మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక, 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27**

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | | 3 | 4 | 5 | | ✠ | 6 |
| | ✠ | | ✠ | 7 | | | ✠ | 8 | |
| 9 | | | 10 | | ✠ | 11 | 12 | | |
| | ✠ | 13 | | ✠ | 14 | | | ✠ | |
| ✠ | 15 | | ✠ | 16 | ✠ | | ✠ | 17 | |
| 18 | ✠ | 19 | | | 20 | | ✠ | 21 | |
| 22 | | | ✠ | 23 | | ✠ | 24 | | |
| | ✠ | ✠ | 25 | ✠ | 26 | | | ✠ | |
| 27 | | 28 | | 29 | | ✠ | 30 | 31 | ✠ |
| | ✠ | | ✠ | 32 | | | | | |

**పదరసం – 356**

పేరు : ......................................................................................

చిరునామా:..................................................................................

..................................................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..................................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 మార్చి 07 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.

## పదరసం - 352 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 సా | వి | 2 త్రి | ✠ | 3 బో | స్ | ✠ | 4 తా | ర | 5 క |
| హ | ✠ | 6 మూ | గు | ట | ✠ | 7 దా | సం | ✠ | వి |
| సం | ✠ | ర్తు | ✠ | 8 నీ | 9 ల | గి | రి | ✠ | త్వం |
| ✠ | 10 క | లు | 11 పు | ✠ | హ | ✠ | 12 దా | 13 త | ✠ |
| 14 నే | డు | ✠ | 15 లి | 16 మ | రి | 17 క్ | ✠ | 18 ల | 19 వం |
| 20 శ్రీ | పు | 21 ర | ✠ | తి | ✠ | యా | ✠ | ✠ | త |
| ✠ | 22 లో | హ | 23 ము | ✠ | ✠ | ✠ | 24 ప్ర | 25 తం | ✠ |
| 26 మ | ✠ | 27 స్యం | లా | ✠ | 28 బా | 29 సో | ✠ | 30 తు | 31 వి |
| 32 న | 33 వ | ✠ | 34 యం | 35 త్రం | ✠ | 36 లో | 37 పం | ✠ | ర్యా |
| 38 సై | గ | ల్ | ✠ | 39 మం | దు | ✠ | 40 చ | ర | ణం |

**విజేతలు:** జి.మాధురి, శ్రీపాదసోమ, టి.రామప్రకాష్, ఎస్.కృష్ణమూర్తి, బి.ఇందుశేఖర్, జి.అభిరామభరద్వాజ, టి.వి.నారాయణ, పి.రాజేశ్వరరావు–హైదరాబాద్, సి.హెచ్. పల్లవీమహేశ్–జగిత్యాల, డి.ఛాయాకుమారి– నర్సరావుపేట, సి.హెచ్.వి.చక్రపాణి–సంపత్‌నగర్, కె.అల్లీరాణి –తిరుపతి, జి.రవీంద్ర–మదనపల్లె, డా॥బి.ధన్వంతరి–మచిలీపట్నం, వి.ఉమామహేశ్వరశర్మ– అనంతపురం, ఎస్.పూర్ణకుమారి, ఐ.బ్రహ్మేంద్రస్వామి–ఒంగోలు, కె.నరసింహస్వామి–భువనేశ్వర్, వి.భాస్కరయ్య–చెన్నై.

**బహుమతి పొందిన విజేత : జి.మాధురి-హైదరాబాద్.**



అరుణ

# క్రైస్తవ మతమౌఢ్యం ఈ భామా కలాపం

సినిమా రంగంలో ఉండేవారికి హిందూ ధర్మమంటే ఓ రకమైన చిన్నచూపు. తమ చిత్రాల ప్రారంభోత్సవాలను భక్తితో, పూజా పునస్కారాలతో ప్రారంభించినా, వారి సినిమాల్లో హిందుత్వాన్ని కించ పరిచే, పలచన చేసే సన్నివేశాలు ఉన్నా సదరు నిర్మాతలు పట్టించుకోరు. హిందూధర్మంలో చొరబడిన కొన్ని దురాచారాలను, హిందూధర్మాన్ని అడ్డం పెట్టుకుని కొందరు దొంగ స్వామీజీలు చేసే అకృత్యాలను వెండితెరపై గ్లోరిఫై చేసి చూపించడానికి తహతహలాడుతుంటారు. 'ఇదేమిట'ని ప్రశ్నిస్తే 'జరుగుతున్న తప్పునే కదా చూపిస్తున్నాం' అని సమర్థించుకుంటారు. నిజమే! ఏ సమాజంలో అయినా జరిగిన తప్పును వేలెత్తి చూపడం, దానిని సరిదిద్దు కోమని సలహా ఇవ్వడం సబబే. అయితే కేవలం ఇలాంటివి హిందూధర్మంలోనే ఉన్నాయన్నట్టుగా చూపడం; అనవసరమైన, అసంబద్ధమైన సన్నివేశాల్లో హిందూధర్మాన్ని కావాలని జొప్పించి, దానికి కీడు తలపెట్టడాన్ని ఇటీవల వ్యూహాత్మకంగా కొందరు చేస్తున్నారు. చిత్రం ఏమంటే ఈ దర్శక, నిర్మాతలు, రచయితలు మతోన్మాదంతో ప్రపంచాన్ని ఆక్రమిం చాలని చూస్తున్న ఎడారి మతాలలోని మౌఢ్యం గురించి పెదవి విప్పరు. వాటిలోని లోపాలను వేలెత్తి చూపితే తమకేమౌతుందోననే భయం! అయితే ప్రస్తుతం ఆహాలో ప్రసారం అవుతున్న 'భామాకలాపం' చిత్రంలో క్రైస్తవ మత మౌఢ్యాన్ని దర్శకుడు అభిమన్యు నిర్మొహమాటంగా చూపించాడు. దేవుని రాకడను నమ్మే ఓ మతోన్మాది చేసిన బీభత్సాలను తెరపై చూపించాడు. దేవుడిని మూర్ఖంగా ఆరాధించడం కాదు మనిషిలోనే భగవంతుడిని చూసుకోమనే సందేశంతో చిత్రానికి ముగింపు పలికాడు.

అనుపమ (ప్రియమణి) ఓ గృహిణి. ఆమెకు భర్త మోహన్ (ప్రదీప్ రుద్ర), ఓ కొడుకు ఉంటారు. 'అనుపమ ఘుమఘుమ' పేరుతో ఆమె ఓ యూట్యూబ్ ఛానెల్ నడుపుతూ రకరకాల వంటకాలను వీక్షకులకు పరిచయం చేస్తుంటుంది. ఆమెకు వంటలు చేయ డంతో పాటు తాము నివసించే గుల్ మొహర్ అపార్ట్‌మెంట్‌లో ఏ ఫ్లాట్‌లో ఏం జరుగుతుందో తెలుసుకోవాలనే ఆసక్తి కూడా ఎక్కువే. అందుకోసం తమ ఫ్లాట్స్‌లో పనిచేసే శిల్ప (శరణ్య ప్రదీప్) మీద ఆధారపడుతుంటుంది. ఓసారి ఫిరోజ్, అతని భార్య సైరా గొడవ పడటం చూసి, వాళ్ల ఇంట్లో ఏదో జరగరానిది జరిగిందని అనుమానిస్తుంది అనుపమ. ఆ రాత్రి దొంగచాటుగా ఆ ఫ్లాట్‌లోకి వెళుతుంది. తీరా చూస్తే అక్కడ ఫిరోజ్ చనిపోయి పడి ఉంటాడు. భయపడి అక్కడ నుండి తిరిగి వస్తుంటే ఆమె మీద మణి అనే వ్యక్తి దాడి చేస్తాడు. తప్పించుకోవడానికి అనుపమ చేతికి అందిన ఫోర్క్‌తో అతన్ని పొడిస్తే చనిపోతాడు. ఏం చేయాలో తోచక అతని బాడీని ఓ సూట్‌కేసులో పెట్టి ఇంట్లోకి తెస్తుంది. ఆ తర్వాత కొంత సేపటికి మణి దగ్గర ఉన్న రెండు వందల కోట్ల విలువ చేసే ఎగ్‌ను తనకు తెచ్చి ఇవ్వమంటూ నాయర్ (జాన్ విజయ్) అనే వ్యక్తి అనుపమకు ఫోన్ చేసి బెదిరిస్తాడు. తాను హత్య చేసిన విషయం వేరే వాళ్లకు ఎలా తెలిసింది? ఫిరోజ్ ఇంట్లో ఈ వ్యక్తి ఎందుకు ఉన్నాడు? తనపై ఎందుకు దాడి చేశాడు? 200 కోట్ల విలువ చేసే ఎగ్ ఏమిటీ? ఈ మొత్తం వ్యవహారంలో డేనియల్ బాబు అనే క్రైస్తవ ఫాదర్ చేసిన అకృత్యాలు ఏమిటీ? అనేది 'భామా కలాపం' మూవీ.

ఈ సినిమా ప్రారంభంలోనే ఓ పిల్లాడు యేసు రాకడకు సంబంధించి క్రైస్తవ పాస్టర్ చెప్పే మాటలను బుర్రలోకి ఎక్కించుకుంటాడు. 'శిలువ వేయబడిన యేసు మూడు రోజుల్లో తిరిగి వస్తాడని, దానికి ఇదే సాక్ష్యమని మేరి ఓ కోడి గుడ్డును చూపించింద'ని ఆ పాస్టర్ ఓ బొమ్మను చూపించి అందరికీ చెబుతాడు. దాన్ని గుడ్డిగా నమ్మి పెరిగి పెద్దవాడైన ఆ పిల్లాడు కూడా పాస్టర్‌గా, ఫాదర్‌గా మారతాడు. గుల్ మొహర్ అపార్ట్‌మెంట్‌లో ఉండే ఇతర మతస్తుల కష్టాల గుర్తించి, వారిని చేరదీసి యేసు అనుయా యులుగా మార్చే ప్రయత్నం చేస్తుంటాడు. ఒకరోజు ఫిరోజ్ భార్య సైరా తన దగ్గరకు తీసుకొచ్చిన కోడి గుడ్డును చూసి... అది యేసు రాకడకు సంకేతంగా భావించి, దానిని కాపాడుకోవడం కోసం హత్యల మీద హత్యలు చేస్తాడు. మత మౌఢ్యం మనిషిని ఉన్మాదిగా ఎలా మార్చుతుందో ఈ క్రైస్తవ ఫాదర్ పాత్ర ద్వారా చూపించాడు. దీనిని రెండు వందల యేళ్ల క్రితం నాటి యాంటిక్ ఎగ్ కథకు దర్శకుడు అభిమన్యు లింక్ చేశాడు. కోల్‌కతా మ్యూజియంలోని ఈ యాంటిక్ ఎగ్ చోరీకి గురి కావడం, అది పొరపాటున ఎగ్ డీలర్ ఫిరోజ్‌ను చేరడంతో కథ రకరకాల మలుపులు తిరుగుతుంది.

నటీనటులంతా చక్కని నటన ప్రదర్శించారు. ప్రియమణి ఇప్పటికే 'ది ఫ్యామిలీ మ్యాన్' అనే వెబ్ సీరిస్‌లో నటించినా, ఓటీటీ చిత్రంలో నటించడం ఇదే మొదటిసారి. నాయర్‌గా తమిళనటుడు జాన్ విజయ్ కొత్తగా ఉన్నాడు. ఇక డేనియల్ బాబుగా కిశోర్ కుమార్ పొలిమేర అద్భుతంగా నటించాడు. అతని హావభావాలు, ప్రవర్తన ఓ ఉన్మాదినే తలపిం చాయి. ఈ మర్డర్ మిస్టరీని ఛేదించే ఇన్వెస్టిగేటివ్ అధికారిణిగా శాంతిరావు చక్కగా చేసింది. అలానే శిల్పగా శరణ్య ప్రదీప్ తనదైన డైలాగ్ మాడ్యులేషన్‌తో వినోదాన్ని అందించే ప్రయత్నం చేసింది. జస్టిన్ ప్రభాకర్ స్వర రచన గొప్పగా లేకపోయినా, మార్క్ కె రాబిన్ నేపథ్య సంగీతం సన్నివేశాలను ఎలివేట్ చేసింది. జైకృష్ణ, అశ్విన్ బూదరాజు సంభాషణలు సహజంగా ఉన్నాయి. 'డియర్ కామ్రేడ్' దర్శకుడు భరత్ తుమ్మ దీనికి సమర్పకుడు కాగా బాపినీడు, సుధీర్ ఈ చిత్రం నిర్మించారు. ఇలాంటి మర్డర్ మిస్టరీలు గతంలో కొన్ని వచ్చినా ప్రతినాయకుడిగా ఓ క్రైస్తవ ఫాదర్‌ను చూపడం, అతనిలోని మత మౌఢ్యాన్ని వేలెత్తిచూపడం ఇందులోని విశేషం.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు












| | | | | |
|---|---|---|---|---|
| వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.200/- | వెల : ₹.300/- | వెల : ₹.390/- |












| | | | | |
|---|---|---|---|---|
| వెల : ₹.200/- | వెల : ₹.100/- | వెల : ₹.20/- | వెల : ₹.250/- | వెల : ₹.250/- |












| | | | | |
|---|---|---|---|---|
| వెల : ₹.250/- | వెల : ₹.799/- | వెల : ₹.395/- | వెల : ₹. 799/- | వెల : ₹.595/- |

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.

040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 63035 41244

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda, Hyderabad-500027
email : jagritiweekly@gmail.com, **web : jagritiweekly.com**

**Publishing on Every Thursday**
**Posting on Every Friday & Saturday**
**Postal Regn. No. HSE/1052/2021-2023**
**RNI Regd. No. 3270/57**
**Volume : 74 Issue : 17**

Estd : 1997



# G.NARAYANAMMA ISTITUTE OF TECHNOLOGY & SCIENCE FOR WOMEN

*AUTONOMOUS*

**SPONSORED BY G.PULLA REDDY CHARITIES TRUST, HYDERABAD**
**ACCREDITED BY NBA & NAAC, AFFILILATED TO J N T U H & APPROVED BY A. I. C. T. E**

**Shaikpet, Hyderabad - 500 104.**
**Ph: 040 2956 5856 / 2956 7756 Website : www.gints.ac.in, Email: principal@gnits.ac.in**

**COURSES OFFERED**

## B.Tech Courses

- Electronics & Communication Engineering
- Computer Science & Engineering
- Electrical & Electronics Engineering
- Information Technology
- Electronics & Telematics Engineering
- Computer Science & Engineering (Artificial Intelligence & Machine Learning)
- Computer Science & Engineering (Data Science)
- Computer Science & Technology

## M.Tech Courses

- M.Tech in Power Electronics & Electric Drives
- M.Tech in Computer Science & Engineering
- M.Tech in Digital Electronics & Communication Systems
- M.Tech in Computer Networks & Information Security
- M.Tech in Wireless & Mobile Communications

## OTHER INSTITUTIONS RUN BY THE TRUST

1. G. Pulla Reddy Engineering College, Kurnool.
2. G. Pulla Reddy College of Pharmacy, Mehdipatnam, Hyderabad.
3. G. Pulla Reddy Degree & PG College, Mehdipatnam, Hyderabad.
4. G. Pulla Reddy Junior College, Abids, Hyderabad.
5. G. Pulla Reddy High School, Mehdipatnam, Hyderabad.
6. G. Pulla Reddy Memorial School, Dilsukhnagar, Hyderabad.
7. G. Pulla Reddy Government Polytechnic, Kurnool.
8. G.Narayanamma High School, Mehdipatnam, Hyd.
9. G. Narayanamma Hospital, Gokavaram, Atmakuru Taluk, Kurnool.
10. G. Narayanamma Pulla Reddy Respite Home for Mentally Retarded Women, Kurnool.
11. Vignana Peetham (Orphanage), Kurnool.
12. Samskruta Bhasha Prachara Samithi, Nampally Station Road, Hyderabad.
13. G. Pulla Reddy Dental College & Hospital at Kurnool.

| CHAIRMAN | TREASURER | PRINCIPAL |
|---|---|---|
| P. Subba Reddy | G. Raghava Reddy | Dr. K. Ramesh Reddy |